WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
మంగళవారం, 11 ఫిబ్రవరి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 41
పేజీలు: 08 | వెల: రూ.2:00



## హైకోర్టు తీర్పులనే గౌరవించరా?

### విద్యాశాఖపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్,ఫిబ్రవరి10(సాక్ష్యం): డీఎస్సీ 2008 ఉద్యోగాల నియామకం విషయంలో విద్యాశాఖపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు ఉత్తర్వులున్నా అమలు చేయకపోవడమేంటని ప్రశ్నించింది. కోర్టు ధిక్కరణగా భావించాల్సి వస్తుందని ప్రభుత్వ న్యాయవాదిని హెచ్చరించింది. ఈ కేసు విచారణకు



## పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను గుర్తించండి

### నూతన టూరిజం పాలసీలో పొందుపర్చండి అధికారులకు సీఎస్ శాంతికుమారి ఆదేశం

హైదరాబాద్,ఫిబ్రవరి10(సాక్ష్యం): పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన ప్రదేశాలను, వారసత్వ కట్టడాలను, గుర్తించి ప్రభుత్వం చేపట్టనున్న

## కుంభమేళాకు హాజరైన రాష్ట్రపతి ముర్ము

**ఘనంగా స్వాగతించిన సిఎం యోగి, గవర్నర్ ఆనందీబెన్**

- త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించిన ద్రౌపది
- కుంభమేళాలా భారీగా భక్తుల తాకిడి
- కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు
- ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వే స్టేషన్ మూసివేత



ప్రయాగరాజ్,ఫిబ్రవరి10(సాక్ష్యం): ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. సోమవారం ఉదయం ఢిల్లీ నుంచి బయల్దేరిన ముర్ము.. 10 గంటలకు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి యూపీ గవర్నర్ ఆనందీ బెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్ సహా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి మహాకుంభమేళా ప్రాంతానికి చేరుకున్నారు. త్రివేణీ సంగమ ప్రాంతంలో పడవలో విహరించారు. ఈ సందర్భంగా సంగమం వద్ద వలస పక్షులకు ఆహారం మిగతా 2 లో..



## పరీక్షలే సర్వస్వం కాదు..

- మనం రోబోలం కూడా కాదు
- పరీక్షలను సమర్థంగా ఎదుర్కొనేలా ముందుకు సాగాలి
- బంతిపై బ్యాటర్ దృష్టిలా చదువుపై శ్రద్ధ పెట్టాలి
- తల్లిదండ్రులు కూడా పిల్లలపై ఒత్తిడి పెంచరాదు
- పరీక్షాపై చర్చా కార్యక్రమంలో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(సాక్ష్యం): తల్లిదండ్రులు తమ పిల్లలను మోడల్స్‌గా ప్రదర్శించవద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచించారు. పరీక్షలే సర్వస్వం కాదన్నారు. మనం రోబోలం కాదని, మనషులమని, ఒక దగ్గరే గిరిగీసుకొని ఉండొద్దని సూచించారు. 'బయటినుంచి వచ్చే ఒత్తిడి మీద కాకుండా చదువుమీద దృష్టిపెట్టాలి. స్టేడియంలో వీక్షకులు కేకలేస్తూ, కేరింతలు కొడుతూ ఎంతగా శబ్దాలు చేస్తున్నా.. మిగతా 2 లో..

## రంగరాజన్‌కు సీఎం రేవంత్ పరామర్శ

**దాడికి పాల్పడ్డ వారిపై చర్యలకు ఆదేశం**


- ప్రధాన నిందితుడు సహా ఆరుగురి అరెస్ట్
- వివరాలు వెల్లడించిన డీసీపీ శ్రీనివాస్
- పూజారి రంగరాజన్‌పై దాడి ఆమానుషం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండన

హైదరాబాద్,ఫిబ్రవరి10(సాక్ష్యం): మొయినాబాద్ మండలం చిలుకూరు శ్రీబాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు మిగతా 2 లో..

## ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ..

- సమయం కోరిన అసెంబ్లీ సెక్రటరీ లాయర్
- మరోమారు 18కి వాయిదా వేసిన సుప్రీం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(సాక్ష్యం): భారాస ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ మరోమారు వాయిదా పడింది. ఏడుగురు ఎమ్మెల్యేలపై దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ జాప్యం చేస్తున్నారంటూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.



కేటీఆర్ తన పిటిషన్‌లో తెలంగాణ స్పీకర్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, అరెకపూడి గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లను ప్రతివాదులుగా చేర్చారు. జస్టిస్ గవాయ్ ధర్మాసనం ఇవాళ ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. అసెంబ్లీ కార్యదర్శి తరఫున మిగతా 2 లో..

## ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక సరఫరా

- తక్కువ ధరకే ఇసుక దక్కేలా చర్యలు
- ఇసుక రీచ్‌లపై నిఘా పెంచాలి
- అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్



హైదరాబాద్,ఫిబ్రవరి10(సాక్ష్యం): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గనులు ఖనిజాభివృద్ధిపై సమీక్షించిన ఆయన.. అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశర చేశారు. రాష్ట్రంలో ఇసుక రవాణా, తవ్వకాల అంశంపై తెలంగాణ సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉంచాలని అన్నారు. ఇసుక మాఫియాపై అధికారులు ఉక్కుపాదం మోపాలన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద అధికారులు తనిఖీలు చేపట్టాలి. ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలి మిగతా 2 లో..

## ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్ల ఘట్టం

- భారీగా నామినేషన్ల దాఖలు
- నేడు నామినేషన్ల పరిశీలన

కరీంనగర్,ఫిబ్రవరి10(సాక్ష్యం): నేకరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు నామినేషన్లు వెల్లువెత్తాయి. ఇప్పటి వరకు 60కి పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. సోమవారం సాయంత్రంతో నామినేషన్ల దాఖల గడువు ముగిసింది. ఈ ఎన్నికల్లో దాఖలైన నామినేషన్లను మంగళవారం పరిశీలించనున్నారు. అయితే ఈ నామినేషన్లు మిగతా 2 లో..


## ఎన్నికలకు ముందు కూతలు

- అధికారంలోకి రాగానే కోతలు
- అన్నివర్గాలను మోసం చేసిన రేవంత్
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు


హైదరాబాద్,ఫిబ్రవరి10(సాక్ష్యం): తెలంగాణలో ఏ వర్గాన్ని కదిలించినా కళ్లల్లో కన్నీళ్లే కనిపిస్తున్నాయని బీఆర్ఎస్ నేత, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పంటలకు బోనస్ అన్న మాట బోగస్ అని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన ఆర్ఎంపీ, పీఎంపీల ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మిగతా 3 లో..

## తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన

- అధికారంలోకి వచ్చాక రైతులు సహా అందరికీ మోసం
- రైతలు భూములు గుంజుకోవడమే రేవంత్‌కు తెలుసు
- బీఆర్ఎస్ రైతు నిరసన సభలో కేటీఆర్ విమర్శలు
- ఆలయ అర్చకులపై దాడి చేయడం దారుణం
- ఆలయాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలి



నారాయణపేట,ఫిబ్రవరి10(సాక్ష్యం): తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన నడుస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కొడంగల్‌లో కురుక్షేత్రం మాదిరిగా యుద్ధం నడుస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులు, మహిళలు, వృద్ధులు, యువతకు చేసిందేమీ లేదని ఆరోపించారు. కొడంగల్‌లో భారాస రైతు నిరసన దీక్ష సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రజల కోసం పనిచేయడం లేదు. అనుముల అన్నదమ్ములు, అదానీల కోసమే పనిచేస్తున్నారు. రూ.కోట్లు దోచిపెట్టేందుకే పనిచేస్తున్నారు. మా ఎమ్మెల్యే సీఎం అయితే మాకు మంచి చేస్తారని కొడంగల్ ప్రజలు ఆశించారు. కానీ, రేవంత్ ప్రజల కోసం పనిచేయడం లేదు. భూములు గుంజుకోవాలనేదే ఆలోచనని అన్నారు.. రైతు బంధు డబ్బులు ఎవరికైనా వచ్చాయా?' అని ప్రశ్నించారు. నారాయణ పేట జిల్లా కోస్గిలో జరిగిన ఒక కార్యక్రమంలో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మిగతా 3 లో..



# సంపాదకీయం

## మోడీకి కలిసి వస్తున్న విఫల ప్రతిపక్షం !

బాధ్యతలేని ప్రతిపక్షాల కారణంగా మోడీ ప్రభుత్వానికి చెక్ పెట్టే అవకాశం లేకుండా పోతోంది. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ తన బాధ్యతను సరిగా నిర్వహించలేక పోతోంది. దేశం ఏమైపోతున్నా పట్టించుకోవడం లేదు. బడ్జెట్ సమావేశాల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా సమస్యలపై చర్చిస్తారని ఆశిస్తున్న దేశ ప్రజల అడియాశలు కాక తప్పడం లేదు. రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించారు. రాష్ట్రపతిపై తల్లీకుమారులు సోనియా, రాహుల్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. వారి అహంకారానికి ఇది పరాకాష్ట అని చెప్పాలి. ఇకపోతే అనవసర సమస్యలపై మాట్లాడుతున్న కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు, దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చకు సిద్ధంగా ఉండడం లేదు. ఒకప్పుడు బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్షాలను చూస్తే అధికార పక్షం వణికి పోయేది. ఏ సమస్యను ఎక్కడ లేవదీస్తారో అన్న భయం ఉండేది. ప్రతిపాదనల్లో కోతలు విధించేవారు. సవరణలకు పట్టుబట్టేవారు. అదనపు కేటాయింపులు జరిగేలా చూసేవారు. కమ్యూనిస్టుల ప్రధానంగా ఈ పాత్ర పోషించేవారు. కానీ కమ్యూనిస్టులు లేకపోవడం, ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారానికి బాగా అలవాటై పోవడం వల్ల ప్రతిపక్ష బాధ్యతలను సరిగా నిర్వహించడం లేదు. పెళ్లిళ్ల సీజన్‌లో బంగారం వెండి ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు సామాన్యుడికి అందనంతగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో సమావేశాల్లో ఒక్కో సమస్యపై చర్చించినా సమయం సరిపోదు. కానీ కాంగ్రెస్, ఇతర విపక్ష సభ్యులు అనవసర సమస్యలను నెత్తికి ఎత్తుకుని సభా సమయాన్ని వృధా చేసుకుంటున్నాయి. అభివృద్ధి పేరుతో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఊదర గొడుతూ కాలక్షేపం చేస్తోంది. పదేళ్ల పాటు యూపిఎ పాలన అంతా కుంభకోణాలమయంగా మారింది. వారూ ఓటమి చెందారు. తరవాత 2014లో మరోమారు బిజెపి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావిగానే గుర్తించాలి. కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశానని ప్రధాని మోడీ పదేపదే చెబుతున్నారు. అయితే పెరుగుతున్న ధరలతో సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొనడం చూస్తే.. ఎండమావిని చూపి నీళ్లు తాగమనే మాటలు చెబుతున్నారన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్న మాటలన్నీ డొల్లగా చూడాల్సిందే. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని పదేపదే చెబుతున్నారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ సడలింపులపై ఒక్కరూ మాట్లాడడం లేదు. తానో గొప్ప విజనరీ అని చెబుతున్న చంద్రబాబు కూడా దీనిపై ఎక్కడా చర్చించడం లేదు. ఎన్‌డిఎ భాగస్వామిగా ఉన్న చంద్రబాబు కేవలం పొగడ్తలకే పరిమితమయ్యారు. ఏ అంశాన్ని కదిలించడం లేదు, కదిలిస్తే తన రాష్ట్రానికి ఎక్కడ నిధులు రావో అన్న భయం ఆయనలో ఉంది. నితీశ్ కుమార్ తదితరులు కూడా ప్రేక్షకులుగా మారారు. ప్రధాన ప్రతిపక్షమే నాయకత్వ లోపంతో ఉంది. రాహుల్‌కు దేశంపైనా, సమస్యలపైనా అవగాహన లేకుండా పోవడం కూడా ఇందుకు కారణమని చెప్పుకోవాలి. నిజానికి జిఎస్టీపై తక్షణం ఈ సమావేశల్లో చర్చించాలి. దానివల్ల కలుగుతున్న దుష్పరిణామాలను చర్చించాలి. పన్నుల వల్ల ప్రజలు ఎంతగా దెబ్బతింటున్నారో చర్చించాలి. కాంగ్రెస్, ఇతర విపక్షాలు ఈ ఒక్క అంశంపై ఎన్నిరోజులైనా చర్చించేందుకు నిలబడగలగాలి. కానీ ఆ పని చేయడం లేదు. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 70 వేల కోట్లకు చేరడం చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలపై పన్నుల కొరడా అని గుర్తించడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితు ల్లో ఉన్నారు. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండ లేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణ లు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. ఆదాయపు పన్ను సడలింపులు, ఆర్‌బిఐ రెపోరేటు తగ్గింపులు కేవలం పైపూతలు మాత్రమే. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, జిఎస్టీ వంటి అంశాలపై పార్లమెంటులో చర్చించాలి. ఇందుకు ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ కసరత్తు చేయాలి. ప్రభుత్వాన్ని నిలదీయగలగాలి. ప్రజల్లో ఇమేజ్ పొందాలంటే ఇదే సమయం. బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీయగలిగేంతగా బలం ప్రతిపక్షానికి ఉంది. దీనిని ఉపయోగించుకునే సామర్థ్యం రాహుల్‌కు ఉందా లేదా అన్నది చూడాలి. ప్రతిపక్షనేతగా ఎదగాలంటే ప్రజల సమస్యలపై చర్చించాలి. ఏదో ఒక పనికిరాని సమస్యను ముందుకు వేసుకుని ధర్నాలు, ప్లకార్డు ప్రదర్శనలు చేసినంత మాత్రాన ప్రజలు పట్టించుకోరు. ప్రధాన సమస్యలపై చర్చించేలా కాంగ్రెస్‌లో కూడా సరైన నేతలు కాని, సలహాలు కానీ ఇచ్చేవారు కరువయ్యారు. అందుకే మోడీని ఎదిరించేలా ప్రతిపక్ష బాధ్యతలను రాహుల్ నిర్వహించడం లేదు.

## ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్ల ఘట్టం

మొదటిపేజీ తరువాయి..

ఉప సంహరించుకోనే గడువు 13వ తేదీతో ముగియనుంది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికకు ఫిబ్రవరి 27వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఈ ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. మార్చి 3వ తేదీన ఎన్నికల ఫలితాలను వెల్లడిస్తారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల పక్రియను మార్చి 8వ తేదీలోగా పూర్తి చేస్తారు. తెలుగు రాష్ట్రాల్లో గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ దాఖలు గడువు ముగిసింది. ఈ నేపథ్యంలో కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్ పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ, నల్లగొండ - ఖమ్మం - వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీకి ఇప్పటి వరకు మొత్తం 85 నామినేషన్లు దాఖలైనాయి. ఇక వరంగల్ - ఖమ్మం - నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఇప్పటి వరకు 17 మంది 23 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. పీఆర్‌టీయూ బలపర్చిన అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డితోపాటు బీజేపీ అభ్యర్థి సరోత్తంరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, టీజేఏసీ అభ్యర్థిగా హర్షవర్ధన్ రెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ నామినేషన్‌ను వేశారు. అయితే ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్‌ఎస్ పార్టీ దూరంగా ఉండడం గమనార్హం. తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ రెండు రాష్ట్రాల్లో మూడు, మూడు చొప్పున మొత్తం 6 ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది మార్చి 29వ తేదీన ఈ ఆరు ఎమ్మెల్సీ పదవులు ఖాళీ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నిలకు అనివార్యమైనాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో సైతం ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని అభ్యర్థులు ముమ్మరం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని మూడు ఎమ్మెల్సీ పదవులకు భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి.



## కుంభమేళాకు హాజరైన రాష్ట్రపతి ముర్ము

మొదటిపేజీ తరువాయి..

అందించారు. అనంతరం గంగా, యమునా, సర్వసతీ నదులు కలిసే త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించి గంగమ్మకు ప్రార్థనలు చేశారు. రాష్ట్రపతి ప్రయాగ్‌రాజ్‌లో ఎనిమిది గంటలకు పైగా ఉండనున్నారు. బడే హనుమాన్ ఆలయం, పవిత్రమైన అక్షయవత్ వృక్షాన్ని సందర్శిస్తారు. అదేవిధంగా కుంభమేళా ప్రదేశంలో ఏర్పాటు చేసిన డిజిటల్ కుంభ్ అనుభవ్ సెంటర్‌ను పరిశీలిస్తారు. సాయంత్రం 5.45 గంటలకు ప్రయాగ్‌రాజ్ నుంచి న్యూఢిల్లీకి బయల్దేరుతారు. ఈ నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు. జనవరి 13న పుష్య పౌర్ణమి సందర్భంగా మహాకుంభ్ మేళా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి పర్వదినం వరకు ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం కొనసాగుతుంది. ఇప్పటివరకూ 42 కోట్ల మందికి పైగా భక్తులు గంగానదిలో పవిత్రస్నానాలు ఆచరించారు. కాగా, ఈ నెల 5న ప్రధాని మోదీ కూడా కుంభమేళాలో పాల్గొన్నారు. త్రివేణీ సంగమంలో పుణ్యస్నానమాచరించారు. గంగానదికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. 90 నిమిషాల పాటు ఆయన మహాకుంభమేళాలో గడిపారు. కుంభమేళాలో భక్తుల తాకిడి కొనసాగుతోంది. కోట్లమంది భక్తులు



ప్రయాగ్‌రాజ్ కు పోటెత్తుతుండడంతో వందల కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో విపరీతమైన ట్రాఫిక్ వల్ల స్థానిక ప్రజలు, భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధిక రద్దీ కారణంగా ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వేస్టేషన్‌ను శుక్రవారం వరకు మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళాకు వెళ్లే వారి సంఖ్య భారీగా పెరిగింది. జనసమూహం ఎంతగా ఉందంటే నగరమంతా ట్రాఫిక్‌తో ఇబ్బంది పడుతుంది. అటువంటి పరిస్థితిలో, ప్రయాగ్‌రాజ్‌లోని సంగం రైల్వే స్టేషన్ కూడా భారీ జనసమూహం కారణంగా మూసివేసినట్లు వార్తలు వచ్చాయి. దీనికి సంబంధించి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ నుంచి ప్రకటన వెలువడింది. ప్రయాగ్‌రాజ్‌లో జరిగే మహా కుంభమేళా సందర్భంగా 8 స్టేషన్లలో రైల్వే పనులు క్రమపద్ధతిలో జరుగుతున్నాయని ఆయన అన్నారు. దీనికోసం రాష్ట్ర పరిపాలన, న్యాయమైన పరిపాలనతో సహకారం, సమన్వయంతో పని జరుగుతోంది. ఆదివారం ప్రయాగ్‌రాజ్ జంక్షన్ నుండి 330 రైళ్లు బయలుదేరాయని ఆయన చెప్పారు. ఎక్కడా సమస్య లేదు. ఎవరైనా పుకార్లు వ్యాప్తి చేయడానికి ప్రయత్నిస్తే, వాటిని పట్టించుకోవద్దని తెలిపారు. మహా కుంభమేళాకు ఊహించని రీతిలో భారీగా భక్తులు తరలివస్తున్నారు. కనీసం కాలు తీసి కాలు వేయలేనంతగా భక్తులు వస్తున్నారు. ఇసుకేస్తే రాలనంతగా భక్తులు తరలివచ్చారు. దీంతో వారణాసి, కన్పూర్ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే మార్గాలన్నీ వాహనాలతో నిండిపోయాయి. ఇక ఆదివారం సెలవు దినం కావడంతో ఊహించని విధంగా భక్తులు తరలి రావడంతో రహదారులన్నీ వాహనాలతో కిక్కిరిపోయింది. ఇలా దాదాపు 300 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో భక్తులకు నరకం కనిపిస్తోంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మహాకుంభం ప్రారంభమైనప్పటి నుంచి దాదాపు 44 కోట్ల మంది పుణ్య స్నానాలు ఆచరించారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ..

మొదటిపేజీ తరువాయి..

సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. స్పీకర్ నుంచి సమాచారం కోసం మరింత సమయం కావాలని రోహత్గీ కోర్టును కోరారు. స్పీకర్‌తో చర్చించి వివరాలు అందిస్తామని తెలిపారు. ఇప్పటికే 10 నెలలు పూర్తయిందని.. ఇంకెంత గడువు కావాలని ధర్మాసనం ప్రశ్నించింది. ముకుల్ రోహత్గీ విజ్ఞప్తితో పిటిషన్‌పై తదుపరి విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ ఈ పిటిషన్ పెట్టారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. పార్లమెంటరీ పక్రియను ఫ్రస్టేషన్‌కు గురి చేయొద్దని, ప్రజాస్వామ్యంలో పార్టీలకు హక్కులు ఉంటాయని తెలిపింది. ఎమ్మెల్యేలు పార్టీలు మారి 10 నెలలు అయింది.. ఇది రీజనబుల్ టైం కాదా అంటూ సుప్రీం కోర్ట్ ప్రశ్నించగా..మాకు వాదనలు వినిపించేందుకు రెండు మూడు రోజుల సమయం కావాలని రోహిత్గి కోరారు. మరోవైపు సుప్రీంకోర్టు ఇచ్చిన గత తీర్పుల ప్రకారం రీజనబుల్ టైమ్ అంటే మూడు నెలలు మాత్రమేనని బిఆర్‌ఎస్ వాదిస్తుంది. రీజనబుల్ టైమ్ అంటే ఎంత సమయం కావాలో చెప్పండని కోర్టు లేవనెత్తింది. అనంతరం ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు, ఈ పిటిషన్‌పై విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది. పార్టీ మార్పులు ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగించేలా ఉంటాయని కేటీఆర్ ఆరోపించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల చర్యలతో ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసినట్లు కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ కేసు తదుపరి విచారణకు వేచి చూడాల్సి ఉంది. బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌కు వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలపైన



అనర్హత వేటు వేయాలని గులాబీ పార్టీ వరుస పిటిషన్లు దాఖలు చేసింది. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితో పాటు వివేకానంద గౌడ దాఖలు చేసిన రెండు పిటిషన్లతో పాటు ఇటీవల తాజాగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఒక పిటిషన్ దాఖలు చేశారు. గతంలో పాడి కౌశిక్ రెడ్డి, వివేకా కలిసి పార్టీ ఫిరాయించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై పిటిషన్ వేయగా.. మరో ఏడుగురి పేర్లను జత చేసి కేటీఆర్ మరో పిటిషన్ దాఖలు చేశారు. ఆ రెండు పిటిషన్లను జత చేసి ఈరోజు సుప్రీం ధర్మాసనం విచారణ జరిపింది.ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించి దాదాపు 10 నెలలు అవుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని... వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా తెలంగాణ స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోర్టు ముందు వాదనలు వినిపించారు బీఆర్‌ఎస్ తరపు న్యాయవాది. అనంతరం కేసు విచారణను 18కి వాయిదా వేసింది ధర్మాసనం. ఈ క్రమంలో 18న జరగబోయే వాదనలపై ఉత్కంఠ నెలకొంది.

## పరీక్షలే సర్వస్వం కాదు..

మొదటిపేజీ తరువాయి..

బ్యాటర్ దృష్టి మాత్రం బంతిపైనే ఉంటుంది. అలాగే విద్యార్థులు కూడా నేర్చుకోవడంపైనే దృష్టిపెట్టాలి' అని అన్నారు. కంటినిండా నిద్ర, సమతుల ఆహారం ముఖ్యమని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఇతర పిల్లల్లాగే ఉండేలా చూడాలని, మీ పిల్లలు వారికి అత్యంత ఆసక్తి ఉన్న అంశాల గురించి చదివేలా చేయాలని మోదీ సూచించారు. పరీక్షా పే చర్చా కార్యక్రమంలో పిల్లలతో ముచ్చటించారు. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ఏటా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 8వ ఎడిషన్ పరీక్షా పే చర్చ వీడియోను సోమవారం ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. దిల్లీలోని సుందరవనంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎప్పుడూ ఒక పెద్ద హాల్‌లో పరీక్షలకు సంబంధించిన అనుమానాలు, ఒత్తిడి తట్టుకోవడం ఎలా అనే ప్రధాని ఉదహరించారు. 'సచిన్‌కు చదువు కంటే ఆటల మీదే ఆసక్తి ఎక్కువ ఉండేది. దాన్ని గుర్తించిన అతడి తల్లిదండ్రులు ఆ దిశగా ప్రోత్సహించారు' అని ప్రధాని గుర్తుచేశారు. 'సమయపాలన అన్నింటికంటే ముఖ్యం. రేపు మీరు ఏం చేయాలని అనుకుంటున్నారో ఒక కాగితం మీద రాసుకోవాలి. ఏ పని కోసం ఎంత సమయం వెచ్చించాలో ఆలోచించుకోండి. మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌కు ఎక్కువ సమయం, ఇష్టం లేని దానికి తక్కువ సమయం కేటాయించొద్దు. దానికి భిన్నంగా చేయండి. కష్టమైన పాఠ్యాంశాన్ని ఒక సవాలుగా స్వీకరించండి' అని సలహా ఇచ్చారు. 'స్నేహితుల్లో మంచి లక్షణాలు గమనించండి. దానివల్ల ప్రతి పనిలో సానుకూలతను చూసే అలవాటు పెరుగుతుంది. ఇక స్నేహితుల కష్టాలను అర్థం చేసుకునేందుకు వారితో మాట్లాడండని అన్నారు. కేరళ నుంచి వచ్చిన విద్యార్థి ఆకాంన్షా ప్రధాని



అంశాలపై సోదాహరణంగా వివరించే మోదీ.. ఈసారి విభిన్నంగా విద్యార్థులతో ముచ్చటించారు. సుందరవనంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ప్రధాని బదులిచ్చారు.పిల్లలు తమ ఆసక్తులను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, అందరితో బహిరంగంగా మాట్లాడాలని, తల్లిదండ్రులు తమ సమస్యలను పిల్లలపై రుద్దకూడదని ప్రధానమంత్రి మోదీ అన్నారు.

ప్రతి పిల్లలు ఏదో ఒక రంగంలో రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమం కోసం 3.15 కోట్ల మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా, వారిలో 19.80 లక్షల మంది టీచర్లు, 5.20 లక్షల మంది తల్లిదండ్రులు ఉన్నారు. నేరుగా మాత్రం 36 మంది, మిగతావారంతా వర్చువల్‌గా పాల్గొన్నారు. 'ప్రతి విద్యార్థికి భిన్నమైన టాలెంట్ ఉంటుంది. కొంతమంది చదువులో ముందుంటారు. మరికొందరికి మంచి డ్రెస్సింగ్ స్టైల్ ఉంటుంది. విద్య సమగ్ర అభివృద్ధి కోసం ఉద్దేశించినది. విద్యార్థులు నాలుగు గోడలకే పరిమితం కాకూడదు. వారు తమ అభిరుచుల వైపు మళ్లేందుకు స్వేచ్ఛ అవసరం. పరీక్షలే సర్వస్వం అనే భావనలో జీవించకూడదు. పిల్లలకు సలహాలు ఇవ్వకూడదు. వారిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయో గమనించాలి. వారిలో ఉన్న విశిష్టమైన ప్రతిభను వెలికితీయాలి' అని చిన్నారులు, టీచర్లకు మోదీ సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్‌ను మోదీని హిందీలో పలకరించారు. దాంతో ఆశ్చర్యపోయిన ఆయన.. ఇంత చక్కగా హిందీ ఎలా నేర్చుకున్నావంటూ ప్రశ్నించారు. 'నాకు హిందీ అంటే చాలా ఇష్టం. నేనొక కవిత కూడా రాశా' అంటూ దానిని చదివి వినిపించారు. అలాగే.. మీరు ప్రధాని కాకపోయి ఉంటే ఏ మంత్రిత్వ శాఖ తీసుకుంటారని ఓ విద్యార్థి మోదీని అడిగారు. దీనికి ఆయన బదులిస్తూ.. 'నైపుణ్యాభివృద్ధి శాఖ అంటే ఆసక్తి' అని చెప్పారు. 'నైపుణ్యాలు చాలా ముఖ్యమైనవి కాబట్టి నేను నైపుణ్యాల విభాగాన్ని ఎంచుకుంటాను అని చెప్పారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నైపుణ్యాలపై దృష్టి పెట్టాలన్నారు. పిల్లలు అలసిపోతే పరీక్షల్లో బాగా రాయగలరా? అని అన్నారు. మనం రోబోలము కాదు, మనుషులం. పిల్లలను నాలుగు గోడల మధ్య బంధించి పుస్తకాల చెరసాలలో వేస్తే, వారు ఎప్పటికీ ఎదగలేరు అని ప్రధానమంత్రి అన్నారు. వారికి బహిరంగ ఆకాశం కల్పించాలని, స్వేచ్ఛ కూడా అంతే ముఖ్యమని అన్నారు. పరీక్షల ఒత్తిడి నుండి విద్యార్థులను విముక్తి చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యం. గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ కార్యక్రమం లక్ష్యం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వారి ఒత్తిడి స్థాయిలను తగ్గించడం, వారు ఆరోగ్యంగా ఉండటానికి ప్రేరేపించడమే ప్రధాన ఉద్దేశం.

## ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక సరఫరా

మొదటిపేజీ తరువాయి..

. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టవేసే బాధ్యతను కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలి. హైదరాబాద్‌లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట బాధ్యతను హైడ్రాకు ఇవ్వాలి. అన్ని రీచ్‌ల వద్ద కెమెరాలు, సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలి. ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ వేయాలి. ఇసుక బుక్ చేసిన 48 గంటల్లోపు వినియోగదారుడికి అందేలా చర్యలు తీసుకోవాలి' అని సీఎం ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో సొంత స్థలాలు ఉన్నవారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున సాయం చేస్తున్న విషయం తెలిసిందే.

## పోలీసులతో బేరసారాలకు దిగిన మస్తాన్ అలీ

హైదరాబాద్,ఫిబ్రవరి10(సాక్ష్యం): నగ్న వీడియోల కేసులో లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మస్తాన్ సాయిని అరెస్ట్ చేసిన పోలీసులు జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించారు. అలాగే మస్తాన్ సాయి ఎఫ్‌ఐఆర్‌లో కూడా కీలక విషయాలు వెల్లడించారు పోలీసులు. నగ్న వీడియోలే కాకుండా డ్రగ్స్ పార్టీలు కూడా చేసుకున్నట్లు బయటపడింది. వారాంతరాల్లో మస్తాన్ సాయి ఇంట్లో జరిగే డ్రగ్స్ పార్టీలకు యువతీయువకులు పాల్గొన్న వీడియోలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో డ్రగ్స్ బయటపడటంతో నార్కోటిక్ పోలీసులు కూడా రంగంలోకి దిగారు. ఇక తాజాగా మస్తాన్ సాయి లావణ్య కేసులో మరో ఆడియో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. మస్తాన్ సాయి, అతడి తండ్రి మాట్లాడిన ఆడియో బయటపడింది.

వీరు ఏకంగా పోలీసులతోనే బేరసారాలు ఆడినట్లు ఆడియోలు స్పష్టంగా వినిపిస్తోంది. మస్తాన్ సాయిపై లావణ్య పెట్టిన కేసులో పోలీసులతో బేరసారాలకు దిగారు వీరు. గతంలో ఏపీలోని గుంటూరు జిల్లా పట్టాభిపురం పోలీస్‌స్టేషన్‌లో మస్తాన్ సాయిపై లావణ్య కేసు పెట్టింది. ఈ క్రమంలో ఈ కేసును తమకు అనుకూలంగా మార్చుకునేందుకు పోలీసులతో బేరసారాలు ఆడినట్లు తెలుస్తోంది. ఛార్జ్‌షీట్ వేసే సమయంలో తమకు అనుకూలంగా రాస్తే డబ్బులు ఇస్తామని మస్తాన్ సాయి, అతడి తండ్రి పోలీసులకు తెలిపారు. పోలీసులకు డబ్బులు ఎరవేసి మరీ తనకు అనుకూలంగా కేసును మార్చుకున్నాడు మస్తాన్ సాయి. లావణ్య ఇచ్చిన ఫిర్యాదు ఉన్నది ఉన్నట్లుగా కాకుండా మనకు అనుకూలంగా ఛార్జ్‌షీట్ ఉండాలని తండ్రితో మస్తాన్ సాయి మాట్లాడిన ఆడియో ఇప్పుడు సామాజిక మాధ్యమంలో వైరల్‌గా మారింది. గతంలో మస్తాన్ సాయి సోదరి వద్దకు లావణ్య వెళ్లింది. ఈ క్రమంలో ఆమె వీడియోలు తీశాడు మస్తాన్ సాయి. దీనిపై ప్రశ్నించగా లావణ్యపై విచక్షణారహితంగా దాడి చేశాడు.. అంతేకాకుండా లైంగిక దాడికి కూడా పాల్పడినట్లు అప్పట్లో పట్టాభిపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది లావణ్య.

## హైకోర్టు తీర్పులనే గౌరవించరా?

మొదటిపేజీ తరువాయి..

హాజరై వివరణ ఇచ్చిన పాఠశాల విద్యాశాఖ కమిషనర్.. నియామక పక్రియ చేపట్టినట్లు తెలిపారు. మూడు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. 1,382 మందిని కాంట్రాక్టు పద్ధతిలో నియమిస్తామని వివరించారు. దీంతో ఈ కేసు తదుపరి విచారణను కోర్టు ఈ నెల 17వ తేదీకి వాయిదా వేసింది.

## పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను గుర్తించండి

మొదటిపేజీ తరువాయి..

నూతన టూరిజం పాలసీలో పొందు పరుచాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎకో, టెంపుల్, హెల్త్ టూరిజం ప్రాజెక్టులను అభివృద్ధి చేసి తద్వారా పర్యాటకుల సంఖ్యను భారీ ఎత్తున ఆకర్షించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆమె అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న నూతన టూరిజం పాలసీ -2025 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధ్యక్షతన డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సోమవారం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని పలు చారిత్రక కట్టడాల సందర్శనకు వచ్చే పర్యాటకుల కోసం ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్డు పరిసర ప్రాంతాలలో సందర్శించేందుకు స్కై వాక్ లాంటి ప్రాజెక్టును చేపట్టాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. తర రాష్ట్రాలలో అమలులో ఉన్న వివిధ టూరిజం పాలసీలను అధ్యయనం చేసి తెలంగాణ రాష్ట్రానికి సరిపడ నూతన టూరిజం పాలసీ-2025 ను యువజన, పర్యాటక శాఖ అధికారులు సిద్ధం చేశారు. నూతన పాలసీపై సి.ఎస్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పరిశ్రమలు, ఐటీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శులు ఎస్.సంగీత, చంద్రశేఖర్‌రెడ్డి, ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ప్రకాష్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రంగరాజన్‌కు సీఎం రేవంత్ పరామర్శ

మొదటిపేజీ తరువాయి..

రంగరాజన్‌పై దాడి నేపథ్యంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. రంగరాజన్‌ను సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఫోన్‌లో పరామర్శించారు. ఆ దాడికి సంబంధించిన వివరాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి దాడులను సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు రంగరాజన్‌ను ఆయన నివాసంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ఆ పార్టీ అగ్రనేతలు పరామర్శించారు. ఈ దాడి ఘటనను బీఆర్‌ఎస్ నేతలు ఖండించారు. మరోవైపు.. చిలుకూరు శ్రీబాలాజీ దేవాలయం ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడికి సంబంధించిన అంశాలను రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో వివరించారు. ప్రధాన నిందితుడు కొవ్వూరి వీర రాఘవరెడ్డిని రిమాండ్‌కు తరలించామన్నారు. ఆర్థికంగా ఆదుకోవడంతోపాటు, తన సంస్థలో హిందువులను చేర్పించాలంటూ రంగరాజన్‌పై రామరాజ్యం సంస్థ దాడి చేసిందని తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డి, ఇద్దరు మహిళలు సహా మొత్తం ఆరుగురిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. 'ఈ ఉదయం ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాం. నిందితులు ఖమ్మం, నిజామాబాద్‌కు చెందినవారు. ప్రధాన నిందితుడు వీర రాఘవరెడ్డిని కూడా అదుపులోకి తీసుకున్నాం. తమకు ఆర్థికంగా సాయం చేయాలని, రామరాజ్యంలో సభ్యుల్ని చేర్పించాలని రంగరాజన్‌ను డిమాండ్ చేశారు. అందుకు నిరాకరించడంతో ఆయనపై దాడి చేశారని డీసీపీ వివరించారు. '2022లో వీరరాఘవరెడ్డి 'రామరాజ్యం'ను స్థాపించాడు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతూ ప్రచారం చేశాడు. రామరాజ్యంలో చేరితే రూ.20వేలు జీతం ఇస్తానని చెప్పాడు. తణుకు, కోటప్పకొండలో వీరరాఘవరెడ్డి పర్యటించాడు.రామరాజ్యంలో చేరిన వారిని యూనిఫామ్ కుట్టించుకోమన్నాడు. ఈ నెల 6న అందరూ యాప్రాల్‌లో కలిశారు. రామరాజ్యం బ్యానర్‌తో ఫొటోలు, వీడియోలు తీసుకున్నారు. వాటితో సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. ఈ నెల 7న మూడు వాహనాల్లో వీరరాఘవరెడ్డి అనుచరులు 25మంది నల్ల దుస్తుల్లో చిలుకూరు వచ్చి రంగరాజన్‌పై దాడి చేశారు. ప్రస్తుతం మణికొండలో ఉంటున్న వీరరాఘవరెడ్డి స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం కొవ్వవరం' అని డీసీపీ తెలిపారు. రంగరాజన్‌పై దాడి.. జరిగిన దాడిని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగ రాజన్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. వారు ఉన్నతస్థాయి పదవులను త్యజించి సనాతన ధర్మ పరిరక్షణకు అంకితభావంతో సేవలు అందిస్తూ, భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తూ ఉన్నతమైన ధార్మిక విలువలను పాటిస్తున్నారని ఆయన కొనియాడారు. అటువంటి గౌరవప్రదమైన అర్చక వృత్తిలో ఉన్న వ్యక్తిపై జరిగిన ఈ అమానుష దాడి నిందనీయం, బాధాకరం, దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు.

## ట్రంప్ సుంకాల కొరడాతో మార్కెట్లో ఒడిదుడుకులు

### మరోమారు పడిపోయిన రూపాయి విలువ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(సాక్ష్యం): డాలరుతో పోల్చుకుంటే రూపాయి జీవన కాల కనిష్టానికి పడిపోయింది. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూలతలు, స్టీల్, అల్యూమినియంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం టారిఫ్ విధించడంతో దేశీయ సూచీలు సోమవారం నష్టాలతో మొదలయ్యాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 45 పైసలు క్షీణించి 87.88కి పడిపోయింది. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. గత శుక్రవారం ముగింపు (77, 860)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో 450 పాయింట్లకు పైగా కోల్పోయి 77, 396కు పడిపోయింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదులుతోంది. ప్రస్తుతం 134 పాయింట్ల నష్టంతో 23, 425 వద్ద కొనసాగుతోంది. మిగిలిన ఆసియా మార్కెట్లు కూడా నేడు మిశ్రమంగానే కదలాడుతున్నాయి. సెన్సెక్స్‌లో బ్రిటానియా, కమిన్స్, ఎన్‌సీసీ, పేజ్ ఇండస్ట్రీస్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఆల్కెమ్ ల్యాబ్, వేదాంత, సెయిల్, ఆయిల్ ఇండియా షేర్లు



నష్టాల్లో ఉన్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 676 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 266 పాయింట్ల నష్టంతో ఉంది. డోనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దేశాలను, వాటి కరెన్సీలను ప్రభావితం చేస్తోంది. సోమవారం డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ 44 పైసలు తగ్గి చారిత్రాత్మక కనిష్ట స్థాయి 87.9400కి చేరుకుంది. ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన కారణంగా ఈ తగ్గుదల సంభవించిందని చెబుతున్నారు. రూపాయి పతనం తర్వాత, భారత స్టాక్ మార్కెట్‌లో కూడా పెద్ద క్షీణత కనిపిస్తోంది. ముఖ్యంగా మెటల్ సెగ్మెంట్ షేర్లు భారీ క్షీణతను చూస్తున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ తగ్గడం వల్ల సామాన్యుడి జేబుపై ప్రత్యక్ష ప్రభావం పడుతుంది. రూపాయి బలహీనపడటం వల్ల దిగుమతి చేసుకున్న వస్తువుల ధర పెరుగుతుంది. దీని కారణంగా దేశంలో ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉంది. డాలర్ ధర పెరిగితే వస్తువులను దిగుమతి చేసుకోవడానికి మరిన్ని రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. రూపాయి విలువ పతనం వల్ల పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి ఖరీదైనదిగా మారుతుంది, దీనివల్ల పెట్రోల్, డీజిల్ ధరలు పెరగవచ్చు. రూపాయి బలహీనపడటం వల్ల మొబైల్ ఫోన్లు, టీవీలు, రిఫ్రిజిరేటర్లు, ఏసీలు వంటి ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల ధరలు పెరగవచ్చు. దీనికి తోడు, దిగుమతి చేసుకున్న ముడి పదార్థాల ధర కారణంగా, ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది, ఇది వినియోగదారులపై ప్రభావం చూపుతుంది. విదేశాలలో చదువుతున్న విద్యార్థులకు, విదేశాలకు ప్రయాణించే విద్యార్థులకు ట్యూషన్ ఫీజులు, జీవన వ్యయాలు కూడా పెరుగుతాయి.రూపాయి విలువ పతనం కారణంగా, దిగుమతులపై ఆధారపడిన వ్యాపారాలకు సవాలు పెరుగుతుంది. ఎందుకంటే పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చు లాభాల మార్జిన్‌లపై ఒత్తిడి తెస్తుంది. విదేశీ కరెన్సీలో రుణాలు తీసుకునే కంపెనీలు అధిక తిరిగి చెల్లించే ఖర్చులను చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ఎగుమతి చేసే వ్యాపారాలు, ముఖ్యంగా ఐటీ, ఫార్మా, రత్నాలు, ఆభరణాలు వంటి రంగాలు విదేశాల నుండి డాలర్లలో చెల్లింపులను అందుకుంటాయి కాబట్టి కొంత ప్రయోజనం పొందవచ్చు.

## ఎన్నికలకు ముందు

# కూతలు

మొదటిపేజీ తరువాయి..

ముందు కూతలు.. ఎన్నికలయ్యాక కోతలని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కోతల సర్కార్ అని హరీష్ రావు విమర్శలు గుప్పించారు. రైతులకు రూ. 432 కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. 48 గంటల్లో క్లియర్ చేస్తామని ఉత్తమ్ చెప్పారని, ఉత్తమ్ కుమార్ మాటలు.. ఉత్తర కుమార ప్రగల్భాలేనని మండిపడ్డారు. సన్న వడ్లకు బోనస్ విషయంలో రైతుల్ని దగా చేశారని తెలియజేశారు. పంటలకు ఇవ్వాల్సిన డబ్బులు కూడా ఇవ్వడం లేదని బాధను వ్యక్తం చేశారు. రైతుల్ని ఈ ప్రభుత్వం మోసం చేస్తోందని, కాంగ్రెస్ కి బుద్ధి చెప్పాలని ప్రజలు చూస్తున్నారని హరీష్ రావు స్పష్టం చేశారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారని.. ప్రజలు హామీలు నమ్మడం లేదని బాండ్ పేపర్ల మీద రాసిచ్చిన్రు.. రాహుల్ గాంధీని తీసుకు వచ్చి హామిలిప్పించారన్నారు. సోనియా గాంధీతో లెటర్లు రాయించారని.. ఇప్పుడు హామీలన్నీ ఏమయ్యాయని ప్రశ్నించారు. 11సార్లు ఢిల్లీ పోయినా రేవంత్ రెడ్డికి అపాయింట్‌మెంట్ దొరకని పరిస్థితి నెలకొందన్నారు. పోతున్నడు వస్తున్నడు కానీ.. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ రేవంత్‌కు లేదన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ స్పందించి ఆర్ఎంపీ, పీఎంపీలకు సహా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాడులు లేవు, కేసులు లేవని హరీశ్‌రావు గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఏ రాత్రి ఎవరు వస్తరో.. ఎట్ల అరెస్టులు చేస్తరో తెలయని పరిస్థితి ఉందన్నారు. ఆర్ఎంపీలను పోలీసులను పెట్టి వేధిస్తున్నారని.. ట్రెనింగ్ ఇచ్చి సర్టిఫికెట్లు ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పారని.. కేసులు పెట్టి బతుకు దెరువు లేకుండా చేస్తున్నారన్నారు. ఆర్ఎంపీలను రోడ్ల మీదకు తెచ్చారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి, వైద్యారోగ్య మంత్రి తక్షణం స్పందించి ఆర్ఎంపీలపై కేసులు పెట్టకుండా చూడాలని, ఎన్నికల హామీలో చెప్పినట్లు ట్రెనింగ్ ఇప్పించాలని, సర్టిఫికెట్లు ఇప్పించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో శిక్షణ ఇప్పించే ప్రయత్నం చేస్తే.. కొందరు స్టేలు తెచ్చారన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు కూడా ట్రెనింగ్ స్టార్ట్ చేసే ప్రయత్నం చేస్తే, స్టేలు తెచ్చారన్నారు. స్టేలు తెచ్చినా మేం మీ బతుకు దెరువు ఎక్కడా ఆపలేదన్నారు. ఆర్ఎంపీలు, ఎంపీలపై కేసులు పెట్టలేదని.. పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిప్పలేదన్నారు. కాంగ్రెస్ వచ్చాక అందరి బతుకులు రోడ్డున పడ్డాయని హరీశ్‌రావు ఆరోపించారు. గీత కార్మికుల పొట్ట కొడుతున్నరు. అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. రైతులు, నేత కార్మికులు, ఆటో డ్రైవర్లు, చివరకు బిల్డర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. మొదటి హామీ మహాలక్ష్మి, చివరి హామీ పింఛన్లు దిక్కు లేదని.. రైతు రుణమాఫీ మీద ఏ ఊర్లకైనా పోదాం చర్చిద్దామన్నారు. ఇవ్వాల్సింది రూ.45వేల కోట్లు అని.. ఇస్తానన్నది 31 అని.. ఇచ్చినా అని చెబుతున్నది 21.. ఇచ్చింది రూ.15-రూ.16వేల కోట్లు మాత్రమేనన్నారు. రుణమాఫీ ఓ మోసమని.. రూ.15-16వేల కోట్లు ఎట్ల ఇచ్చిండంటే.. వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టి రూ.8వేల కోట్లు, రుణమాఫీకి ఇచ్చిండని మండిపడ్డారు. రెండు నెలల పింఛన్ 2వేల కోట్లు ఎగ్గొట్టి, రుణమాపీకి ఇచ్చిండని.. కేసీఆర్ ఇచ్చే బతుకమ్మ, రంజాన్, క్రిస్టమస్ చీరెలు వెయ్యి కోట్లు ఎగ్గొట్టి, రుణమాఫీకి మలిపిండన్నారు. కేసీఆర్ ఇచ్చే న్యూట్రీషన్ కిట్లు, కేసీఆర్ కిట్లు బంద్ పెట్టిండని.. అందులో రెండు వేల కోట్లు.. పిల్లల ఫీజు రియింబర్స్ మెంట్ కూడా ఎగ్గొట్టిండు. రూ.2500 కోట్లు రుణమాఫీల కలిపిండని విమర్శించారు. ఇట్ల కోతలు కోసిండు రుణమాఫీలో కలిపిండంటూ హరీశ్‌రావు మండిపడ్డారు.

# తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన



మొదటిపేజీ తరువాయి..

మాజీ మంత్రి కేటీఆర్ రైతుల సంక్షేమంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 శాతం రైతులకు రుణమాఫీ ఇంకా జరగలేదని తెలిపారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. మా హయాంలో 73 వేల కోట్ల రూపాయలను 12



సార్లు రైతుల ఖాతాలకు రైతుబంధు పథకానికి అందించామన్నారు. ఇది రైతుల సంక్షేమానికి మా ప్రభుత్వం చేసిన కృషి అని తెలిపారు. కానీ ప్రస్తుతం రైతులకు ఈ ప్రభుత్వం ఒక్కొక్కరికి 17,500 రూపాయలు బాకీ ఉందని, ఈ మొత్తాన్ని త్వరలోనే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆయన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడి కంది రైతుల ధాన్యం కొనుగోలు చేయలేకపోవడం, బాధాకరమని ఆయన అన్నారు. ఏ ఒక్క గ్రామంలోనైనా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగితే, తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి రాజకీయాలపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు.

ఈ నేపథ్యంలో ఎక్కడ రైతులకు, పార్టీ కార్యకర్తలకు నష్టం కలిగినా మేము రక్షణగా ఉంటామని కేటీఆర్ అన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం కేవలం కమిషన్ల కోసమే అని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. కోస్గి మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ రైతు మహాధర్నాలో కూడా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నియోజకవర్గ ప్రజలు ఉప ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రేవంత్ రెడ్డిని ఉప ఎన్నికకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డికి 50,000 ఓట్ల మెజారిటీ తక్కువగా వచ్చినా, తాను రాజకీయ సన్యాసం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ చెప్పారు. కొడంగల్ ప్రజలు రేవంత్ రెడ్డిని ఎప్పుడు బొంద పెడదామా అని ఎదురుచూస్తున్నారని, ఆయనపై ప్రజల ఆగ్రహం అంతగా పెరిగిందని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి వ్యక్తిత్వం గురించి మాట్లాడుతూ, 'రేషం లేని వ్యక్తి కాబట్టి, ఆయన తుడిచేసుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. రాష్టాన్ని 'దుర్యోధనుడు'గా అభివర్ణిస్తూ, కొడంగల్‌లో కురుక్షేత్ర యుద్ధం జరుగుతున్నట్లు చెప్పారు. రేవంత్ రెడ్డి 14 నెలల పాలనలో ఎనుముల అన్నదమ్ములు, అల్లుడు, అదానీ కోసం మాత్రమే పని చేస్తున్నారని ఆరోపించారు. లగచర్ల పచ్చని పంట భూములపై పలువురు చేసిన వ్యాఖ్యలపై 40 మంది రైతులను జైలుకు పంపడం వంటి అంశాలను ప్రస్తావించారు. కొడంగల్ రేవంత్ అయ్య, తాత జాగీరు కాదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఆలయ అర్చకులపై దాడులు చేయడం మంచి పద్ధతి కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటీఆర్ అన్నారు. సోమవారం ఉదయం అర్చకుడు రంగరాజన్‌ను కేటీఆర్ కలిసి పరామర్శించారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా చిలుకూరు బాలాజీ ఆలయంలో రంగరాజన్ కుటుంబం సేవ చేస్తోందన్నారు. రంగరాజన్ పై దాడిని ఖండిస్తున్నామని.. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వానంగా మారాయన్నారు. ఈ దాడికి పాల్పడ్డ వాళ్ళు ఏ ముసుగులో ఉన్నా.. ఏ జెండా పట్టుకున్నా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చూసుకోవాలన్నారు. అవసరమైతే చిలుకూరి బాలాజీ టెంపుల్ వద్ద భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. రంగరాజన్‌ను అవమానించడం అంటే దేవుని అవమానించడమే అని అన్నారు. రంగరాజన్ కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని కేటీఆర్ హామీ ఇచ్చారు. మరోవైపు రంగరాజన్‌పై దాడి ఘటనలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. రంగరాజన్‌పై దాడి ఘటనలో 17 మంది ఆచూకీని గుర్తించారు పోలీసులు. మొత్తం దాడి చేసిన వ్యక్తులు 22 మంది కాగా.. వారిలో 17 మందిని పోలీసులు కనుగొన్నారు. తెలంగాణకు చెందిన ఏడుగురు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పదిమందిని గుర్తించారు. ఈ ఘటనలో వీర రాఘవ రెడ్డిని ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఇతడిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్న పోలీసులు రిమాండ్‌కు తరలించినట్లు తెలుస్తోంది. అలాగే వీర రాఘవరెడ్డి అనుచరులు ఐదు మందిని సోమవారం మొయినాబాద్ పోలీసులు.. అరెస్ట్ చేశారు. అలాగే పరారీలో ఉన్న వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.


## హిందూజ హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com. కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, అన్నా సలాయ్, సైదాపేట్, చెన్నై-600015, మరియు బ్రాంచి అడ్రస్: 51/12-12-ఇ3, 2వ అంతస్తు, తిలక్ నగర్, రెవెన్యూ కాలనీ, వార్డ్ నం. 51, విద్యుత్ భవన్ ఎదురుగా, ఆంధ్రాబ్యాంక్ పైన, కర్నూలు-518002.

### డిమాండ్ నోటీస్

క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తిని HHFLకు తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం(లు) పొందారు. మీరు వాటిని తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయ్యారు, మీ రుణం/లు నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ అండ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) ప్రకారం బకాయిల రికవరీ కోసం చివరిగా తెలిసిన చిరునామాలకు డిమాండ్ నోటీసు జారీ చేయబడింది, అయితే అవి అన్ సర్వ్‌డ్‌గా తిరిగి వచ్చాయి. అందువల్ల దీని కంటెంట్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002లోని నియమం 3(1)తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా దీనితో ప్రచురించబడుతోంది.

సెక్షన్ 13(2) కింద పంపిన రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారు, సెక్యూరిటీలు, బకాయిలు, డిమాండ్ నోటీసు మరియు దాని కింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి:

| క్ర. సం. | రుణగ్రీత/ సహ రుణగ్రహీత / గ్యారంటర్ / LAN No. | డిమాండ్ నోటీస్ తేదీ & అమౌంట్ |
|---|---|---|
| 1 | 1. శ్రీ మల్లెల శాంసన్, 2. శ్రీమతి మల్లెల బాగమ్మ, ఇద్దరి నివాసం: డి.నెం. 1-123, రామాలయం దేవాలయం దగ్గర, చీర్ల దిన్ని, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా, A.P - 523230. Ref: Application Nos. AP-ONG-ONGL-A000000344. | 02-01-2025, as on 23-12-2024, రూ. 8,34,750/-. NPA Date: 05-12-2024. |
| | ఇంటరెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించిన వివరణ - "ప్రకాశం జిల్లా, ఒంగోలు R.D, కనిగిరి S.D, కనిగిరి మండలం, బల్లిపల్లి గ్రామ పంచాయితీ ప్రాంతం, ఉస్తుంవారిపల్లి మజరా, బల్లిపల్లి గ్రామం గ్రామకంతం S.నెం. 56, ఆస్తి సరిహద్దులు :- తూర్పు: రోడ్డు దక్షిణం: దొడ్డ ఆడము సైట్, పడమర: రోడ్డు, ఉత్తరం: మల్లెల మత్తయ్య ఇల్లు 231 చదరపు గజాల విస్తీర్ణంలో లేదా 192.96 చదరపు మీటర్ల స్థలంలో అన్ని పాసేజ్ మరియు సౌలభ్యం కలిగి ఉన్నారు. | |
| 2 | 1. శ్రీ మార్పూడి నాగరాజు, S/o. బాల కోటయ్య. 2. శ్రీమతి మార్పూడి భూలక్ష్మి, ఇద్దరూ నివాసం: D. No.2-7, సంతనూతలపాడు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా, A.P - 523225 [illegible] | 02-01-2025,as on 23-12-2024, రూ. 5,27,698/- [illegible] |
| 3–14 | [illegible] | [illegible] |
| | నిర్మించిన RCC భవనం పాత డోర్ సంఖ్య 5-92, కొత్త డోర్ సంఖ్య 2-35 సరిహద్దులుగా: సరిహద్దులు:- తూర్పు: వీధి పశ్చిమం: I. లక్ష్మీపతి భూమి ఉత్తరం: I. లక్ష్మీపతి భూమి దక్షిణం: గోవిందయ్య ఇల్లు. తూర్పు - పడమర 31 అడుగులు లేదా 9.45 మీటర్లు ఉత్తరం - దక్షిణం 31 అడుగులు లేదా 9.45 మీటర్లు. 961 చదరపు అడుగులులేదా 106.77 చదరపు గజాల ఖాళీ స్థలం నిర్మించిన RCC భవనం తూర్పు - పడమర 8.07 మీటర్లు, ఉత్తరం - దక్షిణం 19 ½ అడుగులు లేదా 5.94 మీటర్లు కొలతలు 516.25 చదరపు అడుగులు మరియు ఆ భవనం తలుపులు మరియు తలుపు ఫ్రేములు, వెంటిలేషన్లు, అలారాలు, ఫ్లోర్, పైకప్పు, నీటి సౌకర్యం మరియు దానిపై అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగులు. | |
| 15 | 1. శ్రీ బి. విక్రమ్, 2. శ్రీ బండికె చిన్న వెంకటాచలం, 3. శ్రీమతి. గోట్ల రేఖ ఇద్దరి నివాసం: R/o. 24-4, కొండపేట, డోన్, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518222 Ref: Application Nos. AP-KUR-KURL-A000000324. | 13-01-2025,as on 23-12-2024, రూ. 7,90,142/-. NPA Date: 05-12-2024. |
| 15–26 | [illegible] | [illegible] |
| 27 | 1. శ్రీ పామంజి మధుసూదన్ S/O పి. మార్కండేయ, 2. శ్రీమతి పామంజి మార్కండేయ S/O పి. మస్తానయ్య ఇద్దరి నివాసం: R/o. 1-2-208, వార్డ్ నం: 6 కొల్లమిట్ట, సూళ్ళురుపేట, నెల్లూరు జిల్లా, పిన్-524121 Ref: Application Nos. AP-NLR-NLOR-A000000176" | 20-01-2025, as on 23-12-2024, రూ. 15,53,440/-. NPA Date: 05-12-2024. |
| | ఇంటరెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించిన వివరణ - : "నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, సూళ్లూరుపేట సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, సూళ్లూరుపేట రెవెన్యూ మండలం, సూళ్లూరుపేట గ్రామపంచాయతీ, సూళ్లూరుపేట మునిసిపాలిటీ సూళ్లూరుపేట మజారా, యర్రబాలెం అలియాస్ కొల్లమిట్ట గ్రామం, పాత డోర్ నెం: 6-267/3, కొత్త డోర్ నెం: 1-2-108, Asst నెం: 1152001280, SY.నెం: 75-1, AC.7.30 సెంట్లు లేదా 2.956 హెక్టార్ల భూమి, దానిలో ఖాళీ స్థలం కొలత సరిహద్దులు:- తూర్పు: 12 వెడల్పు పాసేజ్ సైట్ వెస్ట్: కార్యనిర్వాహకుడు (దేవతి యుగంధర్ రెడ్డి) ఖాళీ స్థలం ఉత్తరం: 9 అడుగులు, వెడల్పు పాసేజ్ సైట్ దక్షిణం: కొల్లా బాలయ్య కాంపౌండ్ వాల్ కొలతలు:- తూర్పు వైపు - ఉత్తరం దక్షిణం - 39 ¼ FT, లేదా 11.963 MTS దక్షిణం వైపు -తూర్పు పడమర - 18 ½ FT, లేదా 5.638MTS పశ్చిమ వైపు - ఉత్తర దక్షిణం- 39 ¼ FT, లేదా 11.963MTS ఉత్తరం వైపు - తూర్పు పడమర - 18 ½ FT, లేదా 5.638 MTS ఈ సరిహద్దులలో 726.125 చదరపు అడుగులు, లేదా 80.68 చదరపు గజాలు, లేదా 67.448 చదరపు మెట్రిక్ మీటర్లు, లేదా 10 అంకనామాలు 6.125 చదరపు అడుగులు ఖాళీ స్థలం మరియు దానికి సంబంధించిన అన్ని సౌలభ్య హక్కులతో సహా" | |

పైన పేర్కొన్న రుణగ్రహీతలు U/s. 13 (2) నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది. లేకుంటే సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 U/s. 13 (2) కింద అందించబడిన అధికారాల ప్రకారం పైన పేర్కొన్న తేదీ నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేదీ: 11.02.2025, ప్రదేశం: కర్నూలు | సం/- అధీకృత అధికారి, హిందూజ హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

## కరాటే పోటీల్లో కోదాడ కొపాఖాన్ క్లబ్ విద్యార్థుల ప్రతిభ




**కోదాడ ఫిబ్రవరి 10 (సాక్ష్యం)** వరంగల్ జిల్లా నర్సంపేట లో జరిగిన తొమ్మిదవ జాతీయ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో కోదాడలోని శ్రీమన్నారాయణ కాలనీకి చెందిన కోపో ఖాన్ కరాటే క్లబ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి బంగారు పథకాలు సాధించినట్లు కోచ్ మాధవి లత సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. విజేతలకు టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ రచ్చ శ్రీని బాబు బహుమతులు అందజేశారు అని తెలిపారు. కాగా విజేతల్లో అండర్ సెవెన్ లో తుహీన గోల్డ్ మెడల్, అండర్ 8లో శాన్విత గోల్డ్ మెడల్, అండర్ 10 లో ఆరాధ్య గోల్డ్ మెడల్ అండర్ 13 లో తెర్థ గోల్డ్ మెడల్ బాలుర విభాగంలో అండర్ 9లో నాగరుద్ధ గోల్డ్ మెడల్ అండర్ 6 లో మీరా సిల్వర్ మెడల్, అండర్ 9 లో శ్రీ యాన్ సిల్వర్ మెడల్ అండర్ 15 లో సింధ సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నట్లు ఆమె తెలిపారు సందర్భంగా కోదాడ కోపోఖాన్ కరాటే క్లబ్ విద్యార్థులు జాతీయస్థాయిలో పథకాలు సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ విజేతలతో పాటు కోచ్ మాధవి లతను అభినందించారు.

## ఏసీబీకి చిక్కిన పంచాయతీరాజ్ ఏఈ



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్ ):** కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ నుంచి ఇంటి నిర్మాణ అనుమతులకు క్లియరెన్స్ ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేసిన పంచాయతీరాజ్ శాఖ ఏఈ రమేష్ ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. వరంగల్ జిల్లా సంగెం మండలం కుంటపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన భార్య పేరు ఇంటి నిర్మాణానికి కుడాలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తు ప్రక్రియను పూర్తిచేసేందుకు పంచాయతీరాజ్ ఏఈ రమేష్ తన దగ్గర ఉండే మధ్యవర్తి గుగులోతు సారయ్య ద్వారా రూ. 10వేలు డిమాండ్ చేశారు. సారయ్యతో ఒప్పందం కుదుర్చుకున్న బాధితుడు అనంతరం ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.ఈ మేరకు సోమవారం హన్మకొండలోని డీమార్ట్ వెనుకాల ఓ ప్రాంతంలో బాధితుడి నుంచి రూ.10 వేల నగదు స్వీకరిస్తుండగా సారయ్యను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అలాగే సంఘటనా స్థలంలో ఏఈ, ఆయన ద్విచక్రవాహనం ఉండటం, ఇతర వివరాలు, సమాచారం సరిపోలడంతో ఏఈ రమేష్ పై ఏసీబీ అధికారులు కేసునమోదు చేశారు. లంచం డిమాండ్ చేసిన ఏఈ రమేష్ ను 2-1 లంచం తీసుకుంటుంగా చిక్కిన గుగులోతు సారయ్యను ఏ2- గా పేర్కొంటూ కేసు నమోదు చేశారు. భద్రతా చర్యల రీత్య బాధితుడి వివరాలను వెల్లడించడం లేదని ఏసీబీ డీఎస్పీ సాంబయ్య పేర్కొన్నారు.

## రాంపూర్ రైతు వేదికలో పత్తాలేని ఏఈఓ




**కోటగిరి, ఫిబ్రవరి 10, సాక్ష్యం:** కోటగిరి మండలం లోని రాంపూర్ గ్రామంలో వ్యవసాయ శాఖకు సంబంధించిన ఏఈవోలు ట్రాన్స్ఫర్లు అయినప్పటినుండి ఇప్పటివరకు రైతు వేదికలో అడుగుపెట్టలేదని రాంపూర్ గ్రామస్తులు, తాటికొండ సురేష్ గౌడ్, సోమవారం తెలిపారు ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న రైతులు మాట్లాడుతూ వ్యవసాయానికి సంబంధించిన క్షేత్రస్థాయిలో సమాచారాన్ని అందించవలసిన ఏఈఓ ఫోను లేపడం లేదు అసలు గ్రామాలకు కూడా రావడం లేదని వారన్నారు కోటగిరి లోనే ఉండి వెళ్ళిపోతున్నారని కూడా అన్నారు తెలంగాణ ప్రభుత్వం చిన్న కార్య సహకార రైతులకు పలు తెగుళ్ల గురించి క్షేత్ర సాయిలు పంట పొలాలను సందర్శించి వారికి తగిన సూచనలు అందించాలని ప్రభుత్వం నియమిస్తే వీరు అసలు రైతు వేదికలోకి రాకుండా పట్టా లేకుండా పోయారు గతంలో మేడమ్ ఉన్నప్పుడు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉండేదని ఈ నా చిన్నప్పటినుండి ఇప్పటివరకు రైతు వేదికలోనే అడుగుపెట్టలేదన్నారు ఇప్పటికైనా స్పందించిఓ గ్రామస్తులందరూ కలిసి రోజంతం రైతు వైద్య కాలనీ ఉండి గ్రామస్తులకు తగిన సలహాలు సూచనలు అందించాలన్నారు లేకపోతే కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామన్నారు.

## కిసాన్ పరివార్ సంస్థ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమానికి బియ్యం పంపిణీ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 సాక్ష్యం న్యూస్:** శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 286వ జయంతి ఉత్సవాలు సందర్భంగా బొట్టు మీద తండా, శ్రీ రాజ్య తండా, వావిలాల పరిధిలో వీరన్నకి బియ్యం అందించడం జరిగింది.కిసాన్ పరివార్ సంస్థ అధినేత భూపాల్ నాయక్ అదేవిధంగా సీఈవో డాక్టర్ వివేక్ ఆదేశాలు మేరకు బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ పంపిణీ కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సంఘం ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్, కిసాన్ పరివార్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ హరిబాబు, కిసాన్ పరివార్ సిరోల్ మండల కోఆర్డినేటర్ విష్ణు నాయక్ తదితరులు పాల్గొన్నారు




# ఇందిరమ్మ మోడల్ గృహన్ని నాణ్యతతో నిర్మించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యంన్యూస్) :** ఇందిరమ్మ మోడల్ గృహన్ని నిబంధనల మేరకు నాణ్యతతో పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌజ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ మోడల్ గృహం ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు సెట్ బ్యాక్ ఎంత పెట్టారు మెటీరియల్ ఏమి వాడుతున్నారు. క్యూరింగ్ ఏవిధంగా చేస్తున్నారు, ఏ బ్రిక్స్ వాడుతున్నారనే వివరాలను హౌసింగ్ అధికారి రాజేందర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి ఉపయోగపడే సిమెంట్ ఇటుకల తయారీని మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అందించే నిధులతో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఏ విదంగా ఉంటుందో మోడల్ హౌస్ ఉండేలా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ హాస్టల్, సాంఘిక సంక్షేమ హాస్టల్, దేవాదుల క్వార్టర్స్ నిరుపయోగంగా ఉండడంతో వాటిని అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.

**కేజీబీవీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు**

కేజీబీవీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు



హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం పరిధిలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, పాఠశాల మైదానం, వంటగది, స్టోర్ రూమ్, మెడికల్ రూమ్, పాఠశాల మైదానంను కలెక్టర్ పరిశీలించారు. వాటి గురిం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.వివిధతరగతుల విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. పాఠశాలలో ఉన్న సదుపాయాలు, సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

పదో తరగతి విద్యార్థినులతో సిలబస్ పూర్తయిం దా, ఎలా చదువుతున్నారని కలెక్టర్ అడిగారు. కలెక్టర్ విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

## మానుకోట మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం..!






- * కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలవకుండా కుట్రలో భాగ
- * బాధ్యులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి..
- * మానుకోట బిజెపి అర్బన్ ఉపాధ్యక్షులు చుక్కల నరేష్ డిమాండ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 సాక్ష్యం న్యూస్:** కేంద్ర ప్రభుత్వం వీధి చిరు వ్యాపారుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం ప్రధానమంత్రి స్వనిది పథకం లబ్ధి పొందిన లబ్ధిదారులకు ప్రధాని నరేంద్ర మోడీ నుంచి వచ్చిన సందేశం తో కూడిన లెటర్ కార్డులను , ఐడి కార్డులను సంవత్సరాలు గడుస్తున్న లబ్ధిదారులకు పం పిణీ చేయకుండా మున్సిపాలిటీ కార్యాలయంలో చెత్త చెదారంలో పడి వేసినట్టుగా పడి వేసిన మున్సిపాలిటీ, మెప్మా అధికారులు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తెలియవద్దని ఒక కుట్రలో భాగమే తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందిస్తూ బాధ్యులపై తగిన చర్యలు తీసుకొని మున్సిపల్ కమిషనర్ సస్పెండ్ చేయవలసిందిగా డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్సీ నామినేషన్‌కు తరలిన నేతలు



**ఆర్మూర్, సాక్ష్యం, ఫిబ్రవరి 10 :** మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్య సంస్థల అధినేత డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి నామినేషన్ కు అర్మూర్ నేతలతో పాటు జిల్లా నేతలు సోమవారం తరలి వెళ్లారు. ఆయనకు పెద్ద మొత్తంలో మద్దతు ఇవ్వడానికి నిజామాబాద్ జిల్లా నుండి పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, బోధన్ శాసన సభ్యుడు ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి నాయకత్వంలో జిల్లా నేతలు తరలి వెళ్లారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహీర్ బిన్ హందన్, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, నిజామాబాద్ గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజా రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద మొత్తం లో పాల్గొని నామినేషన్ ర్యాలీకి తరలి వెళ్లారు. రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కలిసి నియోజకవర్గ సమస్యలను విన్నవించి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు వినయ్ రెడ్డి తెలిపారు.

## అడిషనల్ కలెక్టర్‌పై ఫిర్యాదు...

**నిజామాబాద్, సాక్ష్యం, ఫిబ్రవరి 10 :** నిజామాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత్ పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ఎమ్మెల్సీ ఎన్నికల అధికారి, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతికి ఫిర్యాదు చేశారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి దేవతి శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ.. తాను ఈనెల 6న కరీంనగర్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశానని తెలిపారు. ఇందులో తన ఓటరు నమోదుకు సంబంధించిన కాపీ, సర్టిఫైడ్ కాపీ సమర్పించలేదని కరీంనగర్ ఎన్నికల అధికారి కార్యాలయం తనకు మెమో జారీ చేసిందన్నారు. ఎన్నికల అధికారులు అడిగిన వివరాలను ఇవ్వాలని నిజామాబాద్ అడిషనల్ కలెక్టర్ అంకిత్ ను కలిశానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తనను అవమానపరిచారని తెలిపారు. దీంతో తాను ఎమ్మెల్సీ ఎన్నికల అధికారి పమేలా సత్పతికి ఫిర్యాదు చేశానని పేర్కొన్నారు. దళితు



డినైన తనను అవమానపరిచే విధంగా వ్యవహరించిన సదరు అధికారిపై చర్య తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

## విద్యుత్ తీగలు అమర్చవద్దు - విషాధ ఛాయలు మిగల్చ వద్దు




దుగ్గొండి సీఐ సాయి రమణ

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్ ) :** రైతులు పంట రక్షణ కోసం విద్యుత్ తీగలు అమర్చవద్దు కుటుంబాల్లో విషాద ఛాయలు మిగిల్చవద్దు అని వరంగల్ జిల్లా దుగ్గొండి సీఐ సాయి రమణ అన్నారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ అటవీ పరిసర ప్రాంతాల రైతులు తమ పొలాల చుట్టూ అటవి జంతువులు,అడవి పందుల నుండి పంటలను కాపాడుకోవడానికి రక్షణ గా విద్యుత్ తీగలను అమర్చుతున్నట్లు తెలిసిందన్నారు.పంట చుట్టూ విద్యుత్ తీగలను ఏర్పాట్లు చేయడం వల్ల వాటిని కనిపెట్టలేక మనుషుల ప్రాణాలకు ప్రమాదాలను కొని తెచ్చినట్లేనన్నారు. తోటి రైతులకు గ్రామ ప్రజలకు ప్రమాదకరంగా మారే అవకాశం ఉందన్నారు. అంతేగాక వన్యప్రాణులను విద్యుత్ తీగలతో చంపిన శిక్షార్హులవుతారని హెచ్చరించారు. ఇలా విద్యుత్ తీగలు అమర్చిన రైతులకు చట్టరిత చర్యలతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని తెలిపారు. చట్ట ప్రకారం కరెంట్ పెడితే బీఎన్ ఎస్ సెక్షన్ 105 ప్రకారం 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, ఎలక్ట్రిసిటీ యాక్ట్ సెక్షన్ 135 ప్రకారం 3 సంవత్సరాలు జైలు శిక్ష అలాగే వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ ప్రకారం 3 సంవత్సరాలు జైలు శిక్ష విధించబడుతుందని తెలిపారు. పంటను కాపాడుకోవడానికి ప్రమాదం లేని మార్గాలు ఎంచుకోవాలని సూచించారు. సంబంధిత గ్రామాలలో ఎవరైనా అడవి జంతువులు పందుల వేట కోసం లేదా పంట రక్షణ నెపంతో చేను చుట్టు విద్యుత్ పెట్టినట్టు సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కానీ లేదా 100కు డయల్ చేసి సమాచారాన్ని అందించాలని కోరారు.

## బంజారా ఉద్యోగుల సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 10 (సాక్ష్యం న్యూస్)** బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కమిటి ఆద్వర్యంలో తయారు చేయబడిన బంజారా ఉద్యోగుల సంఘం డైరీ క్యాలెండర్ ను సోమవారం నల్గొండ జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ శరత్ చంద్ర పవార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా సంస్కృతి, సంప్రాదయాలు ప్రతిభించేలా వాటిని రూపొందించారని చెప్పారు.డైరీ, క్యాలెండర్ కేవలం బంజరాలకే కాకుండా అన్ని వర్గాలకు ఉపయోగపడేలా తయారు చేశారని చెప్పారు.కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోథ్ దశరథ్ నాయక్, మాత్ర నాయక్,శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దిశ కమిటీ సభ్యులు ప్రకాష్ రాథోడ్ జన్మదిన వేడుక

**సాక్ష్యం న్యూస్..** నారాయణఖేడ్ నియోజికవర్గం ఖేడ్ మున్సిపల్ లోని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ స్వగృహంలో జిల్లా దిశ కమిటీ సభ్యులు ప్రకాష్ రాథోడ్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఇందులో భాగంగా నారాయణఖేడ్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, నారాయణఖేడ్ నియోజికవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రు నాయక్,మాజీ ఎంపీటీసీ మారుతీ నాయక్, మాజీ సర్పంచ్ నెహ్రు నాయక్, నారాయణ రెడ్డి, బక్షిరాం,సురేష్ నాయక్, సర్దార్ నాయక్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## త్రిపుర గవర్నర్‌కు సన్మానం



**ఆర్మూర్, సాక్ష్యం, ఫిబ్రవరి 10 :** త్రిపుర రాష్ట్ర గౌరవ గవర్నర్ ఇంద్రసెన్ రెడ్డిని ఆర్మూర్ జిజి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, లయన్ నివేదన్ గుజరాతి ఆధ్వర్యంలో సన్మానించారు. సోమవారం ఆయన అర్మూర్ పట్టణానికి వచ్చిన సందర్భంగా క్షత్రియ పట్కరి సంస్కృతి కి చెందిన తలకు టోపీ, శాలువా, మె మోంటోలతో ఘనంగా సన్మానించి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రోటరీ ఆదర్శ్ మాజీ అధ్యక్షుడు డిజె దయానంద్, ఆల్జాపూర్ రాజేశ్వర్, సీనియర్ సిటిజన్ అధ్య క్షుడు నారాయణ్ వర్మ, డీజే కాశినాథ్, డీజే సునీల్, దుర్గా ప్రసాద్, బొచ్కర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## గుత్ప ఆలయంలో పూజలు చేసిన త్రిపుర గవర్నర్



**ఆర్మూర్, సాక్ష్యం, ఫిబ్రవరి 10 :** నిజామాబాద్ జిల్లా అర్మూర్ నియోజకవర్గ పరిధిలోని మాక్లూర్ మండలం గుత్ప అపురూప ఆలయాన్ని త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డిలు గవర్నర్ కు స్వాగతం పలికారు. అక్కడినుంచి బయలుదేరి ఆర్మూర్ లోని సిద్దలగుట్టను గవర్నర్ సందర్శించి పూజలు నిర్వహించారు. గవర్నర్ పర్యటన సందర్భంగా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, సీనియర్ నాయకులు లోక భూపతిరెడ్డి, పుప్పాల శివరాజ్, కోటపాటి నరసింహనాయుడు, అమృతలత, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాణాపురం రాజు జన్మదిన వేడుకలు

**నారాయణఖేడ్, సాక్ష్యంన్యూస్:** నారాయణఖేడ్ పట్టణంలోని ఎ మ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి నివాసంలో పిఎస్ఆర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజు జన్మదిన వేడుకలు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి. ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భోజి రెడ్డి, పండరి రెడ్డి, ఈశ్వరప్ప, వెంకట్ నాయక్, మాజీ సర్పంచ్ సిద్ద రెడ్డి, మాజీ ఎంపీటీసీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, కృష్ణ రెడ్డి, సర్దార్ నాయక్, కిషన్ నాయక్, శ్రీను నాయక్, రాజు యాదవ్, జైపాల్ నాయక్, అశోక్, శ్రీకాంత్, మీరు నాయక్, నర్సింలు, వెంకట్, తుకారాం, రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వేడి వాతావరణంలో చెక్కుచెదరకుండా

ప్రైమర్: గాల్లోని తేమ వల్ల చర్మరంధ్రాలు అవసరానికి మించి పనిచేస్తూ స్వేదాన్నీ, చర్మపు సహజనూనె... సీబమ్‌ను స్రవిస్తూ ఉంటాయి. దాంతో వేసవి మేకప్‌తో ముఖం జడ్డుగా మారిపోతుంది. ఇలా జరగకుండా ఉండాలంటే, ముఖానికి ప్రైమర్ పూసుకోవాలి. మరీ ముఖ్యంగా ముక్కు, నుదురు, చుబుకాలకు ప్రైమర్ అప్లై చేసుకోవాలి.పౌడర్: మేకప్ చెక్కుచెదరకుండా ఉండాలంటే చివర్లో పౌడర్‌తో సెట్ చేసుకోవాలి. ఫౌండేషన్ లేదా కన్‌సీలర్ పూసుకున్న తర్వాత, ముఖం మీద ముడతలు పడే వీలున్న ప్రదేశాల్లో తప్పనిసరిగా లూజ్ పౌడర్ ఉపయోగించాలి. బేకింగ్ అనే ఈ ప్రక్రియ వల్ల బేస్ మేకప్ ముఖానికి అంటుకుపోయి, ఎక్కువ కాలం చెదిరిపోకుండా నిలుస్తుంది.ఫౌండేషన్: వేడికి మేకప్ కరిగిపోకుండా ఉండాలంటే, తేలికపాటి ఫౌండేషన్‌ను ఎంచుకోవాలి. ఫేస్ టింట్ కూడా వాడుకోవచ్చు. లైట్‌వెయిట్ ఆకృతి కలిగి ఉండే ఫౌండేషన్ ఎంచుకున్నా, ఫేస్ టింట్‌ను ఎంచుకున్నా వీలైనంత పరిమితంగానే వాడుకోవాలి.మస్కారా: ఈ కాలంలో వాటర్‌ప్రూఫ్ మస్కారా వాడుకోవాలి. అలాగే కనురెప్పల కోసం సింగిల్ మెటాలిక్ ఐషాడోలనే ఎంచుకోవాలి. ఎండలో, ఉక్కపోతలో ఎక్కువ సమ యం గడపవలసిన సందర్భాల్లో కారిపోకుండా ఉండే వాటర్‌ప్రూఫ్ ఉత్పత్తులనే ఎంచుకోవాలి.లిప్ టింట్: టింట్ వల్ల పెదవులు సహజసిద్ధ మెరుపును సంతరించుకుంటాయి. టింట్ లేకపోతే, పౌడర్ బ్లష్, లిప్ బామ్‌లను సమపాళ్లలో కలుపుకుని లిప్ టింట్‌గా వాడుకోవచ్చు. బ్లష్ లేకపోతే దానికి బదులుగా లిప్ లైనర్ లేదా క్రీమీ లిప్‌స్టిక్‌ను కూడా వాడుకోవచ్చు.





# ఈ వస్తువులతో మీ మోచేతుల నలుపు మాయం..

**మీ మోచేతులు నల్లగా, ములికిగా ఉన్నాయా? ఈ వస్తువులతో మీ మోచేతులు శుభ్రం చేస్తే శుభ్రంగా, మృదువుగా మారుతాయి. ఆ వస్తువులేంటో ఇప్పుడు తెలుసుకుందాం..**

ఈ వస్తువులతో మీ మోచేతుల నలుపు మాయం.. మురికిగా ఉన్న మోచేతులు మీ అందాన్ని పాడు చేయడమే కాకుండా కొన్నిసార్లు మీ ఆత్మవిశ్వాసాన్ని కూడా తగ్గిస్తాయి. మోచేతులలో మురికి, మెలనిన్ పేరుకుపోయి అవి నల్లగా మారుతాయి. కాబట్టి, మోచేతులను క్రమం తప్పకుండా శుభ్రం చేసుకోవడం ముఖ్యం. కొన్ని ఇంటి నివారణలు, సరైన జాగ్రత్తలతో, మీరు మీ మోచేతులను శుభ్రంగా, మృదువుగా మెరిసేలా చేసుకోవచ్చు. అవెంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**1. నిమ్మకాయ, తేనె**

నిమ్మకాయ ఒక సహజ బ్లీచింగ్ ఏజెంట్. అయితే తేనె చర్మాన్ని తేమ చేస్తుంది. ఒక నిమ్మకాయను కోసి, దానికి కొన్ని చుక్కల తేనె కలపండి. దీన్ని మోచేతులపై అప్లై చేసి 15-20 నిమిషాలు అలాగే ఉంచండి. తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. మెరుగైన ఫలితాల కోసం వారానికి 3-4 సార్లు దీన్ని పునరావృతం చేయండి.

**2. బేకింగ్ సోడా, పాలు**

బేకింగ్ సోడా చనిపోయిన చర్మాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. పాలు సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేస్తాయి. ఒక చెంచా బేకింగ్ సోడాతో కొద్దిగా పాలు కలిపి మందపాటి పేస్ట్ తయారు చేయండి. దీన్ని మోచేతులపై అప్లై చేసి 5 నిమిషాలు సున్నితంగా స్క్రబ్ చేయండి. తర్వాత నీటితో శుభ్రం చేసుకుని మాయిశ్చరైజర్ రాయండి. ఇలా వారానికి 2-3 సార్లు చేయండి.

**3. కొబ్బరి నూనె, చక్కెర**

కొబ్బరి నూనె చర్మాన్ని తేమ చేస్తుంది. చక్కెర చనిపోయిన చర్మాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. ఒక టీస్పూన్ కొబ్బరి నూనెలో 1 టీస్పూన్ చక్కెర కలపండి. దీన్ని మోచేతులపై 5 నిమిషాలు తేలికగా రుద్దండి. గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకుని కొబ్బరి నూనెతో తేలికగా మసాజ్ చేయండి.

**4. కలబంద జెల్**

కలబంద జెల్ యాంటీఆక్సిడెంట్, మాయిశ్చరైజింగ్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది చర్మాన్ని శుభ్రంగా, మృదువుగా చేస్తుంది. తాజా కలబంద జెల్ తీసి మోచేతులపై రాయండి. 20 నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడగాలి. ఇలా రోజూ చేయడం వల్ల మోచేతుల నలుపు పోతుంది.

**5. బంగాళాదుంప**

బంగాళాదుంపలో బ్లీచింగ్ లక్షణాలు ఉన్నాయి, ఇది చర్మాన్ని తెల్లగా చేయడంలో సహాయపడుతుంది. ఒక బంగాళాదుంపను కోసి, మోచేతులపై 10 నిమిషాలు రుద్దండి. దీని తర్వాత నీటితో శుభ్రం చేసుకుని మాయిశ్చరైజర్ రాయండి. ఇలా రోజూ చేస్తే, కొన్ని రోజుల్లోనే తేడా కనిపిస్తుంది.

**ముఖ్యమైన చిట్కాలు**

చర్మం పొడిబారకుండా ఉండటానికి ప్రతిరోజూ మీ మోచేతులను మాయిశ్చరైజ్ చేయండి. ఎండలో బయటకు వెళ్ళేటప్పుడు చీకటి పెరగకుండా సన్‌స్క్రీన్ రాయండి. కఠినమైన స్క్రబ్‌లను నివారించండి. ఎందుకంటే అవి చర్మాన్ని మరింత పొడిబారేలా చేస్తాయి. చర్మం లోపలి నుండి ఆరోగ్యంగా ఉండటానికి పుష్కలంగా నీరు తాగండి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.

# ఇంటి తోట పెంచాలంటే..!

చాలామంది ఇంటి పరిసరాల్లో చిన్నపాటి తోటను పెంచుకోవాలని అనుకుంటారు. పూలు, కూరగాయల మొక్కలతో కూడిన అందమైన తోటను సృష్టించడానికి నిపుణులు అందిస్తున్న సూచనలు ఇవే...మొక్కలు ఆరోగ్యంగా పెరగాలంటే ఎక్కువసేపు సూర్యకాంతి నిలుస్తూ ధారాళంగా గాలి వీచే ప్రదేశాన్ని ఎంపిక చేసుకోవాలి. ఇంటి వెనక, బాల్కనీ, మిద్దెలు తోట పెంపకానికి అనువుగా ఉంటాయి.తోట కోసం కేటాయించిన స్థలాన్ని దృష్టిలో ఉంచుకుని తోట విస్తరణలో భాగంగా పళ్ల మొక్కలు, ఔషధ మూలికలు పెంచవచ్చు.తోట పెంచడానికి అవసరమైన మట్టి, సేంద్రియ ఎరువులు, విత్తనాలు, నీళ్లు పిచికారీ చేసే డబ్బాలు, ఆవుపేడ, మట్టితో తయారు చేసిన కుండీలు, నీటి సదుపాయం తదితరాలను సమకూర్చుకోవాలి. వంటగది వ్యర్థాలు, పళ్ల తొక్కలు, ఎండిన ఆకులతో కంపోస్ట్ తయారు చేసుకోవచ్చు.మొక్కలు పెరుగుతున్నప్పుడు ప్రాథమిక సంరక్షణ అత్యవసరం. అదనంగా పెరిగిన కొమ్మలను కత్తిరించాలి. ఎండిన ఆకులను ఎప్పటికప్పుడు తీసివేయాలి. తెగుళ్లు సోకకుండా రసాయనాలకు బదులు వేపనూనెని నీళ్లలో కలిపి పిచికారీ చేయాలి.మొక్కలకు రోజూ కనీసం నాలుగు గంటలు ఎండ తగిలేలా చూసుకోవాలి. అంత వేడి అవసరం లేని మొక్కలకు ఎండ తగలకుండా చుట్టూ పరదా కట్టాలి. మొక్క స్వభావాన్నిబట్టి నీరు పోయాలి.



# త్వక్ పుష్పం కవకంచేతి శాకం దశవిధం స్మృతమ్!

ఆహారంలో శాకాలది అంటే కూరగాయలది ప్రధాన భాగస్వామ్యం. కూరగాయలు మొత్తం పది రకాలున్నాయి. దుంపకూరలు, ఆకుకూరలు, చిగుర్లు, పండ్లు, కాయలు, కాడలు, మొలకలు, బెరళ్లు, పూలు, పుట్టగొడుగులు... ఇలా పది రకాలుగా ఉన్న శాకాల్ని మనం తరచూ వండుకుంటూ ఉండాలి. ధాన్యాన్ని నానబెట్టి ఉంచితే మొలకలొస్తాయి. మొలకెత్తిన ధాన్యం కూరగాయగా మారిపోయి, అదనపు పోషకాలిస్తుంది. వరిధాన్యం, పప్పుధాన్యం, కూరగాయలు, నెయ్యి, నూనె సుగంధ ద్రవ్యాలు కలబోసినదే నిజమైన భోజనం. మాంసాహారులు మాంస ద్రవ్యాలను వీటికి అదనంగా చేర్చుకోవచ్చు. చిక్కుడులాంటి గింజలు కూడా అదనపు రుచినిస్తాయి.పురుగు మందుల తాకిడి లేని కూరగాయలను ఎంచుకుని, జీర్ణశక్తిని అనుసరించి కూరగాయల్ని తగిన రీతుల్లో వండుకోవాలి. శరీరానికి సరిపడేవాటినే ఎంచుకోవాలి. ఎక్కువ పోషకాలుండి తక్కువ ధరకు తేలికగా దొరికేవాటిని తెచ్చుకోవడం మేలు. కూరగాయలనేవి ఆరోగ్యవంతులకే కాదు, అనారోగ్యంతో బాధపడేవారికీ, పిల్లలకూ అందరికీ ఉపయోగించేవిగా ఉండాలి. శరీరానికి ఎలాంటి ఇబ్బందీ కలిగించనిదే ఆరోగ్యదాయక శాకం.పైన చెప్పిన పది రకాల కూరగాయల్ని తరచూ మార్చి మార్చి తింటూ ఉండాలని ఆయుర్వేద గ్రంథాలు పేర్కొంటున్నాయి. ఒకే రకం కూరగాయని విడవకుండా తింటే అస్థిభేదక (ఎముకలు దెబ్బతినటం), నేత్రశక్తి నాశక (కంటి చూపు మందగించటం), రక్తశుక్రనాశక (రక్త కణాల్ని, పురుషుల్లో జీవకణాల్ని నశింపచేయటం), ప్రజ్ఞాక్షయం (మేధశక్తిని హరించడం), ఫాలిత్యకారక (జుట్టు నెరిసిపోవడం), స్మరణ శక్తి నాశక (జ్ఞాపకశక్తిని నశింప చేయడం) అని 'భావప్రకాశ' అనే ఆయుర్వేద గ్రంథం వివరించింది. కాబట్టి, ఒకే రకం కూరగాయలు కాకుండా ఒక రోజు దుంపకూర, ఒకరోజు ఆకుకూర, ఒకరోజు కాయగూర... ఇలా పది రకాల్నీ మార్చిమార్చి తినాలనేది సూచన. ఒక ఇంటి నిర్మాణానికి ఇసుక, సిమెంటు ఇటుక అన్నీ కావాలి. కేవలం ఇసుకతోనో ఇటుకతోనో నిర్మాణం సాగదు. ఆహారం అయినా అంతే! పది రకాల శాకాలలో ఏదో ఒకటి రోజూ అన్నంలో ఉండేలా ఆహార ప్రణాళిక ఉండాలి! కేరెట్, ముల్లంగి, కీరా, టమోటాలాంటి శాకాల్ని వండకపోయినా తేలికగానే అరుగుతాయి. తక్కిన కూరగాయల్ని సుపక్వంగా అంటే చక్కగా వండుకొని తినటమే మంచిది.శాకాహారుల భోజనం పేరుకే గానీ, అందులో శాకాల పాత్ర తక్కువగా ఉంటోంది. చింతపండు లేదా మసాలా గ్రేవీలు ఎక్కువగా, కూర తక్కువగా ఉండేలా వండుకుంటున్నారు. గరిటెడు సొరకాయ పులుసు కూరలో రెండో మూడో సొరకాయ ముక్కలుంటే, మిగతాదంతా పులుసు ఉంటోంది. ఆ రెండు ముక్కలతోనే శాకాహారం అంటే సరిపోదు. కూర ఎక్కువగా, అన్నం తక్కువగా తినగలిగేలా వండుకోవాలి. శాకములు 50 శాతం, పప్పు ధాన్యాలు 25 శాతం, అన్నం 25 శాతం ఉండేట్లు తింటే మధుమేహం, బీపీ సహా ఏ జబ్బులూ రాకుండా ఉంటాయి. కూర, పప్పు, పచ్చళ్లను అతిగా చింతపండు రసం కలిపి, లేదా అల్లం వెల్లుల్లి పేస్టు కలపివండటంవలనే మన ఆహారం శాకములు లేని శాకాహారంగా మారిపోతోంది.

# ప్రియమైన విజయం



ప్రియాంక ఇంగ్లే... నిన్నటివరకు ఈ పేరు పెద్దగా తెలియదు. కానీ మొట్టమొదటి ఖోఖో ప్రపంచ కప్ గెలిచిన జట్టు సారథిగా ఇప్పుడామె దేశమంతటికీ సుపరిచితురాలు. అనుభవం... నైపుణ్యం... పటిష్టమైన వ్యూహాలతో భారత మహిళా జట్టుకు అపురూప విజయాన్ని అందించిన ఆమె... ఈ స్థాయికి రావడానికి ఎన్నో సవాళ్లను అధిగమించింది. కుటుంబ ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయినా... అహర్నిశలూ శ్రమించి తన కలను నిజం చేసుకున్న 24 ఏళ్ల ప్రియాంక కథ ఇది.'ఎంతో గర్వంగా అనిపిస్తోంది'...

భారత మహిళల జట్టు మొట్టమొదటి ఖోఖో ప్రపంచ కప్ గెలిచిన తరువాత ప్రియాంక ఇంగ్లే ఉద్వేగంగా చెప్పిన మాటలివి. వాస్తవానికి దానికి మించిన ఆనందం ఆమెకు మరొకటి ఉంది. అదే ఖోఖోకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు రావడం... తనలాంటి గ్రామీణ క్రీడాకారులు ప్రతిభను నిరూపించుకోవడానికి అద్భుతమైన అంతర్జాతీయ వేదిక ఒకటి అవతరించడం. గత నెల ఢిల్లీలో జరిగిన ఈ మెగా టోర్నీలో పాతిక దేశాలు తలపడ్డాయి. ప్రియాంక నేతృత్వంలోని భారత జట్టు... మ్యాచ్ మ్యాచ్‌కూ పరిణతి కనబరుస్తూ... వరుస విజయాలతో దూసుకుపోయింది. ప్రపంచ కప్‌ను ముద్దాడింది. 'ఇంతకుముందు చాలామందికి ఈ ఆట గురించి తెలియదు. ఖోఖో అనగానే అదేదో పాఠశాల స్థాయి క్రీడగా భావించేవారు. ఇప్పుడు దీనికి మంచి వేదిక దొరికింది. ముఖ్యంగా మన ఆటకు ప్రపంచ స్థాయి గుర్తింపు దక్కింది. అందుకే నా దృష్టిలో ఇది ఒక చారిత్రక విజయం. ఇది గ్రామీణ క్రీడాకారుల్లో ఎనలేని స్ఫూర్తి నింపుతుంది' అంటూ తన సంతోషాన్ని పంచుకుంది ప్రియాంక.

**రైతు బిడ్డ...**

మహారాష్ట్రలోని కరువు ప్రాంతమైన బీడ్ జిల్లాకు చెందిన ప్రియాంక కుటుంబం... తరువాత పూణె శివారు దిఘికి వలస వెళ్లింది. ఆమె తల్లితండ్రులు హనుమంత్, సవిత చిన్నకారు రైతులు. సొంత ఊళ్లో సాగు లేకపోవడంతో దిఘికి వచ్చి చిన్న పనుల్లో చేరారు. వచ్చే ఆదాయం ఇంటి ఖర్చులకు సరిపోయేది కాదు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు. ఒకేఒక్క ఇరుకు గదిలో కుటుంబమంతా తల దాచుకునేది. కానీ ఇవేవీ ప్రియాంక ఆకాంక్షకు అవరోధం కాలేదు. తనకు ఇష్టమైన ఖోఖోలో అత్యున్నత స్థాయికి చేరాలని కలలు కన్నది. ఐదో తరగతిలోనే ఆట మొదలుపెట్టింది. క్రమంగా అదే తన లోకం అయింది. 'చిన్నప్పుడు స్కూల్లో ఆడుతుంటే చూశాను. అప్పటి నుంచీ ఖోఖో తప్ప ఇక నాకు ఏ ఆటా నచ్చలేదు. మొదట్లో మా స్కూలు జట్టుకు ఆడాలని తపించేదాన్ని. అక్కడ మెరుగ్గా రాణించాను. ఆటపై పట్టు దొరికింది. నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. అది నా ఆలోచనల్ని మార్చేసింది. జాతీయ స్థాయిలో ఆడాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. కష్టపడ్డాను. ఆ కల నిజమైంది. భారత జట్టుకు ఎంపికయ్యాను. నేడు ప్రపంచ కప్ గెలవడం నా జీవితంలోనే అత్యంత విలువైన, ప్రత్యేకమైన సందర్భం' అంటుంది ఆమె.

**చదువులోనూ ముందే...**

'శ్రీ సయాజీనాథ్ మహారాజ్ విద్యాలయ'లో ఐదో తరగతి చదువుతుంగా ఖోఖో మొదలుపెట్టిన ప్రియాంక... స్కూల్ జట్టులో చేరాలనుకుంది. కానీ అందుకు ఆమె తల్లితండ్రులు ఒప్పుకోలేదు. 'ఆటవల్ల నా చదువు దెబ్బతింటుందని అమ్మానాన్న భావించారు. మా బంధువుల్లో ఒకరు డాక్టర్. తనలా నన్ను కూడా ఎంబీబీఎస్ చదివించాలని అనుకున్నారు. అయితే ఆటలో నేను బాగా రాణిస్తుండడంతో మనసు మార్చు కున్నారు. నన్ను ప్రోత్సహించారు. మా నాన్న కోరుకున్నట్టు డాక్టర్‌ను కాలేదు కానీ... చదువులో కూడా నేను ముందు న్నాను. ఎనభై శాతం మార్కులతో పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించాను. పన్నెండో తరగతిలో, ఆ తరువాత డిగ్రీలో కూడా మంచి మార్కులే తెచ్చుకున్నాను' అంటూ ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చిన ప్రియాంక ఎంకాం పూర్తి చేసింది.

# కొత్తవాటిలా మెరవాలంటే..!

బాత్‌రూమ్‌లో ఉపయోగించే బకెట్లు, మగ్గులపై తెల్లని నీటి మరకలు ఏర్పడుతుంటాయి. రోజూ ఉపయోగిస్తున్నప్పటికీ వాటిపై మురికి చేరి నల్లగా మారుతుంటాయి. ఇలాంటి మరకలను ఇంటి చిట్కాలతో సులువుగా వదిలించవచ్చని నిపుణులు చెబుతున్నారు.కొత్తవాటిలా మెరవాలంటే..!బాత్‌రూమ్‌లో ఉపయోగించే బకెట్లు, మగ్గులపై తెల్లని నీటి మరకలు ఏర్పడుతుంటాయి. రోజూ ఉపయోగిస్తున్నప్పటికీ వాటిపై మురికి చేరి నల్లగా మారుతుంటాయి. ఇలాంటి మరకలను ఇంటి చిట్కాలతో సులువుగా వదిలించవచ్చని నిపుణులు చెబుతున్నారు.ఒక గిన్నెలో మూడు చెంచాల బేకింగ్ సోడా, రెండు చెంచాల నిమ్మరసం, రెండు చెంచాల పాత్రలు శుభ్రం చేసే లిక్విడ్ సోప్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని పాత టూత్ బ్రష్‌తో తీసుకుంటూ బకెట్లు, మగ్గులకు మరకలు ఉన్న చోట పట్టించాలి. అరగంట ఆరిన తరవాత స్టీల్ స్క్రబ్బర్‌తో రుద్ది కడిగితే మరకలన్నీ పోయి కొత్తవాటిలా మెరుస్తాయి.ఒక గిన్నెలో మూడు చెంచాల బేకింగ్ సోడా లేదా ఉప్పు, నాలుగు చెంచాల వెనిగర్ వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని టూత్ బ్రష్ సహాయంతో మరకలపై రాయాలి. పావుగంట తరవాత మంచినీళ్లతో కడిగితే అన్ని రకాల మరకలు పోతాయి.ఒక గ్లాసు నీటిలో మూడు చెంచాల బ్లీచింగ్ పౌడర్ వేసి కలపాలి. చేతులకు తొడుగులు వేసుకోవాలి. ఒక పలుచని గుడ్డని గుండ్రంగా మడిచి ఈ నీళ్లలో ముంచి దానితో బకెట్లను మగ్గులను తోమాలి. పావు గంట తరవాత వాటిని



మంచి నీళ్లతో శుభ్రం చేస్తే మరకలన్నీ వదిలిపోతాయి.ఒక గిన్నెలో రెండు ప్యాకెట్ల ఈనో పొడి, నాలుగు చెంచాల నిమ్మరసం వేసి కలపాలి. ఈ మిశ్రమంలో స్క్రబ్బర్‌ని అద్దీ దానితో బకెట్లను, మగ్గులను గట్టిగా రుద్దుతూ తోమాలి.

అయిదు నిమిషాలు ఆరనివ్వాలి. తరవాత మంచి నీళ్లతో కడిగేస్తే మరకలు పోతాయి.రసం పిండిన తరవాత నిమ్మచెక్కలను పారేసేముందు వాటితో ఇంట్లోని బకెట్లు, మగ్గులు రుద్ది కడుగుతూ ఉంటే అవి ఎప్పుడూ కొత్తవాటిలాగే ఉంటాయి.

సాక్ష్యం
హైదరాబాద్
మంగళవారం,11-ఫిబ్రవరి-2025


# నకిలీ కుంకుమ పువ్వుని గుర్తించండి ఇలా..!



తీపి పదార్థాలతోపాటు కొన్ని రకాల గ్రేవీల తయారీలో కుంకుమపువ్వును ఉపయో గిస్తుంటారు. కుంకుమ పువ్వు... ఘాటైన వాసనతో కొద్దిపాటి చేదు రుచితో ఉంటుంది. ఈ కారణంగానే ఆహార పదార్థాలకు ప్రత్యేక రుచి చేకూరుతుంది. నకిలీ కుంకుమపువ్వు వల్ల ఆరోగ్యానికి హాని కలిగే ప్రమాదం ఉంటుంది. కొన్ని చిట్కాల ద్వారా నకిలీని గుర్తించవచ్చని నిపుణులు చెబుతున్నారు.ఒక చిన్న గ్లాసు నీటిలో కుంకుమపువ్వు రేకులు మూడింటిని వేసి కలపాలి. నీళ్లు వెంటనే రంగు మారితే అవి నకిలీవని గుర్తించాలి. నిజమైన కుంకుమపువ్వు రేకులు రంగు విడవడానికి చాలా సమయం తీసుకుంటాయి. ఇవి పాలు, నీళ్లు సహా ఏ ద్రవంలోనూ కరగవు.కుంకుమ పువ్వు రేకులు ఎరుపు రంగులో ఉంటాయి. కానీ వాటిని ఆహార పదార్థాల్లో కలిపినప్పుడు లేత పసుపు రంగుని విడుస్తాయి. రేకులు వేసిన నీళ్లు లేదా పాలు ఎరుపు రంగులోకి మారినా రేకులు రంగు వెలిసి కనిపించినా అవి నకిలీవని తెలుసుకోవచ్చు.

రెండు రేకులను నోట్లో వేసుకుని నమిలితే నోరంతా చేదుగా అవుతుంది. అలా కాకుండా నాలుకమీద తీపిదనం తెలిస్తే అవి నకిలీవని గుర్తించాలి.రేకులకు నిప్పు పెడితే అవి మండని పక్షంలో శుద్ధమైన కుంకుమ పువ్వుగా గుర్తించాలి. నకిలీ రేకులు వెంటనే మండిపోతాయి.శుద్ధమైన కుంకుమ పువ్వు ...మట్టి, గడ్డి, తేనె వాసనల కలయికతో ఉంటుంది. నకిలీదానికి ఎటువంటి వాసన ఉండదు.ఒక కప్పు నీటిలో రెండు కుంకుమ పువ్వు రేకులు వేసి పది నిమిషాలు నానబెట్టాలి. తరవాత ఈ రేకులను నీళ్లలో నుంచి తీసి వేళ్లతో నలిపితే అవి చిన్న ముక్కలు కాని పక్షంలో శుద్ధమైనవని గుర్తించాలి. రేకులు తెగిపోతుంటే మాత్రం నకిలీవని తెలుసుకోవచ్చు.

# గులియన్ బార్‌తో గాభరా వద్దు



వ్యాధితో మరణాలు నమోదు కాగానే, భయంతో బెంబేలుపడిపోయే స్వభావం ఏర్పడిపోయింది. అలాంటి కోవకు చెందినదే తాజా 'గులియన్ బార్' సిండ్రోమ్. అందర్నీ భయభ్రాంతులకు గురి చేస్తున్న ఈ వ్యాధి గురించి వైద్యులు ఏమంటున్నారంటే...కొవిడ్ తర్వాత ప్రతి చిన్న సమస్యనూ భూతద్దంలో నుంచి చూసే ధోరణి పెరిగింది. వ్యాధితో మరణాలు నమోదు కాగానే, భయంతో బెంబేలుపడిపోయే స్వభావం ఏర్పడిపోయింది. అలాంటి కోవకు చెందినదే తాజా 'గులియన్ బార్' సిండ్రోమ్. అందర్నీ భయభ్రాంతులకు గురి చేస్తున్న ఈ వ్యాధి గురించి వైద్యులు ఏమంటున్నారంటే...గులియన్ బార్ సిండ్రోమ్ కొత్తదేమీ కాదు. వందేళ్ల నుంచి మనుగడలో ఉన్న పాత వ్యాధే! సిండ్రోమ్ అంటే లక్షణాల సమాహారం అని అర్థం. కొన్ని నిర్దిష్టమైన లక్షణాలు బయల్పడతాయి కాబట్టే ఈ రుగ్మతను సిండ్రోమ్‌గా పేర్కొంటున్నారు. గులియన్ బార్ సిండ్రోమ్‌లో ప్రధానంగా నాడీవ్యవస్థ దెబ్బతిని, పక్షవాతాన్ని పోలిన లక్షణాలు కనిపిస్తాయి. అలాగని దీన్ని పక్షవాతంగా పొరపాటు పడకూడదు. ఈ వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయంటే...

## శరీర తత్వాన్ని బట్టి తీవ్రం

కూర్చుని లేవడంలో ఇబ్బంది మొదలు వెంటిలేటర్ సపోర్ట్‌కు చేరుకునేవరకూ ఈ వ్యాధిలో ఆరు దశలుంటాయి. ఈ దశల మధ్య సమయ నిడివి కొందర్లో ఎంతో తక్కువగా ఉంటుంది. వ్యాధి తీవ్రరూపం దాల్చడానికి మూడు నుంచి నాలుగు వారాలు పడుతుంది. కానీ కొందర్లో కూర్చుని నిలబడడానికి ఇబ్బందిపడే తొలి దశ, వారం రోజుల్లోనే వెంటిలేటర్‌కు చేరుకునే చివరిదశకు పెరిగిపోతుంది. ప్రధానంగా నాడులను దెబ్బతీసే ఈ వ్యాధి సోకిన ఐదు శాతం మందిలో, అటానమిక్ డిస్టర్బెన్స్ సమస్య తలెత్తుతుంది. అంటే, సాధారణంగా స్పృహలో లేకపోయినా, మన శరీరం రక్తపోటును సక్రమంగా నియంత్రిస్తూనే ఉంటుంది. అయితే గులియన్ బార్ సిండ్రోమ్ వల్ల అటానమిక్ నాడీ వ్యవస్థ దెబ్బతిన్న అతి కొద్ది మందిలో రక్తపోటు నియంత్రణ కోల్పోయి, పరిస్థితి విషమించవచ్చు. అయితే ఇలాంటి స్థితిని అధికమించగలిగితే, ప్రాణాపాయం ఉండదు. 20 ఏళ్ల క్రితం ఇలాంటి నాలుగు, ఐదు, ఆరో దశలకు చేరుకున్న వాళ్లు కోలుకునే అవకాశాలు తక్కువగా ఉండేవి. కానీ నేడు అత్యాధునిక చికిత్సలు అందుబాటులోకొచ్చాయి కాబట్టి ఆ రోగులు కూడా తిరిగి పూర్తిగా కోలుకోగలుగుతున్నారు.

## సమస్య శరీరంలోనే....

ప్రధానంగా ఇది ఆటొఇమ్యూన్ డిజార్డర్. అంటే బయటి కారకాల వల్ల కాకుండా, మన శరీరంలోనే జనించే ఆరోగ్య సమస్య ఇది. వైరల్ జ్వరాలు తగ్గిన తర్వాత కీళ్ల వాతాలు వేధించడం సర్వసాధారణం. అలాగని కీళ్లవాతానికీ వైరసకూ సంబంధం లేదు. వైరసతో పోరాడే శరీర స్పందన ఫలితమే కీళ్ల వాతం. గులియన్ బార్ సిండ్రోమ్ కూడా అలాంటిదే! ఈ రుగ్మతకు బ్యాక్టీరియాకూ ఎలాంటి సంబంధం లేదు. వ్యాధికారక బ్యాక్టీరియాకూ, మన శరీరంలోని మంచి బ్యాక్టీరియాకూ కొన్ని పోలికలుంటాయి. శరీరంలోని కామన్ బ్యాక్టీరియాను ఉపయోగకరమైన మంచి బ్యాక్టీరియాగా మన వ్యాధినిరోధకవ్యవస్థ గుర్తుపడుతుంది. కానీ వ్యాధికారక బ్యాక్టీరియా, మన శరీరంలోని మంచి బ్యాక్టీరియాల యాంటీజన్లు ఒకే రకమైనవి కావడం వల్ల 'మాలిక్యులర్ మిమిక్రీ' పరిస్థితి తలెత్తుతుంది. దాంతో మన శరీరంలోని యాంటీబాడీలు, వ్యాధికారక బ్యాక్టీరియాతో పాటు మంచి బ్యాక్టీరియా మీద దాడిని కొనసాగిస్తాయి. ఫలితంగా నాడులు దెబ్బతిని గులియన్ బార్ సిండ్రోమ్ తలెత్తుతుంది.

## ఎవరికైనా, ఎప్పుడైనా...

ఈ సిండ్రోమ్‌కు క్యాంపిలోబ్యాక్టర్ జెజుని అనే బ్యాక్టీరియా ప్రధాన కారణం. కలుషిత నీటిలో ఉండే ఈ బ్యాక్టీరియా సోకడంతో గులియన్ బార్ సిండ్రోమ్ రుగ్మతకు బీజాలు పడ్డాయి. ఈ బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ సోకి, విరోచనాలు వేధించి, కోలుకున్న రెండు నుంచి మూడు వారాల తర్వాత పక్షవాత లక్షణాలు మొదలై, ఈ రుగ్మత వెలుగులోకొచ్చింది. నిజానికి విరోచనాలే కాకుండా జలుబు, దగ్గుతో కూడిన వైరల్ ఇన్‌ఫెక్షన్ నుంచి కోలుకున్న తర్వాత కూడా ఈ సిండ్రోమ్‌కు గురయ్యే అవకాశాలుంటాయి. ఇలా 30 నుంచి  మందిలో పూర్వ రుగ్మతలు తగ్గిన తర్వాత గులియన్ బార్ సిండ్రోమ్ తలెత్తవచ్చు. మిగతా 60 నుంచి 70 శాతం మందిలో ఎలాంటి లక్షణాలు, రుగ్మతలు లేకుండా నేరుగా పక్షవాతంతోనే ఈ సిండ్రోమ్ బయల్పడవచ్చు. తీవ్ర రుగ్మత నుంచి, సర్జరీల నుంచి కోలుకున్న వారిలో కూడా ఆటో ఇమ్యూన్ స్ట్రెస్ తలెత్తి, నాడీ వ్యవస్థ దెబ్బతిని ఈ సిండ్రోమ్ తలెత్తవచ్చు.

## సమర్థమైన చికిత్సలున్నాయి

ఈ రుగ్మతను ఎంత త్వరగా నిర్ధారించి, చికిత్సను అందించగలిగితే అంత మెరుగ్గా, వేగంగా కోలుకోగలుగుతారు. వంద మంది గులియన్ బార్ సిండ్రోమ్ రోగుల్లో కేవలం ఒకరిద్దరికి మాత్రమే పెరిఫెరల్ నాడీ వ్యవస్థతో పాటు మెదడు, రక్తపోటు కూడా ప్రభావితమవుతుంది. ఫలితంగా పరిస్థితి ప్రాణాంతకంగా మారుతుంది. అయితే రక్తపోటు, మెదడు ప్రభావితం కానంతవరకూ వెంటిలేటర్ స్థితికి చేరుకున్న రోగులను కూడా తిరిగి పూర్తిగా కోలుకోగలిగేలా చేసే చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. అయితే ఈ రుగ్మతకు ప్రారంభంలోనే అడ్డుకట్ట వేయాలంటే లక్షణాలను గుర్తించిన వెంటనే ఆలస్యం చేయకుండా వైద్యులను కలవాలి. చికిత్సతో రెండు నెలల్లోనే పూర్తిగా కోలుకోవచ్చు. చికిత్సలో భాగంగా యాంటీబాడీ ఇంజెక్షన్, ప్లాస్మా మార్పిడిని వైద్యులు అనుసరిస్తారు. ఈ చికిత్సతో శరీరంలోని యాంటీబాడీలను మార్పిడి చేసి, వ్యాధి తీవ్రతను తగ్గించడం వల్ల రోగి పూర్తిగా కోలుకునే అవకాశాలు పెరుగుతాయి.

గులియన్ బార్ వాస్తవాలు ఇవే!ఇది కొత్త వ్యాధి కాదు. వందేళ్ల నుంచి మనుగడలో ఉన్నదే!ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే అంటువ్యాధి కానే కాదు.మన వ్యాధినిరోధక వ్యవస్థ మన మీదే దాడి చేసే ఆటొఇమ్యూన్ డిజార్డర్ ఇది.ఎంత త్వరగా లక్షణాలను గుర్తించి వైద్య చికిత్స అందిస్తే, అంతే త్వరగా కోలుకోవచ్చువ్యాధి ప్రాణాంతకంగా మారే అవకాశాలు తక్కువశరీర తత్వం, జన్యు మేకప్‌ల మీదే గులియన్ బార్ సిండ్రోమ్ తలెత్తే అవకాశాలు ఆధారపడి ఉంటాయి.ఈ రుగ్మత ఎవరికైనా, ఏ వయసువారికైనా రావచ్చు వ్యాధి దశ మీదే లక్షణాలు ఆధారపడి ఉంటాయి

# క్యాన్సర్ కథ కంచికే!

అత్యాధునికమైన కొత్త చికిత్సలు అందుబాటులోకొస్తున్నా, వాటిని తలదన్నే రూపాల్లో క్యాన్సర్ విజృంభిస్తూ ఉండడమే ఇందుకు కారణం. అయినప్పటికీ ఈ వ్యాధి పట్ల తగిన అవగాహనతో అప్రమత్తంగా మెలగాలని సూచిస్తూ, క్యాన్సర్ గురించిన కొన్ని కీలకమైన అంశాల గురించి వైద్యులు ఇలా వివరిస్తున్నారు.క్యాన్సర్ వ్యాధి, చికిత్సలు, కోలుకునే అవకాశాల గురించి మనలో ఎన్నో అపోహలు, భయాలు. అత్యాధునికమైన కొత్త చికిత్సలు అందుబాటులోకొస్తున్నా, వాటిని తలదన్నే రూపాల్లో క్యాన్సర్ విజృంభిస్తూ ఉండడమే ఇందుకు కారణం. అయినప్పటికీ ఈ వ్యాధి పట్ల తగిన అవగాహనతో అప్రమత్తంగా మెలగాలని సూచిస్తూ, క్యాన్సర్ గురించిన కొన్ని కీలకమైన అంశాల గురించి వైద్యులు ఇలా వివరిస్తున్నారు.ఎక్కడో, ఎవరో క్యాన్సర్ బారిన పడ్డారని వినే రోజులు పోయాయి. ఇప్పుడు ఈ వ్యాధి అందరికీ సుపరిచితమే! ప్రపంచవ్యాప్తంగా ఇదే దుస్థితి. ఇందుకు ఎన్నో కారణాలు. ధూమపానం, మద్యపానం లాంటి దురలవాట్లకు తోడు, నాణ్యత లోపించిన కలుషిత ఆహారం, అస్తవ్యస్థ జీవనశైలులు, వాతావరణ కాలుష్యం క్యాన్సర్ ఉధృతిని పెంచుతున్నాయి. ఇవే కాకుండా గత యాభై ఏళ్లలో మన ఆయుష్షు క్రమేపీ పెరిగింది. సాధారణ జనాభా ఆయుష్షు పెరిగేకొద్దీ, శరీర కణాలు దెబ్బతినడం, మరమ్మతు సక్రమంగా జరగకపోవడం, వ్యాధినిరోధకశక్తి తగ్గడం లాంటి కారణాల వల్ల ఆరోగ్యకరమైన కణాలు క్యాన్సర్ కణాలుగా పరిణామం చెందే అవకాశాలు పెరుగుతాయి. దాంతో సగటు జీవితకాలం పెరిగే కొద్దీ క్యాన్సర్ ముప్పు కూడా పెరుగుతోంది. ఫలితంగా సర్వత్రా క్యాన్సర్ విపరీతంగా ప్రబలుతోంది. ఆయుష్షు పెరగకుండా ఆపలేం! కానీ దురలవాట్లకు దూరంగా ఉండడం, ఆరోగ్యకరమైన ఆహార, జీవనశైలులను అనుసరించడం, వాయు కాలుష్యాన్ని నివారించే జాగ్రత్తలు చేపట్టడం ద్వారా ఈ వ్యాధి నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చు.

## ఈ వ్యాధి వంశపారంపర్యమా?

కొన్ని రకాల ఫెమీలియల్ క్యాన్సర్లు మాత్రమే వంశపారంపర్యంగా సంక్రమించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఒక తరం నుంచి ఇంకొక తరానికీ మార్పిడి అయ్యే జన్యువుల్లో లోపాలు ఏర్పడడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్లు వంశపారంపర్యంగా సంక్రమిస్తాయి. రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్, , గర్భాశయ క్యాన్సర్, థైరాయిడ్ క్యాన్సర్, పెద్దపేగు క్యాన్సర్, పొట్ట క్యాన్సర్ ఈ కోవకు చెందినవే! అలాగే ఒకే రకమైన క్యాన్సర్ కారకాలకు బహిర్గతమవడం వల్ల కూడా ఒకే ప్రాంతంలో ఎక్కువ మందికి క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఊపిరితిత్తుల క్యాన్సర్ ఇందుకొక ఉదాహరణ. అయితే వంశపారంపర్య క్యాన్సర్లకు అడ్డుకట్ట వేయాలంటే క్యాన్సర్ సోకిన వ్యక్తిలోని క్యాన్సర్ జన్యువును పరీక్షించాల్సి ఉంటుంది. పాజిటివ్ ఫలితం వస్తే, వాళ్ల పిల్లలకు ఆ జన్యువు సంక్రమించిందో లేదో పరీక్షించుకోవచ్చు. సంక్రమిస్తే, 25 ఏళ్ల వయసు నుంచే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలి. రొమ్ము క్యాన్సర్ విషయంలో మామోగ్రామ్‌తో పాటు ప్రతి ఆరు నెలలకూ ఎమ్మారై చేయించుకుంటూ ఉండాలి. ఒకవేళ క్యాన్సర్ సోకిన వ్యక్తి జన్యు పరీక్ష నెగెటివ్ ఫలితాన్నిచ్చిన పక్షంలో, వారి సంతానానికి కూడా జన్యు పరీక్ష చేసి, జన్యు ఉత్పరివర్తన లేదని నిర్థారించుకోవాలి. ఈ కోవకు చెందినవాళ్లు 40 ఏళ్ల వయసు నుంచి క్రమం తప్పకుండా వ్యాధినిర్ధారణ పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి.

## ఏ చికిత్స ప్రయోజనకరం?

క్యాన్సర్ చికిత్సలో ఎంతో పురోగతి సాధించాం. ఎన్నో రకాల



చికిత్సా ప్రత్యామ్నాయాలున్నాయి. దాంతో ఫలితాలు కూడా మెరుగై, మరణాలు తగ్గుముఖం పట్టాయి. అయితే క్యాన్సర్ చికిత్సలు రకం, స్వభావం, దశలను బట్టి మారుతూ ఉంటాయి. ఒకరికి మెరుగైన ఫలితాన్నిచ్చిన చికిత్స మరొకరికి ఫలితాన్నివ్వకపోవచ్చు. కాబట్టి సత్ఫలితాన్ని పొందడం కోసం వేర్వేరు సందర్భాల్లో వేర్వేరు చికిత్సలను ఆశ్రయించవలసి వస్తుంది. క్యాన్సర్ చికిత్సలో సర్జరీ అవసరమవుతుంది. కీమోథెరపీ, రేడియోథెరపీలు అవసరమవుతాయి. అయితే ఈ చికిత్సలు అందించే వైద్యులందరూ ఒకే చోట ఒక బృందంలా పని చేసే ఆస్పత్రిని ఎంచుకోవడం ఎంతో కీలకం. ఇలా సమగ్రమైన క్యాన్సర్ చికిత్సను అందించే ఆస్పత్రిని ఆశ్రయించగలిగితే ఫలితాలు మెరుగ్గా ఉంటాయి. అలాగే ఆ ఆస్పత్రిలో తాజా చికిత్సలు, సాంకేతికతలను అనుసరిస్తున్నారని నిర్థారించుకోవాలి.

## క్యాన్సర్ మీద విజయం సాధ్యమా?

క్యాన్సర్ బారిన పడినంత మాత్రాన జీవితం అక్కడితో అంతమైపోదు. ప్రస్తుతం ఎంతో అత్యాధునిక క్యాన్సర్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. కాబట్టి నిర్భయంగా క్యాన్సర్ చికిత్సకు సన్నద్ధం కావాలి. మరీ ముఖ్యంగా రెండు పడవల మీద కాళ్ల చందాన్ని అనుసరించకుండా, వైద్యుల బృందం సూచించే చికిత్సా ప్రణాళికకు కట్టుబడి, పూర్తి సహకారాన్ని అందించాలి. అన్నిటికంటే ముఖ్యంగా చికిత్సకు భయపడకుండా గుండె నిబ్బరంతో వ్యవహరించాలి. లేదంటే ఎంతటి సమర్థమైన చికిత్స అయినా ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోవచ్చు.

## తిరగబెట్టకుండా ఏం చేయాలి?

క్యాన్సర్ తిరగబెట్టడానికి ప్రధానంగా రెండు అంశాలు దోహదపడతాయి. రోగి, చికిత్సకు ఎంత బాగా కట్టుబడి ఉన్నారు? వైద్యులు చికిత్సను ఎంత మెరుగ్గా అందించగలిగారు? అనే అంశాల మీదే క్యాన్సర్ తిరగబెట్టే అవకాశాలు ఆధారపడి ఉంటాయి. అలాగే క్యాన్సర్ తత్వం, పరిణామం చెందే తీరుల మీద కూడా ఈ వ్యాధి తిరగబెట్టే అవకాశాలు ఆధారపడి ఉంటాయి. క్యాన్సర్ కణితి బయాలజీ దూకుడుగా ఉంటే, ఆ వ్యాధి తిరగబెట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. పదేళ్ల క్రితం క్యాన్సర్ తిరగబెట్టడానికి కారణాలు తెలుసుకునే పరిస్థితి ఉండేది కాదు. కానీ ఇప్పుడు క్యాన్సర్ కణితి దూకుడు వెనకున్న కారణాన్ని కచ్చితంగా కనిపెట్టగలుగుతున్నారు.

ఎటువంటి జన్యు మార్పుల వల్ల, రోగనిరోధకశక్తిని కుంటుపరిచే ఎలాంటి అంశాల వల్ల కణితి దూకుడుగా ప్రవర్తిస్తోందో తెలుసుకోగలుగుతున్నారు. వీటికి తగ్గట్టు చికిత్సను అందించగలిగితే వ్యాధి తిరగబెట్టే అవకాశాలు తగ్గిపోతాయి. ఒకవేళ తిరగబెట్టినా, ఆయుష్షును పొడిగించే వీలు కలుగుతోంది. కాబట్టి క్యాన్సర్ తిరగబెట్టినంత మాత్రాన కంగారుపడిపోవలసిన అవసరం లేదు. వైద్యులను సంప్రతించి తగిన చికిత్స తీసుకుని పూర్తిగా కోలుకోవచ్చు.

## కోలుకున్న తర్వాత ఎలా మసలుకోవాలి?

క్రమం తప్పక వైద్యులు సూచించిన పరీక్షలు చేయుంచుకుంటూ వైద్యుల పర్యవేక్షణలో మెలుగుతూ ఉండాలి. క్యాన్సర్ కారకాలకు, అలవాట్లకు దూరంగా ఉండాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగిస్తూ, అనుకూల దృక్పథంతో ముందుకు సాగాలి. అలాగే రెడ్ మీట్, శుద్ధి చేసిన పదార్థాలు తినడం మానేసి, శరీరాన్ని వీలైనంత చురుగ్గా ఉంచుకోవాలి.

## ఈ లక్షణాల మీద కన్నేసి...

క్యాన్సర్ సోకిన ప్రదేశం మీదే వ్యాధి లక్షణాలు ఆధారపడి ఉంటాయి. అయితే ఈ లక్షణాల కంటే ముందు శరీరంలో క్యాన్సర్ పెరుగుతోందని తెలిపే కొన్ని సూచనలు కూడా బయల్పడుతూ ఉంటాయి. అవేంటంటే...

# టీ జాలీని ఇలా శుభ్రం చేయాలి!



సాధారణంగా 'టీ'ని వడబోయడానికి స్టీల్ జాలీని వాడుతుంటాం. కొన్ని రోజుల తరవాత ఇది నల్లగా మారుతుంటుంది. దీనిని అలాగే వాడడం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదముందని నిపుణులు చెబుతున్నారు. అలాంటప్పుడు కొన్ని ఇంటి చిట్కాలతో జాలీని కొత్తదానిలా మార్చేయవచ్చు. వాటి గురించి తెలుసుకుందాం!
ఒక గిన్నెలో ఒక గ్లాసు వేడినీళ్లు పోయాలి. ఇందులో రెండు చెంచాల వెనిగర్ లేదా బేకింగ్ సోడా వేసి బాగా కలపాలి. ఈ నీళ్లలో టీ జాలీని మునిగేలా ఉంచాలి. అరగంట తరవాత స్క్రబ్బర్‌తో రుద్ది కడిగేస్తే జాలీ పూర్తిగా శుభ్రమవుతుంది.టీ జాలీని ముందుగా నిమ్మచెక్కతో రుద్దాలి. పది నిమిషాల తరవాత పాత్రలు కడిగే లిక్విడ్ సోప్ పట్టించి తోమితే జాలీ తెల్లగా మెరుస్తుంది.ఒక గిన్నెలో కొన్ని వేడి నీళ్లు పోయాలి. ఒక చెంచా బేకింగ్ పౌడర్, ఒక చెంచాడు పాత్రలు కడిగే లిక్విడ్ సోప్ వేసి బాగా కలపాలి. ఈ నీళ్లలో జాలీని ముంచి పదిహేను నిమిషాలు నానబెట్టాలి. తరవాత బ్రష్‌తో రుద్ది కడిగితే జాలీ కొత్తదానిలా మెరుస్తుంది.టీ వడబోసిన తరవాత వెంటనే జాలీని పంపు నీళ్ల ధార కింద పెట్టి శుభ్రం చేయాలి. దీనివల్ల జాలీ ఎక్కువకాలం మన్నుతుంది.స్టవ్‌ను వెలిగించి బర్నర్ మీద జాలీని ఉంచి వేడి చేయాలి. దీనివల్ల జాలీలో ఇరుక్కున్న టీ పొడి అవశేషాలన్నీ కాలి రాలిపోతాయి. చల్లారిన తరవాత స్క్రబ్బర్‌తో రుద్ది కడిగితే జాలీ శుభ్రపడుతుంది.ఒక గిన్నెలో రెండు చెంచాల బేకింగ్ పౌడర్ వేసి ఒక చెంచా నీళ్లు చిలకరిస్తూ బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని జాలీ అంతటా పట్టించాలి. టూత్ బ్రష్‌తో రుద్ది ఆరనివ్వాలి. తరవాత జాలీ మీద రెండు చెంచాల వెనిగర్‌ను చల్లాలి. అయిదు నిమిషాల తరవాత స్క్రబ్బర్‌తో రుద్ది కడిగేస్తే జాలీ తెల్లగా మెరుస్తుంది.


# పారేయక్కర్లేదు మళ్లీ వాడుకోవచ్చు!

మహిళలు తరచూ తేలికపాటి మేకప్ వేసుకుంటూ ఉంటారు. ఒక్కోసారి లిప్‌స్టిక్ విరిగిపోతుంటుంది. నెయిల్ పాలిష్ లాంటివి పొడారిపోతుంటాయి. కొన్ని చిట్కాలతో వీటిని సరిచేసి చక్కగా ఉప యోగించుకోవచ్చు. ఆ వివరాలు...

**మస్కారా:** కళ్లకు మస్కారా వేసుకునేటప్పుడు బాటిల్‌ను తెరచి ఉంచాల్సి వస్తుంది. ఆ కారణంగా మస్కారా తేమను కోల్పోయి గట్టిపడుతుంది. అలాంటప్పుడు మస్కారా బాటిల్‌లో మూడు చుక్కల బాదం నూనె వేసి కలపాలి. రెండు గంటల తరవాత చిక్కని ద్రవంలా మారి మస్కారా వేసుకోవడానికి అనువుగా ఉంటుంది.

**నెయిల్ పాలిష్:** సీసా మూత ఎంత గట్టిగా బిగించినప్పటికీ నెయిల్ పాలిష్ తడారిపోయి గట్టిపడుతుంటుంది. అలాంటప్పుడు సీసాలో నాలుగు చుక్కల నెయిల్ పాలిష్ రిమూవర్ వేసి కలపాలి. అయిదు నిమిషాల తరవాత నెయిల్ పాలిష్ ద్రవరూపంలోకి వచ్చి కొత్తదానిలా మెరుస్తుంది.

**కాంపాక్ట్ పౌడర్:** కాంపాక్ట్ పౌడర్‌ను కొంతకాలం వాడిన తరవాత పొడిబారి బాక్స్‌లోనే ముక్కలుగా విరిగిపోతుంటుంది. వీటి మీద కొద్దిగా రబ్బింగ్ ఆల్కహాల్ రాసి దగ్గరగా చేరిస్తే చాలు. అయిదు నిమిషాల్లో ముక్కలన్నీ చక్కగా అతుక్కుంటాయి. కాంపాక్ట్ మృదువుగా మారి పఫ్‌తో అద్దడానికి వీలుగా తయారవుతుంది.



**లిప్‌స్టిక్:** లిప్‌స్టిక్ తేమను కోల్పోయి పూర్తిగా పొడిబారి రంగు మారితే దానిని అయిదు నిమిషాలు వేడినీటిలో ఉంచాలి. లిప్‌స్టిక్ మృదువుగా అవడమే కాకుండా దాని రంగు తిరిగి వస్తుంది. లిప్‌స్టిక్ విరిగితే పది నిమిషాలు ఫ్రిజ్‌లో ఉంచాలి. విరిగిన భాగాలు అతుక్కుని మళ్లీ ఉపయోగించు కోవడానికి వీలుగా మారుతుంది.

# మునగాకు మహిమ

మునగాకుతో ఒరిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ప్రత్యేకించి చెప్పవలసిన అవసరం లేదు. అయితే ఆ ఆకును వంటల్లో ఎలా వినియోగించుకోవాలో తెలుసుకుందాం!
మునగాకు మహిమహెర్బల్ టీ: తులసి, అల్లం, మిరియాలు.. వేటితో టీ కాచుకున్నా దాన్లో కాస్త మునగాకు పొడి వేసుకుంటే, ఆ ఆకులోని పోషకాలను పొందవచ్చు. అయితే ఇలా తయారుచేసుకునే టీలో పాలు కలుపుకోకూడదు.
స్మూదీలు, మిల్క్‌షేక్స్: స్మూదీలు, మిల్క్‌షేక్స్‌లో కలుపుకుని తాగడం కోసం ఒక కప్పు పాలు, అరటి పండ్లు, యాపిల్ ముక్కలు, ఒక టీస్పూను మోరింగ పొడిని కలిపి బ్లెండ్ చేసుకోవాలి.
**పరాఠా, రోటీలు:** పరాఠా, రోటీల తయారీ కోసం సిద్ధం చేసుకునే గోధుమ పిండిలో ఒకట్రెండు టీస్పూన్ల మోరింగ పొడి కలుపుకోవచ్చు. రుచి కోసం నిమ్మరసం, ఉప్పు, కొద్దిగా కారం కూడా కలుపుకోవచ్చు.
సూప్స్, పప్పులు: సూప్ తయారుచేసుకునేటప్పుడు ఒక టీస్పూన్ మోరింగ పొడి జోడించవచ్చు. ఏ పప్పు వండుకున్నా మోరింగ పొడితో కలిపి వండుకోవచ్చు. వీటి రుచిని పెంచడం కోసం అల్లం, వెల్లుల్లి, కొత్తిమీర, పసుపు జోడించుకోవచ్చు.
పెరుగులోజీలకర్ర పొడి, కీరా, క్యారట్ ముక్కలు, ఉప్పు, ఒక టీస్పూను మోరింగ పొడి పెరుగుకు జోడించి పెరుగు పచ్చడిలా వాడుకోవచ్చు.బిరియానీ, పాస్తాపాస్తా సాస్‌లో మోరింగ పొడి కలుపుకోవచ్చు. బిరియానీ వండేటప్పుడు, బియ్యంతో పాటు మోరింగ పొడి జోడించుకోవచ్చు.



## నమ్మించి యువతిపై లైంగిక దాడి చేసిన ఆటోడ్రైవర్

హైదరాబాద్,ఫిబ్రవరి10(సాక్ష్యం): పెండ్లికి సాయం చేస్తానని నమ్మించి యువతిపై ఓ డ్రైవర్ లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకోగా.. ఆలస్యంగా విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకివెళితే.. జూబ్లిహిల్స్‌లోని ఓ బంగ్లాలో వాచ్‌మెన్ అతని కూతురు (19) ఉంటున్నారు. ఈ క్రమంలోనే అదే బంగ్లాలో డ్రైవర్‌గా పనిచేస్తున్న శివ నరసింహ అనే వ్యక్తి వాచ్ మెన్ కూతురి పెండ్లికి సాయం చేస్తానని నమ్మించాడు. ఈ క్రమంలోనే నిన్న రాత్రి యువతి ఒంటరిగా ఉండటం చూసి ఆమె గదిలోకి వచ్చాడు. పెండ్లి టాపిక్ తీసి ఆమెను ఏమార్చి బలవంతం చేశాడు. యువతి ప్రతిఘటించడంతో దిండుతో నోరు నొక్కేసి యువతిపై డ్రైవర్ లైంగికదాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు తమకు న్యాయం చేయాలంటూ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శివ నరసింహపై లైంగికదాడి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## కుంభమేళా నిర్వహణలో యోగి విఫలం

### సమాజ్‌వాదీ నేత అఖిలేశ్ యాదవ్ విమర్శలు

లక్నో,ఫిబ్రవరి10(సాక్ష్యం): అధిక రద్దీ కారణంగా ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వేస్టేషన్‌ను శుక్రవారం వరకు మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈవిషయంపై ఇప్పటికే ప్రతిపక్షాలు అధికార ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయి. తాజాగా సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ యోగి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుంభమేళా నిర్వహణలో యోగి ప్రభుత్వ వైఫల్యం కారణంగానే ప్రయాగ్‌రాజ్ ప్రజలు ట్రాఫిక్ కష్టాలు ఎదుర్కొంటున్నారని సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. ప్రతిచోట వాహనాల రద్దీ నెలకొనడంతో భక్తులకు ఆహార ధాన్యాలు, కూరగాయలు, ఔషధాలు, పెట్రోల్, డీజిల్ వంటివి అందటం లేదన్నారు. దీంతో కోట్లాది మంది ప్రజలకు ఆకలిదప్పులు తప్పట్లేదని ఆవేదన వ్యక్తంచేశారు. గంటగంటకు ట్రాఫిక్ రద్దీ పెరగుతుండడంతో భక్తులు ఆహారం, విశ్రాంతి లేక నీరసించిపోతున్నారని పేర్కొన్నారు. ఆదివారం ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పెద్దఎత్తున పోటెత్తడంతో వందల కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయిన దృశ్యాలను అఖిలేశ్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ విఫలమయినప్పుడు ప్రభుత్వాన్ని అధికారం నుంచి తప్పిస్తారు. అదేవిధంగా అసమర్థులు చేసే అసత్య ప్రచారాలను నమ్మకుండా కుంభమేళా వైఫల్యాన్ని విశ్లేషించి.. ప్రజలు సమర్థుడైన వ్యక్తికి పరిపాలనా బాధ్యతలు అప్పచెప్పాలి‘ అని పేర్కొన్నారు.

## బందీలకు హమాస్ చిత్రహింసలు

### నెలల తరబడి ఆహారం లేకుండా చేశారు
### ఇదంతా చూస్తుంటే సమనం నశిస్తోందన్న ట్రంప్

వాషింగ్టన్,ఫిబ్రవరి10(సాక్ష్యం): హమాస్, ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందం అమలుచూస్తుంటే సహనం నశిస్తోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. బందీలను హోలోకాస్ట్ బాధితులతో పోల్చారు. హమాస్ విడుదల చేస్తున్న ఇజ్రాయెలీ బందీలను చూస్తుంటే మనసు చలించిపోతుందని అన్నారు. బందీలు నెలలతరబడి ఆహారం లేకుండా గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నట్లు కనిపిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇవన్నీ చూస్తూ తాము ఎంతకాలం సహనంతో ఉంటామో తెలియట్లేదని పేర్కొన్నారు. హమాస్‌లో 491 రోజులు బందీలుగా ఉండి తాజాగా విడుదలైన ముగ్గురు ఇజ్రాయెలీలు ఎల్ షరాబీ(52), ఒహద్ బెన్ అమి (56), ఓర్ లెవీలు పూర్తిగా బలహీనంగా కనిపించడంతో వారి కుటుంబ సభ్యులు, ప్రజలు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. బందీలుగా మారకముందు, తరువాత వారికి సంబంధించిన చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వాటిపై ట్రంప్ స్పందిస్తూ గాజాను స్వాధీనం చేసుకోవడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. తమ ఆధ్వర్యంలో దానిని పునర్ నిర్మించే బాధ్యత ఇతరులకు అప్పగిస్తామన్నారు. అయితే అంతిమంగా గాజాను తాము స్వాధీనం చేసుకోవాలనుకుంటు న్నామన్నారు. హమాస్ తిరిగి బలపడకుండా చూసుకోవాల్సిన బాధ్యత యూఎస్‌పైనే ఉందని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయం లేదు కనుకే పాలస్తీనియన్లు శిథిలమైన గాజాలోకి రావాలనుకుంటున్నారని ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే దీని కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. బందీల పరిస్థితిపై తాజాగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందిస్తూ.. వారి బలహీనమైన, చిక్కిపోయిన శరీరాలను చూసి తాను దిగ్భ్రాం÷-రతికి గురయ్యానని అన్నారు. వారి పరిస్థితి తనను ఎంతగానో కలచివేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. గాజా కాల్పుల విరమణ అనంతరం ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య బందీల మార్పిడి కొనసాగుతోంది. ఒప్పందం తొలిదశలో భాగంగా హమాస్ 33 మంది బందీలను, ఇజ్రాయెల్ దాదాపు 1,800కు పైగా పాలస్తీనా ఖైదీలను విడిచిపెట్టనుంది.గాజాను స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై జర్మన్ ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్ మండిపడ్డారు. గాజాను పూర్తిగా ఖాళీ చేయించి.. దానిని 'రివేరా ఆఫ్ మిడిల్ ఈస్ట్'గా మార్చాలని ట్రంప్ కుట్ర పన్నుతున్నారని అన్నారు. ఒక ప్రాంతంలోని ప్రజలను ఇతర ప్రాంతాలకు వెళ్లిపోమని శాసించడం సరైన చర్య కాదని..అంతర్జాతీయ చట్టాలకు అది విరుద్ధమన్నారు. ఇదంతా ట్రంప్ ఎలా చేయబోతున్నారో వేచి చూస్తామని పేర్కొన్నారు.

## పాక్ అమన్-2025 యుద్ధ విన్యాసాలు

### చైనా పాల్గొనడంపై భారత్ ఆందోళన

లాహోర్,ఫిబ్రవరి10(సాక్ష్యం): పాక్ చేపట్టిన అమన్-2025 యుద్ధ విన్యాసాల్లో తాజాగా చైనా కూడా భాగమైంది. హిందూ మహా సముద్రంలో చైనా బలోపేతం అవుతున్న వేళ ఈ పరిణామాలు మరింత ఆందోళనకరంగా మారాయి. ఫిబ్రవరి 7-12 వరకు జరిగే ఈ విన్యాసాల్లో మొత్తం 32 దేశాలు పాల్గొన్నాయి. వీటిల్లో




అమెరికా జపాన్, ఇటలీ, మలేషియా సహా చైనా వంటి దేశాలు ఉన్నాయి. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవీకి చెందిన గైడెడ్ మిసైల్ డెస్ట్రాయర్, హెలికాప్టర్, మెరైన్ దళాలు దీనిలో పాల్గొన్నాయి. వీరితోపాటు చైనాకు చెందిన సీనియర్ మిలిటరీ అధికారులు హాజరయ్యారు. హిందూ మహాసముద్రంలో యాంటీ పైరసీ ఆపరేషన్లను నిర్వహించడం, సముద్రమార్గాల సంరక్షణ కోసం వీటిల్లో పాల్గొన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇటీవలే మత్స్య పరిశోధన పేరిట చైనాకు చెందిన రెండు భారీ నౌకలు అరేబియా సముద్రం లోకి ప్రవేశించాయి. వీటిని లాన్‌హై 101, 201గా గుర్తించారు. ఈ విషయాన్ని ఓపెన్ ఇంటెలిజెన్స్ నిపుణుడు డామియన్‌సైమన్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. మారిటైమ్ ఇంటెలిజెన్స్ సేకరణ కోసమే బీజింగ్ వీటిని పంపినట్లు నిపుణులు అనుమానిస్తున్నారు. ఈ నౌకలు తమ మత్స్యకారుల బోట్లకు అదే సమయంలో మిలిటరీకి అవసరమైన సమాచారం సేకరిస్తున్నట్లు భావిస్తున్నారు. ఈ నౌకలకు మాల్దీవుల్లోని చైనా అనుకూల ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చినట్లు తెలుస్తోంది. లాన్ హై 101లో అండర్ వాటర్ డ్రోన్లు, రిమోట్ వెస్సల్స్ కూడా ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఇవి సముద్రగర్భాన్ని మ్యాపింగ్ చేయగలవని చెబుతున్నారు. ఇప్పటికే చైనా ఫిషింగ్ బోట్లను రానీయకూడదని పాకిస్థాన్, శ్రీలంకలోని మత్సకారులు ఆందోళనలు కూడా చేశారు.

# సైబర్ నేరాలపై షీ టీం అవగాహన

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
ఫిబ్రవరి 10 సాక్ష్యం న్యూస్

మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా మహబూబాబాద్ టౌన్ పిఎస్ పరిధిలోని నూకల రామచంద్ర రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబాబాద్ నందు షీ టీం, భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలపై కళాశాల మహిళా సాధికారిక విభాగం , ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 తరపునఅవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై సునంద మాట్లాడు తూ బాలికల భద్రత షీ టీం లక్ష్యం అని తెలి పారు. కళాశాలలో కానీ, బయట కానీ, ఎక్కడై నా ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసిన, వేధించి ఇబ్బంది కలిగించిన, లేదా ఇబ్బందికరంగా మాట్లాడిన, తమకు ఫిర్యాదు చేయాలని, విద్యార్థినిలు చిన్న విషయాలకు ఆవేదనలకు గురికాకూడదని, మంచి ఆలో చనలతో చదువుకోవాలని సూచించారు.
మహిళలపై కానీ, విద్యార్థినిలపై కానీ వేధింపు లు జరిగినట్లయితే మా షీ టీం వాట్సాప్ నెంబర్ 8712656935 నాకు సమాచారం అందించాలని తెలిపినారు.మొబైల్ ఫోన్లో నూతన పరిచయాల వలన చాలామంది మోసపోతున్నారని, తెలియని వ్యక్తుల నుండి వీడియో కాల్స్ ద్వారా ఇరకాటంలో పడుతున్నారని, చదువుకునే విద్యార్థినిలు ఇంస్టాగ్రామ్ ద్వారా చాటింగ్ చేస్తూ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారని హెచ్చరించారు.మహిళలు విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి బెదిరింపులకు భయపడవద్దని అవగాహన కల్పించారు. ప్రయాణాలలో మహిళ లు మరియు విద్యార్థినిలు అందరూ తప్పని సరిగా ట్రావెల్ షేప్ యాప్ ని ఉపయోగించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, ఇట్టి యాప్ ని ఉపయోగించడం వలన ప్రయాణం సురక్షితంగా ఉంటుందని, ప్రయాణంలో పోలీసు సహాయం తప్పక ఉంటుందని వివరించారు. సమాజంలో మహిళలు మరియు బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువ వేధింపులకు గురవు తున్నారని, అలాంటప్పుడు జాగ్రత్త పడాలి తప్ప అధైర్య పడవద్దు అని, వేధింపులకు పాల్పడిన వారి వివరాలతో షీ టీంని సంప్రదించి ఫిర్యాదు చేస్తే అట్టి వారి ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సూచించారు.తమ వ్యక్తిగత సమాచారం గానీ కుటుంబ సభ్యుల సమాచారం గానీ, సామాజిక మాధ్యమాలలో పెట్టకూడదని, వ్యక్తిగత ఫోటోలు డిపిలు పెట్టుకోవద్దు అని చెప్పారు. తమ వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరములు ఏటీఎం పిన్ నెంబర్లు సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దని సూచించారు మొబైల్ యాప్ లలో వచ్చినటువంటి అనవసరమైన బ్లా లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు. ఒకవేళ సైబర్ నేరాల బారిన పడిన అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 ఫిర్యాదు చేయాలని సూచించారు.విద్యార్థినిలపై ఆకతాయిలో ఇబ్బందులకు గురి చేసిన అసాంఘిక చర్యలకు పాల్పడితే పోలీసు వ్యవస్థ చూస్తూ ఊరుకోదని అట్టి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ముఖ్యంగా మైనర్లు డ్రైవింగ్ చేయకూడదని, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ గురించి వివరించారు. ప్రయాణాలలో ఎలాంటి మద్యం కానీ మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడిపిన అల్లర్లకు పాల్పడిన లేదా మహిళలను లేదా బాలికలను గాని మద్యం మత్తులో ఇబ్బందులకు గురిచేసిన చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు.యాంటీ వుమెన్ ట్రాఫికింగ్ గురించి ఉమెన్ పీసీ సుప్రజ వివరించారు.భరోసా విధులు, పనితీరు ఫోక్సో చట్టాల గురించి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి భరోసా సెంట్రల్ కోఆర్డినేటర్ జ్యోత్స్న మేడం వివరించారు. షీ టీం సిబ్బంది అరుణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువు చాలా ముఖ్యమని ,చదువుకునే సమయంలో చెడు ఆలోచనలకు తావివ్వకూడదని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దని, ప్రతి విద్యార్థిని విద్యార్థులు ధైర్యంగా ఉండాలని బాలికలను వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాసులు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ జూపూడి అనిల్ కుమార్,అధ్యాపకులు డాక్టర్ వి సాంబశివరావు, బి శ్రీనివాస్, డి రాజశేఖర్, డాక్టర్ బి హాతిరామ్, డాక్టర్ ఖాసీంషా, యం.సుమన్, డాక్టర్ పి యుగేందర్, యం వీరు, డాక్టర్ కే సుమలత, డాక్టర్ పి , ప్రభావతి దేవి, వి నాగరాజు, ఓ ఉదయ్ కుమార్, యన్ నరేష్, సంతోష్ , 200 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






# బదిలీలెక్కడ?

## ఒకేచోట ఏళ్ళతరబడి తిష్టవేసిన అధికారులు

### ఆ అధికారులకు బదీలీలు ఉండవా




**వరంగల్ జిల్లాలోని పర్వతగిరి మండల కేంద్రంలో ఏళ్ల తరబడి తిష్టవేసిన ఏవో, ఎంపిఓ, ఏపీఓ అధికారులకు బదిలీ ఎందుకు జరగడంలేదనే అంశం పై జోరుగా చర్చ కొనసాగుతుంది. ఎంపీడీవో మారినా ఈ అధికారులు ఎందుకు మారడం లేదనే అంశంపై గత కొన్ని నెలలుగా మండల కేంద్రంలో చర్చ కొనసాగడం కొసమెరుపు. మండల వ్యవసాయ శాఖ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, మండల పంచాయతీ అధికారి తదితర అధికారులు ప్రధాన శాఖల్లో ఏళ్ల తరబడి పనిచేయడంతో గ్రామాల్లో పరిచయాలు ఏర్పాటు చేసుకుని వ్యవహరిస్తున్నారు. మండల ఎంపీఓ కొంతమంది గ్రామపంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యంతో కొన్ని గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.**

ఉమ్మడి వరంగల్ బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్ ) :
రైతులు సాగు చేస్తున్న పంటలపై నిరంతరం అవగాహన కల్పించాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు తూతూ మంత్రంగా విధులు నిర్వహిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఫర్టిలైజర్ షాపుల యజమానులు యూరియా బస్తాలను రైతులకు అధిక రేటు అమ్మడం, మేమే బయట 320 రూపాయలకు కొనుగోలు చేసి మీకు 300లకు ఇస్తున్నామని, కేవలం మా దగ్గరికి రెగ్యులరుగా వచ్చే వినియోగదారులకే ఇస్తున్నామని చెప్పడం చూస్తుంటే అధికారుల వత్తాసు ఉందనిపిస్తోంది. అలాగే కొందరు ఫర్టిలైజర్ షాప్ నిర్వహకులు సర్వర్ పనిచేయడం లేదని రైతులను ఇబ్బందులకు గురిచేస్తుంటే పట్టించుకోని వ్యవసాయ శాఖ అధికారులు ఏ విధంగా పని చేస్తున్నారో చెప్పనవసరం లేదని పలువురు విమర్శించారు.ఒక చింత నెక్కొండ గ్రామంలో జరిగిన పలు రకాల ఆరోపణలకు సంబంధిత వ్యవసాయ అధికారి రైతులకు చేసిన మేలు ఏమీ లేదని రైతులు బహిరంగనే విమర్శిస్తున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఏం జరుగుతుందో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొంది. ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, సీనియర్ మేట్ ల సహకారంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా విలసిల్లుతోంది. ఈజీఎస్ పనులు చేయని వారికి మస్టర్ లో పేరు నమోదు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపించారు. ఒక మాటలో చెప్పాలంటే దొంగలకు తాళం చెవి ఇచ్చినట్లు ఉందని, ఇందుకు నిదర్శనం ఇటీవల ఎంపిక చేయబడిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో భూమిలేని రైతులకు ఆ పథకానికి ఎంపిక కాకుండా ఉండడం, భూస్వాముల పేర్లు ఈజీఎస్ లో పనిచేసినట్లుగా ఉండడం ఇందుకు నిదర్శనమని విమర్శించారు.
పర్వతగిరి మండల అధికారులు ఏళ్లకు పైగా మండలంలో కొనసాగుతుండడంతో అవినీతి, అక్రమాలు జరిగిందా లేదా అన్నది నిర్ధారించలేని పరిస్థితి దాపురించింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఓకే మండలంలో మండల అధికారిగా 2 లేదా 3 సంవత్సరాలు పనిచేయాలని ఉన్న కానీ 5 నుండి 7 ఏళ్లకు పైగా ఎలా కొనసాగుతున్నారనేది మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఈ మండల అధికారులు బదిలీ కాకుండా చేసేది దెవరు.? అధికారులకు రాజకీయ నాయకులు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల అండదండలు, ఉన్నాయని మండల ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో వీరి ప్రభావం ఉంటుందని, తక్షణమే ఈ మండలాధికారుల బదిలీల విషయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, మండల ప్రజాపతినిదులు స్పందించి బదిలీకి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సంచార జాతి మహిళపై నల్లవెల్లి వీడిసి దౌర్జన్యం..

### నివాసాన్ని అక్రమంగా కూల్చారని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

నిజామాబాద్ అర్బన్, సాక్ష్యం,
ఫిబ్రవరి 10 :
నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం నల్లవెల్లి గ్రామంలో సంచార కుల కుటుంబ నివాస గృహాన్ని కొంతమంది విడిసి పేరుతో దౌర్జన్యంగా ట్రాక్టర్ తో కూల్చి వేసారు. దాడికి పాల్పడ్డ వారిపై, వీడిసి లపై చర్య తీసుకోవాలని సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం నిజామాబాద్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంచారజాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిప్పిరి శెట్టి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాదవ్ శరత్ లు మాట్లాడుతూ నల్లవెల్లి గ్రామానికి చెందిన సంచారజాతి మహిళ చౌహాన్ లక్ష్మి కుటుంబం గత 35 సంవత్సరాలుగా నల్లవెల్లి గ్రామంలో నివసిస్తూ మా కులవృత్తి గాడిదలపై ఇసుక, మొరం, మట్టి తరలిస్తూ ఇంటి నిర్మాణాలు, ప్రభుత్వ భవనాలు, రోడ్ల నిర్మాణాలు, చెరువు కట్టల నిర్మాణంలో శ్రమజీవులుగా గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నదని,. ట్రాక్టర్, టిప్పర్లు రావడంతో వృత్తి పూర్తిగా అంతరించిపోవడంతో కూలి పని చేస్తూ జీవిస్తున్నదాని,ఆమెకు ముగ్గురు కొడుకులలో ఒకరు ఉపాధి కోసం గల్ఫ్ వెళ్ళగా ఇద్దరు కుమారులు గ్రామంలోనే పనిచేస్తూ జీవిస్తున్నారన్నారు. వారు 20 సంవత్సరాల క్రితమే నివాసం కోసం పట్టాభూమి కొనుక్కొని ఇల్లు నిర్మించుకున్నారని . అందులో భాగంగా రేకుల షెడ్డు నిర్మించుకొని అందులో నివసిస్తున్నారన్నారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా సాంబారి మురళి కుటుంబ సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీపై ఒత్తిడి తీసుకువచ్చి వారి స్థలాలకు రహదారి నిమిత్తం చౌహన్ లక్ష్మి నిర్మించుకున్న రేకుల షెడ్డును ట్రాక్టర్ తో ఈ నెల 5 వి తేదీ బుధవారం దౌర్జన్యంగా కూల్చివేశారన్నారు.. ఆ సమయంలో ఇంట్లో వారి చిన్న కోడలు సోనీ రెండు సంవత్సరాల బాలుడికి పాలు త్రాగిస్తున్న పట్టించుకోకుండా ఇంటిని కూల్చివేశారు. దీంతో బాలుడికి గొంతు భాగంలో రేకు తగిలి స్వల్ప గాయమై ప్రాణాపాయం తప్పిందన్నారు.. ప్రశ్నించిన లక్ష్మి ని గొంతు నులిమిరన్నారు. జరిగిన తోపులాటలో జాకెట్ చినిగిపోయి స్పృహ కోల్పోయి పడిపోయిందన్నారు.. రేకుల షెడ్డుకు ఆనుకొని ఉన్న టేకు చెట్టును సైతం ట్రాక్టర్ తో కూల్చివేశారని,. కులం లేని వాళ్ళ గాడుదులోల్లు చంపిన దిక్కులేని ఒంటరోళ్లు లంజలూ, లంజా కొడుకులు అంటూ సాంబారి మురళి, సాంబారి విఠల్ వారి కుటుంబ సభ్యులు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులైన పూదరి మనోహర్, తాళ్ల సాయిలు, అగ్గు జలంధర్, బండారి దామోదర్ తదితరులు బాధిత కుటుంబంపై అక్రమంగా దౌర్జన్యం చేశారన్నారు.. పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదని,. కాబట్టి చట్ట ప్రకారంగా వారిని కఠినంగా శిక్షించాలని నల్లవెల్లి గ్రామంలో సంచార జాతి కుటుంబానికి రక్షణ కల్పించి ప్రభుత్వం తరపున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాదవ్ రాజు, ఉపాధ్యక్షులు జాదవ్ నారాయణ, కార్యదర్శి లో సుధాకర్,సుధీర్, రమేష్, సాలుంకే లక్ష్మణ్,కామరెడ్డి జిల్లా నాయకులు జగన్,కృష్ణ, కార్యవర్గ సభ్యులు అజయ్, ఒడ్ కులస్తులు సంబాజీ, శ్రీకాంత్, సోనీ, విజయ, కవిత,తదితరులు పాల్గొన్నారు.






# జోరందుకున్న నామినేషన్ల ప్రక్రియ

- పట్టభద్రులకు వంద.. టీచర్స్ కు 17 నామినేషన్లు దాదాలు
- జిల్లా వ్యాప్తంగా 31574 పట్టభద్రుల ఓటర్లు ..
- 3751 టీచర్స్ ఓటర్ల గుర్తింపు

నిజామాబాద్ ప్రతినిధి, సాక్ష్యం, ఫిబ్రవరి 10 : కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ స్థానానికి 100 నామినేషన్ లు దాఖలు అయ్యాయి. చివరి రోజు సోమవారం 51 నామినేషన్ లు దాఖలు అయ్యాయి. అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి 17 నామినేషన్లు రాగా చివరి రోజు 8 నామినేషన్ లు దాఖలు అయ్యాయి. కాగా జిల్లా

MLC - Medak-Nizamabad-Adilabad-Karimnagar Graduates Council Counstituency as on 10.02.2025 pertains to Nizamabad District

| Sl. No. | District Name | Revenue Divisions | No.of Mandals | No.of PS | Polling Station from - to | Male | Female | Third Gender | Total |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Nizamabad | Nizamabad | 10 | 21 | 111 to 131 | 8816 | 5525 | 0 | 14341 |
| | | Bodhan | 10 | 11 | 132 to 142 | 3316 | 1721 | 0 | 5037 |
| | | Armoor | 13 | 16 | 143 to 158 | 7861 | 4335 | 0 | 12196 |
| Total | | | 33 | 48 | 111 to 158 | 19993 | 11581 | 0 | 31574 |

MLC - Medak-Nizamabad-Adilabad-Karimnagar Teachers Council Counstituency as on 10.02.2025 pertains to Nizamabad District

| Sl. No. | District Name | Revenue Divisions | No.of Mandals | No.of PS | Polling Station from - to | Male | Female | Third Gender | Total |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Nizamabad | Nizamabad | 10 | 10 | 71 to 80 | 1054 | 947 | 0 | 2001 |
| | | Bodhan | 10 | 10 | 81 to 90 | 391 | 310 | 0 | 701 |
| | | Armoor | 13 | 13 | 91 to 103 | 731 | 318 | 0 | 1049 |
| Total | | | 33 | 33 | 71 to 103 | 2176 | 1575 | 0 | 3751 |

వ్యాప్తంగా పట్టభద్రుల కోసం 43 పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయగా మహిళలు 11581, పురుషులు 19993 మొత్తం 31574 ఓటర్లు ఉన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ కోసం 33 పోలింగ్ కేంద్రాలలో మహిళలు 1575, పురుషులు 2176 మొత్తం 3751 ఓటర్లు ఉన్నారు. నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారికంగా విడుదల చేశారు. అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ కోసం వంద నామినేషన్లు, టీచర్స్ ఎమ్మెల్సీ కి 17 నామినేషన్లు గడువు ముగిసే నాటికి వచ్చాయి. ఈ నెల 11న నామినేషన్ల పరిశీలన, 14న నామినేషన్ ల ఉపసంహరణ అవకాశం ఉంది. ఈ నెల 27న పోలింగ్, మార్చి 3న ఫలితాలు వెలువడుతాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ కలెక్టర్ పమేల సత్పతి వెల్లడించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు బిఆర్ఎస్ దూరం కాగా బిజెపి, కాంగ్రెస్ పార్టీలు పోటీచేయనున్నాయి. స్వతంత్రులు ఎక్కువగా నామినేషన్ లు దాఖలు చేయడంతో పోటీ రసవత్తరంగా మారుతోంది.

# విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై అవగాహన..

సిరికొండ, సాక్ష్యం, ఫిబ్రవరి 10 : సిరికొండ మండల కేంద్రంలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాల%ఉ% కళాశాలలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు వజ్ఞా నవనీతచే విద్యార్థిని విద్యార్థులందరికీ వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించడం జరిగింది. చదువు, రాబోయే పరీక్షలను ఎలా ఎదుర్కోవడం,జీవితంలో లక్ష్యసాధన మొదలైన అంశాల పైన నవనీత ప్రసంగం విద్యార్థులను మరియు




తల్లిదండ్రులను ఆకట్టుకుంది. ఆమె మాట్లాడుతూ జీవితంలో లక్ష్యం లేని ప్రయాణం చేస్తే అనుకున్న గమ్యాన్ని చేరుకోలేమని, కావున ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యంతో ముందుకెళ్లి తమ తల్లిదండ్రుల కలను నెరవేర్చాలని ఆమె సూచించారు. అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థినిలతో ప్రత్యేకంగా మహిళాసాధికారత పై చర్చించి వారికున్న సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. పాఠశాల%ఉ%కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల్లో చదువు పట్ల మక్కువ పెంచడం చదువు%ఉ%పరీక్షల భయాన్ని పోగొట్టడం కొరకు వారిలో ఉండే ఆత్మనూన్యత భావాన్ని తొలగించి మనో ధైర్యాన్ని పెంపొందించడం కొరకు వ్యక్తిత్వ వికాస తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఢిల్లీలో ఓటమికి ఆప్, కాంగ్రెస్‌లదే బాధ్యత

### ఉద్ధవ్‌ఠాక్రే శివసేన నేత సంజయ్ రౌత్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(సాక్ష్యం): దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘోర పరాజయాన్ని మూట కట్టుకుంది. 27 ఏళ్ల తర్వాత కాషాయ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఇక సుదీర్ఘ అనుభవం కలిగిన కాంగ్రెస్ అయితే ఘోరంగా చతికిలపడింది. ముచ్చటగా మూడోసారి కాంగ్రెస్ జీరో సీట్లు సాధించింది. తాజాగా ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ స్పందించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి ఆప్, కాంగ్రెస్ బాధ్యత వహించాలని సూచించారు. మనమంతా ఇండియా కూటమిలో భాగస్వాములం.. కాంగ్రెస్ సీనియర్ భాగస్వామి.. అందరినీ కలుపుకుని తీసుకుని



వెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్‌కు ఉందని హితవు పలికారు. అలాగే ఆప్ కూడా బాధ్యత ఉందని చెప్పుకొచ్చారు. ఎన్నికల్లో కలిసి పోటీ చేసుంటే.. ఫలితాలు భిన్నంగా ఉండేవని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందే దీనిపై చర్చ జరగాల్సి ఉందాల్సిందని అభిప్రాయపడ్డారు. ఆప్-కాంగ్రెస్ కలిసి పోటీ చేసుంటే.. బీజేపీ గెలిచేది కాదు అన్నారు. ఇప్పుడు ఓటమికి ఆప్, కాంగ్రెస్ రెండూ కూడా బాధ్యత వహించాల్సిందేనని పేర్కొన్నారు. అయినా ఇండియా కూటమిలో ఎవరికీ అహం ఉండకూడదన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పెద్దన్న పాత్ర పోషించాలని సంజయ్ రౌత్ హితవు పలికారు. గత శనివారం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదల య్యాయి. ఈ ఫలితాల్లో బీజేపీ అధికారం చేజిక్కించుకుంది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకుంది. ఇక ఆప్‌లో కేజ్రీవాల్, మనీష్ సిసోడియా లాంటి రాజకీయ ఉద్దండులంతా ఓడిపోయారు. మాజీ ముఖ్యమంత్రి అతిషి మాత్రమే కల్కాజీ నియోజకవర్గం నుంచి స్వల్ప మెజార్టీతో గట్టెక్కారు. లిక్కర్ స్కామ్, శీష్ మహల్ అంశం ఆప్‌ను ఘోరంగా దెబ్బతీసింది. ఢిల్లీలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. బీజేపీకి 48, ఆప్‌కి 22 సీట్లు వచ్చాయి.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

## రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారుల శిక్షణ తరగతుల్లో కలెక్టర్

నిజామాబాద్, సాక్ష్యం, ఫిబ్రవరి 10 : గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను



సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. నిజామాబాద్, ఆర్మూర్ డివిజన్ల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్లో, బోధన్ డివిజన్ ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు బోధన్ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో సోమవారం వేర్వేరుగా మొదటి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధనలు తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నోటిఫికేషన్ లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరఫున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, ఓటరు జాబితాలోని పేరును అక్షరక్రమం కోసం పరిగణలోకి తీసుకుంటే ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉండదని తెలిపారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటి అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు త్వరితగతిన డైలీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్





చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో, విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఈ శిక్షణ తరగతుల్లో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, డీ.ఎల్.పీ.ఓలు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు పాల్గొన్నారు.

### నేతకాని కులానికి

# ప్రత్యేక కోటా కేటగిరి కేటాయించాలి

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 10(సాక్ష్యం) ములుగు జిల్లా ఏటూరు నాగారంలో తెలంగాణ నేతకాని మహర్ కుల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేతకాని కుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు జాడి రాంబాబు అధ్యక్షతన



అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్య నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ కుల వర్గీకరణ చేయడం జరిగింది. ఈ కుల వర్గీకరణ మా నేతకానిలకు తీవ్ర అన్యాయం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఎస్సీ నేతకాని సామాజిక వర్గం 1,33,000 జనాభా ఉందని పేర్కొనడం జరిగింది. కానీ ఇది వాస్తవం కాదు. మా నేతకాని జనాభా ములుగు జిల్లాని ఉదాహరణగా తీసుకున్నట్లయితే మంగపేట మండలంలో 4000 జనాభా,ఏటూరు నాగారం మండలంలో 7000 జనాభా,కన్నాయిగూడెం మండలంలో 7000 జనాభా,వాజేడు మండలంలో 7000 జనాభా, నూగురు వెంకటాపురం మండలంలో 7000 జనాభా,తాడువాయి మండలంలో వెయ్యి జనాభా,గోవిందరావుపేట మండలంలో 700 జనాభా,ములుగు మండలంలో 400 జనాభా,ములుగు వెంకటాపురంలో 5000 జనాభా,సుమారుగా 40,000 జనాభా ఒక్క ములుగు జిల్లాలోనే ఉంది.అంటే ప్రభుత్వం ఒక్కసారి ఆలోచన చేయాలి.రాష్ట్రవ్యాప్తంగా మెజారిటీగా బెల్లంపల్లి నియోజకవర్గం,చెన్నూరు,మందమర్రి, గోదావరిఖని,మంచిర్యాల,జగిత్యాల,భద్రాచలం,భద్రాద్రి కొత్తగూడెం,కాగజ్ నగర్ వివిధ ప్రాంతాలలో మొత్తం జనాభా 18 లక్షల పైచిలుకే. దరిదాపు ఈ నేతకాని ప్రజలు గోదావరి పరివాహక ప్రాంతంలో నివసిస్తున్నారు.దీని పై ప్రభుత్వం మరొక సారి ఆలోచన చేసి, మా నేతకాని ప్రజానీకాన్ని రీ సర్వే చేసి మా నేతకాని సమాజానికి న్యాయం చేయగలరు. ఈ ఎస్సీ వర్గీకరణ మూడు విభాగాలు చేశారు దానిలో మా నేతకాని సామాజిక వర్గాన్ని మూడవ కేటగిరీలో చేర్చడం వలన పూర్తి స్థాయిలో మా నేతకాని ప్రజలు అన్యాయాన్ని ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుంది.మూడో కేటగిరీలోకి చేర్చడం వలన మా నేతకాని సమాజానికి అభివృద్ధి గాని,సంక్షేమ ఫలాలు కానీ అందే అవకాశం లేదు.కావున నేతకాని కులానికి ప్రత్యేకమైనటువంటి ఒక కేటగిరీని కల్పించండి.

అప్పుడు వారికి న్యాయం జరుగుతుంది తప్ప ఇప్పుడు చేసినటువంటి వర్గీకరణను అలానే ఉంచినట్లయితే తీవ్ర నష్టానికి గురి కావడం జరుగుతుంది.పూర్తి స్థాయిలో దీనిపై ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి మా నేతకాని జనాభాకి తగ్గట్టు వారికి రిజర్వేషన్లు కల్పించి,తగు న్యాయం చేయగలరని,అదే విధంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా మా నేతకాని సమాజానికి రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ప్రత్యేక కార్పొరేషన్ ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఇట్టి హామీని ప్రభుత్వం తక్షణమే మాకు మంజూరు చేసి,మా నేతకానిలా పక్షాన నిలబడి మాకు న్యాయం చేయండి అని ప్రభుత్వాన్ని డిమాండు చెయ్యడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు బక్కయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం కాంతారావు,రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు కుమ్మరి చంద్రబాబు, రాష్ట్ర నాయకులు కొండగొర్ల పోచయ్య,ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి రాంబాబు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీకాంత్,జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ జాడి బోజారావు, ఐనకెరి నాగార్జున్, జిల్లా నాయకులు సునరకని శ్రీరాములు,జనగం శనేశ్వర్ రావు,కుమ్మరి వెంకట్, కావిరి రాంబాబు, సోదరి వెంకటేష్, కుమ్మరి సంతోష్, జాడి నరేష్, బెడిక లక్ష్మయ్య వివిధ మండలాల నేతకాని కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం...

సాక్ష్యం న్యూస్ నారాయణఖేడ్... ఈరోజు నారాయణఖేడ్ పట్టణంలోని వరిహపంక్షన్ హాల్ లో బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ





కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ ఎంపీ బిబి పాటిల్,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ కుమార్ గౌడ్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ పైతర కృష్ణ రెడ్డి మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రెండు ఉపాధ్యాయ, ఒక్క పట్టభద్రుల అభ్యర్థులను గెలిపించాలని. ఢిల్లీ ఫలితాల మాదిరిగా ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కూడా ఈజీ గా ఉంటుందని రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పత్రి రామకృష్ణ,అసెంబ్లీ కన్వీనర్ రజినీకాంత్,జిల్లా నాయకులు శేరికర్ అరుణ్ రాజ్, మారుతీ రెడ్డి,సాయిరాం,బీజేపీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్ కురుమ, రాజశేఖర్ గౌడ్, అనిల్ రెడ్డి..

# డిచ్పల్లి ఖిల్లా రామాలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

### ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుక

### హాజరైన ఎమ్మెల్యే భూపతిరెడ్డి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.

డిచ్పల్లి (సాక్ష్యం): డిచ్పల్లి కిల్లా రామాలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.



డిచ్పల్లి మండల పరిధిలోని ఖిల్లా డిచ్పల్లి గ్రామంలో గల పురాతన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం భక్తులతో సందడిగా దర్శనమిచ్చింది. ఆలయ కమిటీ,వీడీసీ సభ్యులు సంయుక్తంగా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సోమవారం శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని శోభాయ మానంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఆలయ అర్చకులు భాజా భజంత్రీల నడుమ ఆలయం నుంచి కళ్యాణ మండపానికి ఊరేగించారు. అనంతరం స్వామివారి వివాహ మహోత్సవ కార్యక్రమాన్ని వేదమంత్రోచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి, పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి స్వామివారి కళ్యాణ వేడుకల్లో పాల్గొని భక్తి ప్రపత్తులు చాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. పురాతన శిల్పకళ సంపదతో అశేష భక్త జనాన్ని ఆకర్షిస్తున్న ఖిల్లా డిచ్పల్లి రామాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలు పర్యాటక అభివృద్ధికి అనుకూలంగా ఉన్నాయని చెప్పారు. పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సహకారం అందించాలని పటేల్ రమేష్ రెడ్డిని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం రమేష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా డిచ్పల్లి రామాలయం అపూర్వ శిల్పకళ సంపదకు నిలయంగా మారిందని ఈ ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ వేడుకల్లో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, టీపీసీసీ కార్యదర్శి కాటిపల్లి నగేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్ ఆలయ కమిటీ చైర్మన్ జంగం శాంతయ్య, మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి, ఆలయ ధర్మకర్త గజవాడ రామ్ దాస్, మాజీ సర్పంచ్ భూస సుదర్శన్ తో పాటు ఇతర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మరోమారు ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

### రాజేంద్రనగర్‌లో రెండు హోటళ్లలో అపరిశుభ్రత కాలం చెల్లిన పదార్థాలతో వంటకాలు

హైదరాబాద్,ఫిబ్రవరి10(సాక్ష్యం): వివిధ రకాల వంటకాలకు బ్రాండ్ అయిన హైదరాబాద్‌లో రోజు రోజుకు ఆహార కల్తీ ఘటనలు పెరిగిపోతున్నాయి. నిత్యం ఏదో ఒక చోట ఫుడ్ కల్తీ ఘటనలు వెలుగు చూస్తున్నాయి. బిర్యానీలో బల్లి.. సాంబార్‌లో బొద్దింక వంటి వార్తలు నిత్యం వినిపిస్తున్నాయి. ధనార్జనే లక్ష్యంగా కొందరు హోటల్ల నిర్వాహకులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కుళ్లిన కూరగాయలు.. ఎక్స్‌పైరీ అయిన పదార్థాలతో వంటలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో బయట ఫుడ్ తినాలంటేనే నగరవాసులు జంకే పరిస్థితి తలెత్తింది. ఆహార కల్తీ ఘటనలు రోజు రోజుకు పెరిగిపోతుండటం తో ఫుడ్ సేఫ్టీ అధికారులు దూకుడు పెంచారు. నగరంలో నిత్యం ఏదో ఒక చోట తనిఖీలు చేయడంతో పాటు.. కస్టమర్ల నుంచి ఫిర్యాదు వచ్చిన వెంటనే అక్కడి వెళ్లి సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే సోమవారం హైదరాబాద్ సిటీలోని పలు ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేశారు. రాజేంద్ర నగర్‌లోని ది ఫోర్ట్, డెలిష్ బై హోమ్స్ కిచెన్ రెస్టారెంట్‌లలో అధికారులు చెక్ చేశారు. తనిఖీల్లో భాగంగా.. రెండు హోటల్స్ ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించట్లేదని అధికారులు గుర్తించారు. కిచెన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో పాటు.. కుళ్లిపోయిన కూరగాయలు వాడుతున్నట్లు గుర్తించి హోటల్ నిర్వాహకులపై అధికారులు మండిపడ్డారు. ఏకంగా కిచెన్‌లో బొద్దింకలు తిరుగుతుండటంతో చూసిన అధికారులు.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెస్టారెంట్లో గడువు ముగిసిన ఫుడ్ ఇన్గ్రీడియంట్స్ వాడుతున్నట్లు గుర్తించిన అధికారులు వాటిని సీజ్ చేశారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడంతో రెస్టారెంట్ నిర్వాహకులకు ఫుడ్ సేఫ్టీ అధికారులు నోటీసులిచ్చారు. ఇకపై ఇలాంటి మళ్లీ పునరావృతం అయితే సీరియస్ యాక్షన్ తీసుకుంటామని హెచ్చరించారు. ఫుడ్ కల్తీ చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడొద్దని వార్నింగ్ ఇచ్చారు ఫుడ్ సేఫ్టీ అధికారులు.

# బ్రహ్మాజీవాడి ఘటన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి...

## ఎస్సీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

కామారెడ్డి, సాక్ష్యం, ఫిబ్రవరి 10 :

నిందితులను 24 గంటల్లో అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, కమిషన్ చైర్మన్ బట్టి వెంకటయ్య అన్నారు. కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని బ్రహ్మాజీ వాడి గ్రామంలో జరిగిన సంఘటనపై నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బ్రహ్మాజీ వాడి గ్రామానికి వెళ్లి కూరెల్లి రమేష్ ను వివరాలను అడిగి



తెలుసుకున్నారు. అనంతరం □□□□□ కేంద్ర□ంలో□ ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ కూడా దళితులపై అవమానకర ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల కోసం ఎన్నో చట్టాలు తీసుకువచ్చిన అవి అమలుకు రాకపోవడం చాలా బాధాకరమన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లకు జరిగిన ఘటనపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. కామారెడ్డి పట్టణానికి కేక వేసిన దూరంలో ఉన్న బ్రహ్మాజీ వాడి గ్రామంలో దళితులపై విచక్షణ రహితంగా ఘటన జరగడం సిగ్గుచేటు అన్నారు. గ్రామంలో మహిళలను కూడా చూడకుండా అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణం అన్నారు. అనంతరం ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులుతో ఫోన్లో మాట్లాడారు. బ్రహ్మాజీ వాడిలో జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా ఎలాంటి పైరవీలకు చోటు ఇవ్వొద్దన్నారు. బాధితులకు సరైన న్యాయం జరగకపోతే ఎస్సీ ఎస్టీ కమిషన్ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తోల గంగారం, గౌరవ అధ్యక్షులు మల్లన్న, ప్రధాన కార్యదర్శి గైని రాజు, చిట్యాల లింగం అంబేద్కర్ సంఘం నాయకులు, దళిత సంఘం నాయకులు, పాల్గొన్నారు.

# పోచారం మున్సిపాలిటీలోని జయపురి కాలనీ అక్రమ నిర్మాణాలపై హైడ్రాకు ఫిర్యాదు

హైదరాబాద్ (సాక్ష్యం):

పోచారం మున్సిపాలిటీలోని ఘట్కేసర్ ఔటర్ రింగ్ రోడ్డు పక్కన ఉన్న సర్వీస్ రోడ్డుకు ఆనుకుని ఉన్న జయపురికాలనీ సర్వే నెంబర్ 563, 559 లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు, రోడ్లు,పార్కు స్థలాల కబ్జాలపై పలువురు కాలనీ ప్లాట్ల యజమానులు సోమవారం హైడ్రా





ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితులు, ప్లాట్ల యజమానులైన సీనియర్ పాత్రికేయుడు మామిడి సోమయ్య, అడ్వకేట్ ఏనుగు రామారావు, జగదీష్ కుమార్, లలిత, శ్రీనివాస్ తదితరులు హైడ్రా కమీషనర్ ఏవీ రంగనాథ్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. 1968లో ఘట్కేసర్ గ్రామ పంచాయతీ అనుమతితో చేసిన 56.35 ఎకరాల జయపురి కాలనీ లే-అవుట్ పై ఇటీవల కన్నేసిన కొందరు భూకబ్జాదారులు, రియల్టర్లు,స్థానిక రాజకీయ నాయకులు కాలనీలోని పబ్లిక్ రోడ్లను, పార్కు స్థలాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వారు ఫిర్యాదు చేశారు. తాము ఆ కాలనీ లే-అవుట్ లో 2004-2005లో ప్లాట్లు కొనుగోలు చేశామని, భూకబ్జాదారులు పబ్లిక్ రోడ్ల ఆక్రమణలతో పాటూ తమ ప్లాట్లను కూడా కబ్జా చేస్తూ కాలనీలోకి తమను రానివ్వకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. స్థానిక రాజకీయ నాయకులు,రియల్టర్లు, బిల్డర్లయిన సింగిరెడ్డి రాంరెడ్డి, కోలా మహేష్, దుర్గారెడ్డి, బాబా,మాధవరెడ్డి, వెంకటేశ్వర రావు తదితరులు జయపురి కాలనీ ప్లాట్లను, రోడ్లు,పార్కులను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని వారు ఫిర్యాదు చేశారు. దీనిపై తాము స్థానిక మున్సిపల్ కమీషనర్ కు, పోచారం పోలీసులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని, దీంతో ఆక్రమణలకు అడ్డూ అదుపు లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి రోడ్లు, పార్కులను, పేదల ప్లాట్లను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని వారు హైడ్రా కమీషనర్ ను కోరారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి

## పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి

వరంగల్, 10 ఫిబ్రవరి(సాక్ష్యం న్యూస్):

సోమవారం గీసుకొండ మండలం ఊకల్ క్రాస్ రోడ్డులోని ఎస్ ఎస్ గార్డెన్ లో సంగెం గీసుగొండ మండలాలు మరియు వరంగల్ కార్పొరేషన్ 15,16,17 డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ,టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య , కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి పాల్గొని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు బీసీ కులగణన,ఎస్సీ వర్గీకరణ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల పై దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. బీసీల దశాబ్దాల పోరాటం బీసీ కులగణన మాదిగల చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ బిల్లును కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగినది అని అన్నారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ వర్గాలకు కులగణన పట్ల ఇచ్చిన హామీని తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంది అని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి, విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన తీసుకెళ్లి, స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమేలక్ష్యంగా పనిచేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుంది అని,తెలంగాణ ప్రభుత్వం సామాజిక,



ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే' పేరుతో కుల గణన కార్యక్రమం పగడ్బందీగ నిర్వహించింది అన్నారు.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చారిత్రాత్మకమని,దామాషా ప్రకారం సమన్యాయం, సామాజిక న్యాయం కోసం ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందే విధంగా ఏబిసిడి వర్గీకరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. పార్టీలో 10 సంవత్సరాలు కష్టపడిన వారికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలుకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు.గత 10 సంవత్సరాల బి ఆర్ స్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రముగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించడమే కాకుండా నిరుపేదలకు అందించాల్సిన కళ్యాణ లక్ష్మి పథకం, సీఎంఆర్ఎఫ్ లో కూడా అవినీతికి పాల్పడిందని అన్నారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు,సన్న వడ్లకు 500 రూ బోనస్, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 55 వేల పైగా ఉద్యోగాలు ఇచ్చామని, అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నారు.రాష్ట్రంలో కులగణన సర్వే నిర్వహిస్తే కేసీఆర్, ఆయన కుటుంబం సహా ఆ పార్టీ నేతలు కొందరు వివరాలు ఇవ్వలేదని మండిపడ్డారు,వీరంతా ఎందుకు సర్వేలో వివరాలు నమోదు చేయలేదో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య మాట్లాడుతూ...... కుల గణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలను అసెంబ్లీలో ప్రవేశ పెట్టి తీర్మానం చేయటం కాంగ్రెస్ పార్టీ మార్క్ విజయమన్నారు. దీనికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు కుల గణన, ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వంనిర్ణయం తీసుకోవటంసహసోపేతమైనది అని ఈ సందర్భంగా అభివర్ణించారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు కుల గణన పై సర్వే చేసి పూర్తి చేశామని ఈ సందర్భంగా తెలిపారు.

కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తల కృషి వల్లే కాంగ్రెస్ జెండా ఎగిరిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో నాయకులు ఎన్ని కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచే సినా మొక్కవోని ధైర్యం, ఆత్మ విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. కష్టపడే కార్యకర్తలకు తప్పకుండా ఎన్నికల్లో ప్రాధాన్యత ఉంటుందని, ప్రజామోదం ఉన్న నేతలనే ఈ ఎన్నికల్లో ఎన్నుకోవాలనిపిలుపునిచ్చారు.

కార్యకర్తలు అందరూ క్రమశిక్షణ పాటించాలని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని, గెలుపు కోసం సమిష్టి కృషి చేయాలని కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటామని, ప్రతి ఒక్కరికీ పార్టీ సమయాన్ని బట్టి అవకాశాలుకల్పిస్తుందనిఅన్నారు. అలాగే బి. ఆర్. ఎస్ పార్టీ చేసే అబద్ధపు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు.

# ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయం

## మరిపెడ తహశీల్దార్ సైదులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 సాక్ష్యం న్యూస్

ప్రగతి సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించడం అభినందనీయం అని మరిపెడ మండల తహశీల్దార్ సైదులు అన్నారు.సోమవారం మహబూబాబాద్



జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక ఆడిటోరియంలొ ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించారు.

ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మరిపెడ తహశీల్దార్ సైదులు, అతిథులుగా మెడికల్ ఆఫీసర్ గూగులోత్ రవి, ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ లు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంప్ ను ప్రారంభించారు. ఈసందర్భగా వారు మాట్లాడుతు ప్రగతి సేవాసమితి ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత ముప్పై ఏండ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆర్థిక అక్షరాస్యత కోసం పనిచేస్తుందని తెలిపారు. ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రగతి సేవాసమితి ఆర్థిక అక్షరాస్యత తోపాటు విద్య, వైద్యం, వృత్తి నైపుణ్య శిక్షణతోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిభిరంలొ 68 మందికి పరీక్షలు చేయగా 34మంది ని శంకర కంటి ఆసుపత్రి



హైద్రాబాద్ కు ఆపరేషన్ కోసం పంపామని తెలిపారు.ఈకార్యక్రమంలో ప్రగతి సేవా సమితి తొర్రూరు క్లస్టర్ కో ఆర్డినేటర్ ఐనాల పరశు రాములు, శంకర కంటి ఆసుపత్రి క్యాంప్ కో ఆర్డినేటర్ శివగంగ, ప్రగతి సేవాసమితి మండల కో ఆర్డినేటర్ జినక సువార్త,ఏరియా కో ఆర్డినేటర్ బాషిపంగు వీరబాబు,తాళ్ళఊకల్ కో ఆర్డినేటర్ తప్పేట్ల సతీష్,మరిపెడ కో ఆర్డినేటర్ వెంకటరమణ, గాలివారీగూడెం కో ఆర్డినేటర్ ఈదుల మహేశ్వరీ, అబ్బాయిపాలెం కో ఆర్డినేటర్ జినక క్రిష్ణమూర్తి,యల్లంపేట కో ఆర్డినేటర్ నలబోతు విజయ, గుండంరాజుపల్లి కో ఆర్డినేటర్ బర్పటి సంధ్య, శంకర కంటి ఆసుపత్రి సిబ్బది అర్చన,సోనమ్, ప్రాన్స్, దివ్య, రిషాద్,పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు మండల మాల మహానాడు నూతన కార్యవర్గం ఎన్నిక

మణుగూరు సాక్ష్యం న్యూస్

మాల మహానాడు ముఖ్య కార్యవర్గ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి మండలంలోని మాల మహానాడు పెద్దలు పాల్గొని మణుగూరు మండల మాల మహానాడు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ సలహాదారుడుగా మద్దెల భద్రయ్య, కన్వీనర్ గా వేర్పుల నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ లు దాసరి వెంకట్, వేర్పుల సురేష్, ప్రధాన కార్యదర్శిగా బూర్గుల సతీష్, కోశాధికారిగా చింతమల్ల రమేష్, ఉపాధ్యక్షులుగా బూర్గుల సంజీవరావు, సబ్బతి యేసురత్నం, ముల్క నరేష్, సహాయ కార్యదర్శులుగా వేమూరి రవి, పప్పుల ప్రసాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా తోట ప్రసాద్, చెలికాని రామకృష్ణ, ఉల్లోజు బాబురావు (బాబీ) లను ఎన్నుకున్నారు. సమావేశంలో నరేష్ మాట్లాడుతూ మాలలకు ఎటువంటి ఆపద వచ్చిన మాల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సహించేది లేదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు నన్ను గౌరవించి పదవి ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా రుణపని ఉంటానని క్రమశిక్షణతో అందరితో మమేకమై అందరి ప్రేమ అభిమానాలు పొందుతానని ఆయన వెల్లడించారు.అనంతరం కార్యదర్శి బూర్గుల సతీష్ మాలలు



సామాజిక వర్గం గురించి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని అలాగే మాలల అభ్యున్నతకు తోడ్పడుతానని అన్ని గ్రామాల మాలలను ఏకం చేసి ముందుకు సాగుతామని ఆయన సూచించారు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా కమిటీ దృష్టికి తీసుకోవచ్చు సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు ఈ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దాసరి ఏసురత్నం, కందుకూరి యాకోబు, రామకృష్ణ, గొడిశాల నాగమళ్ళ తదితరులు పాల్గొన్నారు.

# కాషాయం జండా గల్లీలో ఎగిరేవరకు విశ్రామించవద్దు...

## నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపల్ సూర్య నారాయణ

నిజామాబాద్ అర్బన్ , సాక్ష్యం, ఫిబ్రవరి 10 :

భారతీయ జనతా పార్టీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సి ఎన్నికల వర్క్ షాప్ కార్యక్రమానికి



ముఖ్య అతిథిగా ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గారు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాదు, మెదక్ పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సి ఎన్నికలు కార్యకర్తలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు ఢిల్లీలో ఎగిన కాషాయ జెండా గల్లీలో ఎగిరేవరకు ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా పని చేయాలనీ పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం నిరుద్యోగులను నిండా ముంచాయని అన్నారు గత ప్రభుత్వం లక్ష ఉద్యోగాలు ఇస్తాం అంటే కాంగ్రెస్ రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఒక్క నోటిఫికేషన్ కొత్తగా వేసిన దాఖలాలు లేవు అన్నారు. గత ప్రభుత్వం 3 వేల నిరుద్యోగ భృతి అంటే కాంగ్రెస్ 4 వేలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశాయన్నారు, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ లో ఏ ఒక్క హామీ నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం అయిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పై ప్రశ్నిస్తే కాంగ్రెస్




కేసులు పెడుతుందని మండిపడ్డారు 317 జీవో, ప్రమోషన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ విషయంలో ఉద్యోగులు నానా ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు లేదన్నారు. ప్రశ్నించే గొంతుకలైన పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి అంజి రెడ్డిని, టీచర్ ఎమ్మెల్సి అభ్యర్థి మల్కా కొమురయ్యను భారీ మెజారిటీతొ గెలిపించె దిశగా కార్యకర్తలు పని చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కుల చారి గారు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, ఇందూరు బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ కొండా ఆశన్న గారు, అసెంబ్లీ కో కన్వీనర్ నారాయణ యాదవ్ గారు,మండల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12 వరకు వారణాసిలోకి వాహనాల ప్రవేశం నిషేధం

వారణాసి :

వారణాసిలో భారీ ట్రాఫిక్ జామ్ దృష్ట్యా ఫిబ్రవరి 12వరకు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి వచ్చే వాహనాలను పరిపాలన నిషేధించింది. యుపీ-65కాకుండా వేరే ఏ నంబర్ ప్లేట్ ఉన్న వాహనాలను నగరంలోకి అనుమతించడం లేదు. వ్యాపారుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, వ్యాపార కార్యకలాపాలలో నిమగ్నమైన ట్రక్కులు, వాహనాలను అర్ధరాత్రి 12గంటల నుండి తెల్లవారుజామున 4గంటల వరకు విశ్వేశ్వర్‌గంజ్మండి, పహాడియా మండిలకు వెళ్లడానికి అనుమతిస్తున్నారు.



# పద్మశాలీల సంక్షేమానికి కృషి

## కులగణనపై రాద్ధాంతం వద్దు
## రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ ఈరవత్రి అనిల్

నిజామాబాద్ (సాక్ష్యం): కాంగ్రెస్ ప్రభుత్వం పద్మశాలీల సంక్షేమానికి సముచిత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ ఈరవత్రి అనిల్ కుమార్ అన్నారు. కులగణన శాస్త్రీయంగా జరిగినా ప్రతిపక్షాలు రాద్ధాంతం చేయడం సిగ్గుచేటని అన్నారు.నగరంలోని పద్మశాలి కల్యాణ మండపంలో జాతీయ చేనేత ఐక్య వేదిక జిల్లా కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారమహొత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్ అతిథులుగా హాజరయ్యారు.అనంతరం చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు




వీరమోహన్, అతిథుల సమక్షంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తన్నీర్ శ్రీనివాస్, మెరుగు శ్రీనివాస్ లతో పాటు కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఈరవత్రి అనిల్ మాట్లాడుతూ చేనేత రంగానికి కాంగ్రెస్ సర్కార్ చేయూతనిస్తుందన్నారు. త్వరలోనే చేనేత తదితర సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. చేనేత కార్మికుల సంక్షేమానికి, వారి కష్టాలు దూరం చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. మాటలు తప్ప గత ప్రభుత్వాలు పద్మశాలీలకు ఏమీ చేయలేదని, ఎంపీగా అర్వింద్ ను గెలిపించినా ఆయన పద్మశాలీలకు చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. దేశంలోనే తొలిసారి ఎక్కడా లేని విధంగా రాహుల్ గాంధీ సూచనల మేరకు బీసీలకు న్యాయం చేసేందుకు రేవంత్ సర్కార్ రాష్ట్రంలో కులగణన చేసిందని ఆయన తెలిపారు.కులగణన చేయని బీజేపి ప్రస్తుతం కాంగ్రెస్ సర్కార్ ను విమర్శించడం శోచనీయమని అన్నారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కులగణన ఎందుకు చేయలేదో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.అనంతరం మాజీ రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనంద్ భాస్కర్ మాట్లాడుతూసంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక పద్మశాలి సమాజం అని అన్నారు.నిరంతరం చైతన్య వంతంగా ఉండి చేనేత రంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత పద్మశాలీలందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు దీకొండ యాదగిరి, జిల్లా అధ్యక్షులు బిజ్జు దత్తాద్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్గం హన్మాండ్లు, పద్మశాలి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరి, జిల్లా పద్మశాలి సంఘం సలహాదారులు రాపెల్లి గురుచరణం తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో చేనేత ఎక్స్‌పోల నిర్వహణ

మంత్రి సవితతో చికాగో ప్రతినిధుల ఆహ్వానం

అమరావతి,ఫిబ్రవరి10(సాక్ష్యం): ఏప్రిల్ లో చికాగో లో పురుద్యూ యూనివర్సిటీ, జీఎస్ఏ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబోయే జీఎస్ఏ గ్లోబల్ మిల్లెట్స్ ఎక్స్‌పోలో పాల్గొనాలని మంత్రి సవితను అక్కడి ప్రతినిధి బృందం సభ్యులు ఆహ్వానించారు. ఈ మేరకు మంత్రి సవితకు చికాగో ప్రభుత్వ ప్రతినిధి లా షాన్ కె.ఫోర్డ్ ఆహ్వాన పత్రిక అందజేశారు. రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవితను అమెరికాలోని చికాగో రాష్ట్ర ప్రతినిధులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సవితతో చికాగో రాష్ట్ర ప్రతినిధులు చర్చించారు. అమెరికాలో చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించడంపై తమవంతు సాయమందిస్తామన్నారు. ఇందుకోసం పలు రాష్ట్రాల్లో చేనేత ఎక్స్ పో లు నిర్వహిస్తామన్నారు. పురుద్యూ యూనివర్సిటీ ఆధ్వర్యంలో చేనేత వస్త్రాల డిజైన్ల తయారీపై ఆంధ్రప్రదేశ్ చేనేతలకు శిక్షణ కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత స్పందిస్తూ, అమెరికాలో చేనేత ఎక్స్ పోల నిర్వహణపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళతామన్నారు. నేతన్నలకు నూతన డిజైనింగ్ శిక్షణివ్వడానికి ముందుకొచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ ప్రభాకర్, డాకర్టర్ రాజీవ్, డాక్టర్ మహ్మద్ తాజ్ ముల్ హుస్సేన్, విశ్వభారతి, కె.కృష్ణమూర్తి, తిరునగరి జ్యోత్న్న తదితరులు పాల్గొన్నారు. జారీచేసిన వారు : రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖామాత్యుల వారి కార్యాలయం

## తునిలో బాలుడి కిడ్నాప్

గాలింపు చేపట్టిన పోలీసులు

కాకినాడ,ఫిబ్రవరి10(సాక్ష్యం): కాకినాడ జిల్లాలోని తునిలో పరమేశ్ అనే బాలుడి కిడ్నాప్ తీవ్ర కలకలం రేపింది. భాష్యం స్కూల్ లో ఒకటవ తరగతి చదువుతున్న బాలుడుని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకుని వెళ్లారు. ఈ రోజు ఉదయం 8 గంటలకు బాబుకి టానిక్ పట్టించాలని చెప్పి.. పాఠశాల నుంచి బయటకు తీసుకొచ్చారు సదరు దుండగులు. ఇక, మధ్యాహ్నం లంచ్ బాక్స్ పట్టుకుని స్కూల్ కి పేరెంట్స్ వెళ్లారు. పాఠశాలలో తమ కొడుకు లేకపోవడంతో ఒక్కసారిగా ఆ తల్లిదండ్రులు షాక్ అయ్యారు. ఇక, స్కూల్ మొత్తం గాలించినప్పటికి బాలుడి ఆచూకీ కనిపించకపోవడంతో పాఠశాల యాజమాన్యాన్ని నిలదీయగా టానిక్ పట్టించాలని చెప్పి.. కొందరు వచ్చి తీసుకెళ్లారని తెలపడంతో.. తక్షణమే, తుని పోలీసులకు బాలుడి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. దీంతో, కేసు నమోదు చేసుకున్న పోలీసులు బాబు ఆచూకీ కోసం గాలిస్తున్నారు.. అసలు ఎవరో తెలియకుండా స్కూల్ నుంచి బాబుని ఎలా బయటికి పంపించారని తల్లిదండ్రులు భాష్యం స్కూల్ యాజమాన్యాన్ని ప్రశ్నిస్తున్నారు. కాగా, తుని బాలుడు కిడ్నాప్ కేసును పోలీసులు వేగవంతం చేశారు. ఇద్దరు వ్యక్తులు స్కూటర్ పై స్కూల్ కి వచ్చి బాబును తీసుకుని వెళ్లినట్టు గుర్తించారు. బాబు తండ్రికి ఆర్థిక లావాదేవీలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో విచారణ చేస్తున్నారు. బాలుడిని తీసుకుని వైజాగ్ వైపు వెళ్లినట్లుగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులతో విభేదాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలోనూ ఎంక్వైరీ చేస్తున్నారు. తల్లితండ్రులు అనుమతి లేకుండా బాబుని స్కూల్ నుంచి పంపించిన టీచర్లను సైతం పోలీసులు విచారణ చేస్తున్నారు.

## డేటా అనుసంధానం వేగవంతం చేయాలి

**శాంతిభద్రతల పరిరక్షణలో విస్తృతంగా సీసీ కెమెరాలవినియోగం**

**వాట్సాప్ గవర్నెన్స్‌లో మరిన్ని సేవలు అందుబాటులోకి రావాలి**

**ఆర్టీజీఎస్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

అమరావతి,ఫిబ్రవరి10(సాక్ష్యం):
ప్రభుత్వ శాఖల మధ్య డేటా అనుసంధాన ప్రక్రియ వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో సోమవారం రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్)పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..అన్ని శాఖల మధ్య ఉన్న డేటాను ఆర్టీజీఎస్‌తో అనుసంధానం చేసే పనుల్లో మరింత వేగం పెరగాలని సూచించారు. డేటా మొత్తం ఒక చోటుకు చేర్చి డేటాలేక్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రభుత్వ సేవలు మరింత వేగంగా, మెరుగ్గా అందించేందుకు వీలుంటుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డీప్ టెక్నాలజీ లాంటి సాంకేతికతలను ఉపయోగించుకుని డేటాను విశ్లేషించుకుని ఆయా శాఖల పనితీరు మెరుగుపరచడానికి దోహదపడేలా ఆర్టీజీఎస్ సాంకేతిక సహకారం అందించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సులభంగా సేవలు అందించగలమని, ప్రస్తుతం అందిస్తున్న సేవలతో పాటు అదనంగా ఏం అందించగలమో పరిశీలించాలని ఆదేశించారు. వాట్సాప్ గవర్నెన్స్ వినియోగించేవారికి సాంకేతిక అవరోధాలు లేకుండా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. ? శాంతిభద్రతల పరిరక్షణకు విస్తృతంగా సీసీ కెమెరాలు?రాష్ట్రంలో ఇప్పటివరకు 14,770 సీసీ కెమెరాలను వినియోగంలో ఉన్నాయని, శాంతి భద్రతల పర్యవేక్షణ, నేరస్థులను పట్టుకోవడంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ తదితర సాంకేతికను ఉపయోగించుకోవాలన్నారు. నేరస్తులను గుర్తించేందుకు సీసీ కెమెరాలు కీలక పాత్రపోషిస్తాయన్నారు. నేరం జరిగిన వెంటనే సమీప పోలీసు స్టేషన్ ఉన్నతాధికారికి అలర్ట్ మెసేజ్ వెళ్లి, నేరస్థులు పారిపోకుండా పట్టుకునేందుకు సీసీ కెమెరాలు సహాయపడేలా రూపకల్పన చేయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్లపైన కూడా ముందుగానే నిఘా పెట్టి, నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్టీజీఎస్ సీఈఓ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ ఆర్టీజీఎస్ చేపడుతున్న వివిధ కార్యక్రమాలు ఏఏ దశల్లో ఉన్నాయో ముఖ్యమంత్రికి వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను విస్తృతంగా వినియోగించుకోవడానికి గూగుల్ సంస్థ సహకారం అందిస్తోందని చెప్పారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్త, సీఎం కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న, సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాంశు శుక్లా, జీఎస్ డబ్ల్యూ డైరెక్టర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డూ ఆరోపణలతో ఇరుక్కున్న బాబు

**బయట పడేందుకు నానా తంటాలు: అంబటి**

గుంటూరు,ఫిబ్రవరి10(సాక్ష్యం): తిరుమల లడ్డూపై ఆరోపణలు చేసి చంద్రబాబు ఇరుక్కుపోయారని వైఎస్సార్సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఈ విషయమై సోమవారం అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడారు.'తిరుపతి లడ్డూ వ్యవహారం నుంచి బయటపడడానికి బాబు ప్రయ యత్నిస్తున్నారు. రాజకీయంగా లబ్ది పొందడానికే చంద్రబాబు తిరుపతి లడ్డూపై ఆరోపణలు చేశారు.
లడ్డూలో జంతువుల కొవ్వు ఉందని అబద్ధం చెప్పారు. తిరుమల లడ్డూకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉంది.తిరుమల లడ్డూల తయారీకి నెయ్యి సరఫరాకు ఒక పద్ధతి ఉంది.ఏఆర్ డెయిరీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాకే నెయ్యి సరఫరా ప్రారంభించారు. టెస్టుల్లో ఫెయిలైన ట్యాంకర్లను వెనక్కి పంపుతారు. వైఎస్ జగన్‌హయాంలోనూ ట్యాంకర్లను వెనక్కి పంపారు.దైవాన్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబు రాజకీయంగా లబ్ది పొందాలనుకున్నారని అంబటి రాంబాబు అన్నారు. చంద్రబాబు నాయుడు అబద్దాలకు అంతులేకుండా పోయిందని వైసిపి మాజీ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. కూటమి సర్కార్ పై మంత్రి రాంబాబు మండిపడ్డారు. అబద్దాలు, మోసాలతో కాలయాపన చేస్తున్నారని ఆరోపణలు చేశారు. జగన్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కారు కూతలు కూస్తున్నారని, 9 నెలల్లో చంద్రబాబు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శలు గుప్పించారు. ఇప్పుడు ఎవరి కాలర్ పట్టుకోవాలి, ఎవరి మెడ పట్టుకోవాలని ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగులకు 1వ తేదీనే జీతాలు పడుతున్నాయా? ఉద్యోగాలు ఇస్తామని చెప్పి? ఉన్న ఉద్యోగాలను పీకేస్తున్నారని బాధను వ్యక్తం చేశారు.

# స్వర్ణాంధ్ర విజన్-2047 లో భాగస్వాములు కావాలి

**గత ప్రభుత్వ అక్రమాల్లో విచారణకు సహకరించాలి**

**ఒక్కరైతు కూడా ఆత్మహత్య చేసుకోకూడదన్నదే లక్ష్యం**

**హార్టికల్చర్, ప్రకృతి సాగుకు బ్యాంకులు మద్దతుగా నిలవాల**

**అన్నదాతల బాగు కోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలి**

**చిన్నతరహా పరిశ్రమలకు ఇతోధికంగా రుణాలు అందించాలి**

**బ్యాంకర్ల సమావేశంలో సిఎం చంద్రబాబు వెల్లడి**

అమరావతి,ఫిబ్రవరి10(సాక్ష్యం):
స్వర్ణాంధ్ర విజన్-2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలని ఎస్ఎల్‌బీసీ సమావేశంలో బ్యాంకర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాల వ్యవహారంలో దర్యాప్తు సంస్థలకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'ప్రజల ఆహార అలవాట్లు చాలా మారాయి. అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ వస్తోంది. హార్టికల్చర్, ప్రకృతి సాగుకు బ్యాంకులు మద్దతుగా నిలవాలని అన్నారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఉండకూడదు. అన్నదాతల బాగు కోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలి. ఎంఎస్ఎంఈ రుణాలను కేంద్రం సులభతరం చేసింది. గత ప్రభుత్వ ఆక్రమాలపై దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇవ్వాలి. పీఎం సూర్యఘర్ కింద ఏడాదిలో 20లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యం' అన్నారు. ఎంఎస్ఎఈలకు రుణాలను కేంద్రం సరళతరం చేసిందని, అందుకు బ్యాంకులు సహకరించాలన్నారు. గత ప్రభుత్వ అక్రమాలపై విచారణల్లో దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇవ్వాలి పిఎం సూర్యఘర్ పథకం కింద ఏడాదిలో 20 లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యంఎస్ఎల్ బిసి సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 10 సూత్రాల అమలుతో విజన్ కలను నిజం చేసేందుకు నిత్యం శ్రమిస్తున్నామని సిఎం అన్నారు. 15 శాతం వృద్ధిరేటు సాధనే లక్ష్యంగా పెట్టుకున్నామని...వీటిలో కీలకమైన ప్రాథమిక రంగానికి బ్యాంకుల సహకారం ఎంతో అవసరమని సీఎం అన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఎక్కవ వృద్ధి సాధించే అవకాశం ఉందని...దీనికి బ్యాంకుల నుంచి తగిన మద్దతు కావాలని సిఎం కోరారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయని...దీనికి అనుగుణంగా పంటల సాగు కూడా మారుతోందని అన్నారు. అగ్రికల్చర్ స్థానంలో హార్టికర్చల్ సాగు వస్తుందని...దీన్ని దృష్టిలో పెట్టుకుని బ్యాంకులు హార్టికల్చర్ రైతులకు విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. అలాగే ఆర్థికంగా బలోపేతానికి తోడ్పడే వాణిజ్య పంటల్ని సాగుచేసే రైతులకు బ్యాంకులు సాయపడాలన్నారు. అన్ని అర్హతలు ఉన్న రైతులు రుణం కోసం బ్యాంకుకు వచ్చిన 15 నిముషాల్లోనే రుణం ఇచ్చే పరిస్థితి రావాలని సీఎం అభిప్రాయపడ్డారు. అలాగే ప్రతి కుటుంబంలో రెండు మూడు పశువులు లేదా కొన్ని జీవాలు ఉంటే మంచి ఆదాయం వస్తుందని....డైరీ రంగాన్ని పోత్సహించడం తమ విధానమని సీఎం అన్నారు. కొన్ని సందర్భాల్లో సరైన మార్కెట్ సదుపాయాలు, మద్దతు ధర రాక పంటలు పారబోసేపరిస్థితి వస్తోందని....దీన్ని నివారించేందుకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రొడక్ట్ ఫర్ ఫెక్షన్ పైనా తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని.....పంటలు, ఉత్పత్తులకు విలువ పెంపొందించే కార్యక్రమాలు చేపడుతున్నాం అన్నారు.ప్రకృతి సేద్యం గేం ఛేంజర్‌బ్యాంకులు అంటే రుణాలు మాత్రమే కాదు....సాగులో కొత్త విధానాలను ప్రోత్సహించేలా పనిచేయాలని సీఎం అన్నారు. పంజాబ్ వంటి రాష్ట్రంలో విపరీతంగా పురుగుమందుల వాడకం వల్ల క్యాన్సర్ బాధితులు పెరిగి వైద్యం కోసం



ఢిల్లీ బాటపడుతున్నారని అన్నారు. ప్రకృతి సాగుతోనే వీటికి పరిష్కారం చూపగలం హార్టికల్చర్ సాగుతో పాటు ప్రకృతి వ్యవసాయానికి బ్యాంకులు మద్దతుగా నిలవాలి. రైతుల ఆత్మహత్యలు కనిపించకూడదురాష్ట్రంలో రైతుల ఆత్మహత్య మాటే వినిపించకూడదని అన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు అవసరమైన మార్గాన్ని అన్వేషిస్తున్నామని తెలిపారు. చనిపోయిన తర్వాత ఇచ్చే పరిహారం కంటే ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం, బ్యాంకర్లు ఏం చేయాలనేదానిపై ప్రత్యేకంగా మేధోమథనం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇకపోతే ఎంఎస్ఎఈలకు రుణాలను కేంద్రం సరళతరం చేసిందని, బ్యాంకులు ఈ విషయంలో మరింత చొరవ చూపాలని సీఎం అన్నారు. ఎంఎస్ఎంఈ లకు తగినప్రోత్సాహం ఇవ్వాలని, ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త అనే లక్ష్యంతో మేం పనిచేస్తున్నామని అన్నారు. అది సాకారం కావాలంటూ చిరు వ్యాపారులకు రుణాలు సులభతరం కావాలి అని సిఎం అన్నారు.దర్యాప్తు సంస్థలకు సహకరించండిగత ప్రభుత్వ విధ్వంస పాలనలో అన్ని విభాగాలు, రంగాలు దెబ్బతిన్నాయని...వాటిని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని..దీనికి బ్యాంకుల సహకారం ఎంతో కీలకం అని సిఎం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆయా శాఖల్లో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం విచారణ చేస్తోందని...ఈ విచారణకు బ్యాంకు నుంచి కొంత సమాచారం కూడా అవసరం అవుతుందన్నారు.

గత ప్రభుత్వ అక్రమాలపై విచారణలో బ్యాంకులు దర్యాప్తు సంస్థలకు సమాచారం ఇచ్చి సహకరించాలని సిఎం సూచించారు. ఏడాదిలో 20 లక్షల ఇళ్లకు సౌర విద్యుత్‌కేంద్ర పథకాలను అందిపుచ్చుకుని ప్రజలకు మేలు చేయాలనే సంకల్పానికి బ్యాంకులు మద్దతుగా ఉండాలని సిఎం అన్నారు. పిఎం సూర్యఘర్ పథకం కింద ఈ ఏడాది 20 లక్షల కుటుంబాలకు సోలార్ విద్యుత్ అందిచాలని లక్ష్యం విధించుకున్నామన్నారు. '2 కిలో వాట్ల వరకు ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ పరికరాలు అందిస్తాం. ఈ కార్యక్రమం అమలు ద్వారా అనూహ్య ఫలితాలు వస్తాయి. ప్రజలకు ఉపయోగపడే ఈ పథకం అమల్లో బ్యాంకులు కూడా భాగస్వామ్యం అవ్వాలి. ఈ పథకం ద్వారా ఉచితంగా తమ అవసరాలకు విద్యుత్ పొందడమే కాకుండా...తమ ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే విద్యుత్‌తో ప్రజలు ఆదాయం పొందే అవకాశం ఉంది' అని సిఎం అన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు రానున్నాయని...వాటికి బ్యాంకులు రుణాలు ఇచ్చి సహకరించాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈ సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, యూనియన్ బ్యాంక్ సీఈఓ మనిమేఖలై, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు. ???వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.... ఏపీ అభివృద్ధిలో వ్యవసాయ, అనుబంధ రంగాలు గ్రోత్ ఇంజన్‌లుగా ఉన్నాయి. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో 20 శాతం వృద్ధి సాధించాలని సీయం నిర్దేశిరచారు. గత ఏడాదితో పోలిస్తే కౌలు రైతులకు రుణాలు అందించడంలో పరిస్థితి మెరుగ్గా ఉంది. డ్రోన్ల వినియోగానికి బ్యాంకులు రైతులకు సహకారాన్ని అందించాలి. కౌలు రైతులకు సంబంధించి కొంతభూమిలో యజమానికి రుణం ఇచ్చినందున మిగతా భూమికి కౌలు రైతులకు రుణం ఇవ్వడం సాధ్యం కాదని బ్యాంకులు నిరాకరిస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయి. కౌలు రైతులకు కూడా రుణాలు ఇవ్వాలని కోరుతున్నా.' అని అన్నారు. ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... రాష్ట్రాభివృద్ధిలో బ్యాంకుల పాత్ర ఎంతో కీలకమైంది. పేద ప్రజల సంక్షేమానికి మరింత తోడ్పాటును అందించాలి. రాష్ట్ర పునర్నిర్మాణానికి బ్యాంకులు సహకరించాలని కోరుతున్నా. రైతులకు డ్రోన్లు అందించే కార్యక్రమానికి సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేస్తున్నా. ప్రజలకు ÷నాన్షియల్ లిటరసీపై పూర్తి అవగాహన కల్పించేందుకు బ్యాంకులు కృషి చేయాలి. హెల్త్, వెల్త్, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటులో భాగస్వాములు కావాలి' అని బ్యాంకర్లను కోరారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ, ఎన్ఆర్ఐ ఎంపవర్మెంట్ శాఖమంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఒక కుటుంబం ఒక ఆంట్రప్రెన్యూర్ కార్యక్రమానికి బ్యాంకులు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నా. ఎంఎస్ఎంఇ రంగంలో రుణాల కల్పనకు నూతన విధానాన్ని బ్యాంకులు అనుసరించాలి. ఔత్సాహికులకు తగిన తోడ్పాటును అందించాలని కోరుతున్నా. స్వయం సహాక బృందాలకు పీఎంఈజీపీ కింద తగిన రుణాలు అందించాలి' అని కోరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ.... వ్యవసాయ రుణాల మంజూరులో ప్రగతి మెరుగ్గా ఉందని, ఎంఎస్ఎంఇ,
స్వయం సహాయక రంగాలకు మరింత పెద్దఎత్తున రుణాలు అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగాల్లో బ్యాంకులు మరింత సహకారాన్ని అందించాలని, ముఖ్యంగా పియం సూర్యఘర్ పథకానికి తగిన తోడ్పాటునిందించాలని కోరారు. రాష్ట్రంలో 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, వీటి ఏర్పాటులో స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేశారు.యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా సీఈఓ, ఎండి ఎ.మణిమేఖలై స్వాగతోపన్యాసం చేస్తూ.... ఏపీలో వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు ఐటి, పారిశ్రామిక రంగాల్లో తగిన అభివృద్ధి కనబడుతోందని, ఇటీవల ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ కూడా ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలకు బ్యాంకింగ్ వ్యవస్థ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో 2024-25 బ్యాంకుల వార్షిక రుణ ప్రణాళిక అమలుకు సంబంధించి గత డిశంబరు నెలాఖరు నాటికి రూ.5.40 లక్షల కోట్ల రుణాలందించాలని లక్ష్యం కాగా రూ.5.34 లక్షల కోట్ల రుణాలిచ్చి 99 శాతం లక్ష్యాన్ని సాధించినట్టు తెలిపారు. వ్యవసాయ రంగంలో రూ2.64 లక్షల కోట్ల రుణాలు లక్ష్యం కాగా రూ.2.37 లక్షల కోట్లు, ప్రాధాన్య రంగంలో రూ.3.37 లక్షల కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.3.26 లక్షల కోట్లు ఇచ్చినట్లు తెలిపారు.
ఎంఎస్ఎంఇ రంగంలో రూ.87 వేల కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.79, 905 కోట్లు, ప్రాధాన్యేతర రంగంలో రూ.1.65 లక్షల కోట్లు రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.2.08వేల కోట్లు విడదుల చేసినట్లు తెలిపారు. జాతీయ ఎస్సి కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్‌బాబు మాట్లాడుతూ... బలహీన వర్గాలకు రుణాలు అందించేందుకు మరింత తోడ్పాటును అందించాలని, ముఖ్యంగా ఎంఎస్ఎంఇ, విద్యా రుణాల్లో తోడ్పాటును మెరుగుపర్చాలని కోరారు. ముద్రా, స్టాండ్ అఫ్ ఇండియా వంటి వాటిలో లక్ష్యాలకు అనుగుణంగా రుణాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆర్బీఐ ఆర్డీఎట బషీర్ మట్లాడుతూ... డిజిటల్ పేమెంట్స్, సైబర్ సెక్యురిటీపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. ఈసమావేశంలో నాబార్డు సిజియం ఎంఆర్ గోపాల్, బ్యాకుల రాష్ట్ర స్థాయి కోఆర్డినేటర్లు,వివిధ శాఖల అధికారులు, వర్చువల్‌గా ఎల్డీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో లేనివాటికి సైతం కేంద్రం సాయం

నదుల అనుసంధానానికి నిధులు ఇవ్వాలని కోరాం

ఆర్ధిక పరిస్థితి దారుణంగా ఉందని నీతి ఆయోగ్ వెల్లడి

2023 నాటికి రెవెన్యూ గ్రోత్ చాలా పడిపోయింది

టిడిపి ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు వెల్లడి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(సాక్ష్యం):
విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై సీఎం చంద్రబాబుప్రత్యేక దృష్టి పెట్టారని టిడిపి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. కేంద్రం నుంచి 8 నెలల్లోనే రూ.లక్షల కోట్ల నిధులు వచ్చాయని అన్నారు. దిల్లీలో తెదేపా ఎంపీలు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బడ్జెట్‌లో లేనివాటికి సైతం కేంద్రం సాయం చేస్తోందని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. వికసిత్ భారత్‌లో ఏపీ ముఖ్య పాత్ర పోషిస్తోందన్నారు. 'ఏపీ ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని నీతి ఆయోగ్ చెప్పింది. 2023 నాటికి రెవెన్యూ గ్రోత్ చాలా పడిపోయింది. 2014-19 మధ్య రూ. వందలో రూ.59 ఖర్చు పెట్టాం. అదే 2019-24 మధ్య రూ.వందలో రూ.22.54 మాత్రమే ఖర్చు పెట్టారని నీతిఆయోగ్ తెలిపింది. ఏపీ పరిస్థితి మెరుగుపర్చేందుకు కృషి చేయాలని, విద్యాప్రమాణాలు పెంచే స్టార్స్ కార్యక్రమంలో ఏపీని కూడా
చేర్చాలని కేంద్రాన్ని కోరాం. నదుల అనుసంధానానికి నిధులు ఇవ్వాలని కోరామని వివరించారు. అప్పు చేయడం తప్పు కాదని.. కానీ దానిని ఎలా వినియోగించాలనే దానిపై స్పష్టత ఉండాలని శ్రీకృష్ణదేవరాయులు పేర్కొన్నారు. 2019 -2024 మధ్య రూ.100 అప్పు తీసుకుంటే రూ. 24 మాత్రమే మౌలిక సదుపాయాలకు ఖర్చు చేశారని నీతి అయోగ్ నివేదికలో స్పష్టం చేసిందన్నారు. సంపద సృష్టించి.. అభివృద్ధి చేయాలని ఆయన పేర్కొన్నారు. దీనిపై దేశం మొత్తం చర్చ జరగాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే ప్రతీ రాష్ట్రం ఆర్థిక పరిస్థితిపై మెరుగు పర్చాలనే అంశంపై సైతం చర్చ జరగాల్సి ఉందన్నారు. ఇక 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు సైతం అలానే తీర్పు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. 2,369 పీఎంఎస్ స్కూల్స్ కావాలని అడిగామని.. కానీ 530 స్కూల్స్ మాత్రమే ఇచ్చారన్నారు. ఇక స్కూల్స్ మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల నియామకం చేపట్టక పోవడం వల్ల.. 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ స్కూల్స్ మానేసి.. ప్రైవేట్ స్కూల్స్‌లో చేరారని వివరించారు. గత ప్రభుత్వానికి సంబంధించిన విద్యా విధానంపై దారుణమైన నివేదిక వచ్చిందని తెలిపారు. జలశక్తికి కేంద్రం కేటాయించిన నిధులు గత ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. గోదావరి నుంచి పెన్న వరకు కావాల్సిన నిధులు ఇవ్వాలని ఇప్పటికే కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిందని చెప్పారు. విశాఖపట్నం, విజయవాడకు మెట్రో వెసులుబాటు కల్పించాలని విభజన చట్టంలో ఉందని ఆయన పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్ట్‌కు రూ.12 వేలు కోట్లు మాత్రమే ఇచ్చారు కొందరు అంటున్నారని.. అయితే గత పాలనలో అసలు అభివృద్ధి జరగలేదని.. అది ముందు ఆలోచించాలంటూ వైసీపీ నేతలను పరోక్షంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు చురకలంటించారు.




అలాగే ఇప్పటి వరకు ఏం చేశారో కూడా చెప్పి.. వారు ప్రశ్నిస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఏపీకి సంబంధించిన సూచనలు ఏమైనా ఉంటే రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వండంటూ వైసీపీ నేతలకు స్పష్టం చేశారు. పోలవరం ఎత్తు మార్చడం లేదన్నారు. అయితే ప్రాజెక్ట్ ఎత్తు విషయంలో మాత్రం అపోహలు సృష్టించ వద్దని రాజకీయ పార్టీలకు ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. మొత్తం 17 మెడికల్ కాలేజీలో మూడు మాత్రమే నిర్మాణంలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బ్జడెట్‌పై పార్లమెంట్‌లో తాము మాట్లాడామన్నారు. ఈ బ్జడెట్‌లో రూ. 12 లక్షలు వరకు పన్ను మినహాయింపు ఇచ్చారని వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం ఏపీ ప్రజల కోరిక అని.. అలాగే ఎన్నికల్లో సైతం తీర్పు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఇక అమరావతి రాజధాని.. గ్రీన్ ఫీల్డ్ సిటీ నిర్మాణం కోసం కేంద్రం రూ.15 వేల కోట్లు కేటాయించారన్నారు. ఏపీ రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించిన పనులు గత పాలనలో ముందుకు వెళ్ళ లేదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పోలవరం ముందుకి తీసుకెళ్లాలంటూ పిలుపునిచ్చారన్నారు. ఆ క్రమంలో కేంద్రం రూ.12 వేల కోట్లు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు, రాజధాని అమరావతి బాధ్యత కేంద్రానిదేనని స్పష్టం చేశారు. ఆంధ్రుల సెంటిమెంట్ విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ అని.. ఎన్నో ఉద్యమాల తర్వాత అది ఏర్పాటు అయిందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న స్టీల్ ప్లాంట్‌పై సిఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ఆ క్రమంలో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.1,140 కోట్లు నిధులు కేటాయించారన్నారు. అలాగే విశాఖ రైల్వే జోన్‌తోపాటు పలు సంస్థలకు శంకుస్థాపన చేసుకున్నామని ఆయన వివరించారు. గత ఎనిమిది నెలల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయన్నారు. రాష్ట్రాభివృద్ధిలో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. వచ్చే నాలుగేళ్లలో కూడా ఏపీకి సహకారం అందించాలని ఇప్పటికే కేంద్రాన్ని తాము కోరామని తెలిపారు. ఏపీ ఆర్థిక వ్యవస్థ ఎలా ఉందో.. నీతి ఆయోగ్ ఒక నివేదిక ఇచ్చిందని చెప్పారు. అందులో మొత్తం 18 పెద్ద రాష్ట్రాలను పరిగణనలోకి తీసుకుంటే వాటిలో ఆంధ్రప్రదేశ్‌కు 17 వ స్థానం వచ్చిందన్నారు. రెవెన్యూ గ్రోత్ 2018-2019 ఆర్థిక సంవత్సరంలో 17 శాతం ఉంటే.. అది 2022-2023 మధ్య 8.9 శాతానికి పడిపోయిందని అన్నారు. అదే విధంగా 2018 నుంచి 2023 మధ్య ప్రతి ఏడాది 16 శాతం చొప్పున ఆంధ్రప్రదేశ్ అప్పు పెరిగిందని ఎంపీ లావు గణాంకాలతో సహా వివరించారు.

## అసెంబ్లీకి ముందే ఎమ్మెల్యేలకు శిక్షణ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యేకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని.. వాటికి హాజరు కావాలని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను కోరామని.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని ఏపి స్పీకర్ సిహెచ్ అయ్యన్న పాత్రుడు తెలిపారు. సోమవారం న్యూఢిల్లీలో ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజుతో కలిసి స్పీకర్ అయ్యన్నపాత్రుడు విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ వ్యవహార శైలిపై ఈ సందర్భంగా స్పందించారు. ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని తాము నిర్ణయించామన్నారు. అయితే ఈ లోపే ఎమ్మెల్యేలకు విజయవాడలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 174 మందిలో 84 మంది తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై... అసెంబ్లీలో అడుగు పెట్టారని తెలిపారు. ఈ నేపథ్యంలో వారందరికీ చట్ట సభల్లో ఎలా వ్యవహరించాలనే అంశంపై శిక్షణ ఇస్తే బావుంటుందని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు తాము వివరించామని చెప్పారు. వీటిని రెండు రోజుల పాటు.. అంటే ఫిబ్రవరి 22, 23వ తేదీల్లో నిర్వహిస్తామన్నారు. వీటికి లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాతోపాటు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుని ఆహ్వానించామని వారు వెల్లడించారు. అసెంబ్లీకి హాజరుకావాలంటూ తాను స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టిన సమయంలో ఆయనకు సూచించానని చెప్పారు. కానీ ఆయన అసెంబ్లీకి రాకుండా.. తన ప్యాలెస్‌లో కూర్చొని మాట్లాడుతోన్నారన్నారు. అంతేకాదు.. అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడికి ప్రసంగించడానికి ఎంత సమయం ఇస్తున్నారో.. తనకు అంత సమయం ఇవ్వాలని వైఎస్ జగన్ అంటున్నారని ఇదేమి విచిత్రమంటూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యంగ్యంగా ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో కేవలం 61 రోజులు మాత్రమే అసెంబ్లీ సమావేశాలు జరిగాయన్నారు. ఏడాదికి కనీసం..75 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని తాము భావిస్తున్నామన్నారు. అప్పుడే శాసన సభ్యులు.. అసెంబ్లీలో ప్రజాసమస్యలపై చర్చించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. అయితే తాము తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయంలో.. నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్.. హైదరాబాద్ నగర శివారులోని గండిపేట వద్ద 7 రోజుల పాటు ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించారని ఈ సందర్భంగా స్పీకర్ సిహెచ్ అయ్యన్న పాత్రుడు గుర్తు చేసుకున్నారు. మరోవైపు.. గత అసెంబ్లీ సమావేశాల్లో వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు విచక్షణ రహితంగా మాట్లాడారు. అంతేకాదు వివిధ సభలు, సమావేశాల్లో సైతం వారు పరుష పదాలను తరచూ వినియోగించేవారు. అలాంటి పరిస్థితుల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై.. శాసన సభ, శాసన మండలిలో అడుగు పెట్టేవారు.. ఎంత హుందాగా ఉండాలి, ప్రజా సమస్యలపై సభలో ఏ విధంగా స్పందించాలి తదితర అంశాలను ఈ శిక్షణ తరగతుల్లో వివరించనున్నారు. జగన్ అసెంబ్లీకి రాకుండా ప్యాలెస్‌లో కూర్చొని మాట్లాడితే.. ప్రభుత్వం, మంత్రులు అసెంబ్లీలో సమాధానం చెప్పాలని వైకాపా నేతలు అనడం వింతగా ఉందని అయ్యన్నపాత్రుడు అన్నారు. భారతదేశంలో ఎక్కడైనా ఇలాంటిది ఉందా? చట్టాలపై అవగాహన ఉండే మాట్లాడుతున్నారా? అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుకు ఇచ్చినంత సమయమే తనకూ కావాలని జగన్ అడుగుతున్నారన్న ఆయన.. ఏ రూల్ ప్రకారం ఇవ్వాలి? ఎందుకు ఇవ్వాలని నిలదీశారు. 'జగన్ ప్రతిపక్ష నేత కాదు. ఆ హోదాకు తగిన సంఖ్యా బలం వైకాపాకు లేదనేది జగమెరిగిన సత్యం. కానీ, అది జగన్‌కు తెలియకపోవడమే బాధాకరం. చట్టాలు, రూల్స్ జగన్ తెలుసుకోవాలి. చట్టాలు, నిబంధనలు మార్చి జగన్‌కు సమయం ఇవ్వలేం కదా!' అని చురకలంటించారు.

# రిషభ్ పంత్ బెంచ్‌కే పరిమితం..

### డగౌట్ లో ఎమోషనల్ అయిన పంత్



ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ప్రస్తుతం టీమిండియా వన్డే సిరీస్ ఆడుతోన్న సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ తో మూడు వన్డేల సిరీస్ బరిలో దిగింది. అయితే ఈ సిరీస్ లోని తొలి రెండు వన్డేలకు వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్‌ను తీసుకుంది మేనేజ్‌మెంట్. రిషభ్ పంత్‌ను బెంచ్‌కే పరిమితం చేసింది. దీంతో పంత్.. మ్యాచ్ జరగే సమయంలో డగౌట్ లో ఎమోషనల్ అవుతూ కనిపించాడు!. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. కేఎల్ రాహుల్ కు వన్డే స్పెషలిస్ట్‌గా ప్రత్యేక పేరు ఉంది. వికెట్ల వెనక చురుగ్గా క్యాచులు పట్టుకోవడం, రనౌట్లు, స్టంపింగ్స్ చేయడం.. ఇన్నింగ్స్‌ను నిలబెట్టే బ్యాటర్ గా గుర్తింపు సంపాదించుకున్నాడు. అయితే ఇప్పుడు స్థానాలు మారుస్తూ అతడిపై ప్రయోగాలు చేస్తున్నారు. తాజాగా ఇంగ్లాండ్ తో జరుగుతోన్న వన్డే సిరీస్ కోసం పంత్ ను పక్కనపెట్టి అతడిని ఎంపిక చేశారు. కానీ అతడు తొలి రెండు మ్యాచుల్లోనూ విఫలమయ్యాడు. నాగ్‌పూర్ మ్యాచ్ లో కేవలం 2 పరుగులు మాత్రమే చేశాడు. కటక్‌లో జరిగిన రెండో వన్డేలో 14 బంతులు ఎదుర్కొన్న అతడు.. 10 పరుగులే చేశాడు. మొత్తంగా 12 పరుగులు మాత్రమే చేశాడు. అయితే రెండో వన్డే మ్యాచ్ జరిగేటప్పుడు డగౌట్ లో కూర్చొన్న పంత్ కాస్త డల్ గా నిరుత్సాహంగా కనిపించాడు. కాస్త ఎమోషనల్ గానూ అనిపించాడు. మాజీ క్రికెటర్, కామెంటేటర్ రవిశాస్త్రి కూడా గురించి పంత్ గురించి స్పందిస్తూ జట్టు కూర్పు గురించి తాను ఆలోచిస్తున్నట్లు పేర్కొన్నాడు. ఏదేమైనా వన్డేల్లో మంచి డీసెంట్ రికార్డు ఉన్న పంత్.. ఈ సిరీస్ కు ఎంపికకాకపోవడంపై అలా నిరాశగా కూర్చున్నాడని నెటిజన్లు అనుకుంటున్నారు. మరోవైపు కేఎల్ రాహుల్ విఫలమవ్వడంతో అతడిని ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి తప్పించే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది.

## పాకిస్థాన్ సెమీస్ చేరితే మరింత ప్రమాదకరం

### టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి హెచ్చరిక

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఆతిథ్య పాకిస్థాన్ సెమీస్ చేరితే మరింత ప్రమాదకరంగా మారుతుందని టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి ప్రత్యర్థి జట్లను హెచ్చరించాడు. పాకిస్థాన్‌ను ఏ మాత్రం తేలికగా తీసుకోవద్దని సూచించాడు. ఫిబ్రవరి 19 నుంచి ఈ మినీ వన్డే ప్రపంచకప్‌కు తెరలేవనున్న విషయం తెలిసిందే. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో పాకిస్థాన్ హైబ్రిడ్ మోడల్‌లో ఈ టోర్నీకి ఆతిథ్యం ఇస్తోంది. భారత్ మ్యాచ్‌లు దుబాయ్ వేదికగా జరగనున్నాయి. భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. యావత్ క్రికెట్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారత్-పాక్ దాయాదుల పోరు ఫిబ్రవరి 23న జరగనుంది. తాజాగా ఈ టోర్నీ గురించి ఐసీసీ రివ్యూలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్‌తో కలిసి మాట్లాడిన రవి శాస్త్రి.. పాకిస్థాన్ జట్టు పటిష్టంగా ఉందని అభిప్రాయపడ్డాడు. 'యువ ఓపెనర్ సయీమ్ ఆయుబ్ పాకిస్థాన్ జట్టుకు దూరమయ్యాడు. అతను క్వాలిటీ ప్లేయర్. అయినప్పటికీ.. పాకిస్థాన్ ఏ మాత్రం తక్కువ అంచనా వేయవద్దు. పాకిస్థాన్ జట్టుకు లోతైన బ్యాటింగ్ లైనప్ ఉంది. అంతేకాకుండా గత కొద్ది నెలలుగా పాకిస్థాన్ అద్భుత ప్రదర్శన చేస్తోంది. సౌతాఫ్రికా గడ్డపై మెరుగైన ప్రదర్శన చేసింది. సొంతగడ్డపై ఆ జట్టును ఓడించడం చాలా కష్టం. ఏ జట్టు అయినా సరే తమ దేశంలో ప్రమాదకరంగానే ఉంటాయి. ఒకవేళ పాకిస్థాన్ సెమీస్ చేరితే మాత్రం ఆ జట్టు మరింత ప్రమాదకరంగా మారుతుంది.'అని రవిశాస్త్రి హెచ్చరించాడు. రవి శాస్త్రి వ్యాఖ్యలతో రికీ పాంటింగ్ కూడా ఏకీభవించాడు. పాకిస్థాన్‌ను ఏ మాత్రం లైట్ తీసుకోవద్దని సూచించాడు. 'రవి శాస్త్రి కామెంట్స్‌తో నేను ఏకీభవిస్తున్నాను. సయీబ్ ఆయుబ్ లేని లోటు పాకిస్థాన్ జట్టులో స్పష్టంగా కనిపిస్తోంది. కానీ, బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ సంచలనాలు చేయగల సమర్థులు ఆ జట్టులో ఉన్నారు. పాక్ పేస్ బౌలింగ్‌ను పరిశీలిస్తేనే ఈ విషయం అర్థమవుతోంది. షాహిన్ షా అఫ్రిది, నసీమ్ షా అత్యంత ప్రమాదకరంగా మారారు.ఇటీవల జరిగిన సిరీస్‌ల్లో వారు అద్భుత ప్రదర్శన కనబర్చారు. ఎంతటి బ్యాటింగ్ లైనప్‌నైనా కట్టడి చేయగలరు. బ్యాటింగ్ విషయానికొస్తే.. బాబర్ ఆజామ్, రిజ్వాన్ కీలకం కానున్నారు. ఈ ఇద్దరూ చెలరేగితే పాకిస్థాన్‌కు తిరుగుండదు. సొంతగడ్డపై ఆడుతుండటం పాక్‌కు కలిసొచ్చే అంశం.

# నేను బాదిన సెంచరీ వల్ల ఏమీ మారదు

### గ్రౌండ్ ఏమి చేయాలో నాకు స్పష్టత ఉంది

### టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ



ఇటీవల కాలంలో ఫామ్ లేమితో టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు. వాటికి కటక్ వేదికగా ఇంగ్లాండ్ తో జరిగిన రెండో వన్డేలో విధ్వంసకర సెంచరీ(119) చేసి సమాధానం ఇచ్చాడు. ఈ క్రమంలో మ్యాచ్ అనంతరం తనపై వచ్చిన విమర్శలు, ఫామ్‌పై రోహిత్ కీలక వ్యాఖ్యలు చేశాడు. 'ఇంగ్లాండ్‌పై నేను బాదిన సెంచరీ వల్ల ఏమీ మారదు. నా వర్క్ లో ఇదొక రోజు అంతే. నేను చాలా కాలంగా క్రికెట్ ఆడుతున్నాను. ఎలా ఆడాలో నాకు స్పష్టత ఉంది. ఒకటి లేదా రెండు ఇన్నింగ్స్ నా మనసును మార్చవు. మైదానంలో నేను అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడం ముఖ్యం. నేను మైదానంలోకి అడుగుపెట్టిన ప్రతిసారీ బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తాను. కొన్నిసార్లు అది సాధ్యమవుతుంది. మరికొన్ని సార్లు సాధ్యం కాదు. గ్రౌండ్ ఏమి చేయాలో నాకు స్పష్టత ఉంది. ఇంకేమీ పట్టించుకోను. అయితే ప్రతిసారి ఎక్కువ పరుగులు సాధించడం అంత ఈజీ కాదు' అని మ్యాచ్ అనంతరం రోహిత్ మాట్లాడాడు. రోహిత్ శర్మ తాజా శతకంలో పలు రికార్డులను బద్దలు కొట్టాడు. వన్డే క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో టాప్-10లోకి దూసుకొచ్చాడు. రాహుల్ ద్రవిడ్ (10,889 పరుగులు, 318 ఇన్నింగ్స్ లు)ను అధిగమించి హిట్ మ్యాన్ పదో స్థానంలో నిలిచాడు. ప్రస్తుతం రోహిత్ 10,964 పరుగులు (264 ఇన్నింగ్స్ లు)చేశాడు. భారత జట్టు తరఫున ఓపెనర్‌గా దిగి అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో రోహిత్ రెండో ప్లేస్‌లో నిలిచాడు. సచిన్ (15,335 పరుగులు)ను దాటేసి రోహిత్(15,404 రన్స్) సెకండ్ పొజిషన్ కు చేరుకున్నాడు. ఈ లిస్ట్‌లో టాప్ లో వీరేంద్ర సెహ్వాగ్ (15,758) ఉన్నాడు. టీమ్ ఇండియా తరఫున 50 వన్డేలకు కెప్టెన్‌గా వ్యవహరించాడు రోహిత్. ఇందులో కటక్‌లో ఇంగ్లాండ్ పై టీమ్ఇండియాను విజయ తీరాలను చేర్చడం వల్ల 36 విజయాలు రోహిత్ ఖాతాలో పడ్డాయి. దీంతో వన్డేల్లో కెప్టెన్‌గా విజయాల్లో విండీస్ దిగ్గజం వివియన్ రిచర్డ్స్(36)తో సమానంగా ఉన్నాడు. విరాట్ కోహ్లీ, రికీ పాంటింగ్, క్లైవ్ లాయిడ్ 39 విజయాలతో అగ్రస్థానంలో ఉన్నారు. ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్ లో రోహిత్ శర్మ 7 సిక్సర్లు కొట్టాడు. దీంతో వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక సిక్స్‌లు (338) బాదిన రెండో బ్యాటర్‌గా రికార్డుకెక్కాడు. ఈ క్రమంలో క్రిస్ గేల్(331)ను దాటేశాడు. పాక్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది 351 సిక్స్‌లతో అగ్రస్థానంలో ఉన్నాడు.

## రెండో వన్డేలో నిరాశ పరిచిన కోహ్లీ

### 5 పరుగులకే పెవిలియన్ బాట



భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరోసారి తన పేలవ ప్రదర్శననే ఇచ్చాడు. ఇంగ్లాండ్ జరిగిన రెండో వన్డేలో 5 పరుగులకే పెవిలియన్‌కు చేరాడు. ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ తొలి వికెట్‌కు 136 పరుగులు జోడించి గట్టి పునాది వేశారు. గిల్ (60) ఔటైన తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన విరాట్ కోహ్లీ ఆరంభంలో కాస్త నెమ్మదిగా ఆడాడు. ఎనిమిది బంతుల్లో ఒక బౌండరీ కొట్టాడు. అట్కిన్సన్ బౌలింగ్ తనదైన కవర్‌డ్రైవ్‌తో ఫోర్ తీశాడు. కానీ, మరింతసేపు క్రీజ్‌లో నిలువలేకపోయాడు. అదిల్ రషీద్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ ఫిల్ సాల్ట్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు కోహ్లీ. తొలుత అంపైర్ నాటౌట్ ఇవ్వగా, ఇంగ్లాండ్ డీఆర్ఎస్ తీసుకుంది. సమీక్షలో బంతి ఎడ్జ్ తీసుకొన్నట్లుగా తేలింది. భారత ఇన్నింగ్స్‌లో అదిల్ రషీద్ వేసిన 20వ ఓవర్ మూడో బంతికి విరాట్ ఔటయ్యాడు. కానీ, అంతకుముందు వేసిన బంతిని కోహ్లీ డ్రైవ్ చేశాడు. నేరుగా ఇంగ్లాండ్ సారథి జోస్ బట్లర్ వద్దకు వెళ్లింది. అతడు తిరిగి ఆ బంతిని వికెట్ కీపర్ వైపు విసిరాడు. కానీ, అక్కడ విరాట్ వైపు దూసుకొచ్చింది. వెంటనే బట్లర్ కూడా క్షమాపణాలు చెబుతున్నట్లు సైగలు చేశాడు. అయితే, కోహ్లీ ఏకాగ్రతను కోల్పోయాడని, అందుకే, ఆ మరుసటి బంతికే ఔటైనట్లు అభిమానులు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. విరాట్ కోహ్లీపై కావాలనే ఆ బంతిని విసిరినట్లు ఉందని ఓ ఫ్యాన్ కామెంట్ చేశాడు. కోహ్లీ ఏకాగ్రతను కోల్పోయేలా చేసేందుకు బట్లర్ ప్రయత్నించి సక్సెస్ అయ్యాడని అన్నాడు. మరోవైపు విరాట్ కోహ్లీని అదిల్ రషీద్ పదోసారి ఔట్ చేయడం వల్ల ఓ రికార్డ్ నమోదు చేశాడు. భారత స్టార్ బ్యాటర్‌ను 10 లేదా అంతకంటే ఎక్కువసార్లు ఔట్ చేసిన ఐదో బౌలర్‌గా నిలిచాడు. అతడికంటే ముందు టిమ్ సౌథీ, జోష్ హేజిల్‌వుడ్, మొయిన్‌అలీ, జేమ్స్ అండర్సన్ ఈ లిస్ట్‌లో ఉన్నారు.

# రిటైర్మెంట్ ప్రకటించిన లంక క్రికెటర్ కరుణ రత్నే

### 2011లో వన్డేల్లో అంతర్జాతీయ అరంగేట్రం

### 13 ఏళ్ల కెరియర్లో వంద టెస్టులు పూర్తి


### టెస్టు కెరియర్లో 7222 పరుగులు చేసిన కరుణ రత్నే

**శ్రీలంక మాజీ కెప్టెన్, ఓపెనర్ దిముత్ కరుణరత్నే అంతర్జాతీయ క్రికెట్ కు వీడ్కోలు పలికాడు. ఆదివారం ఆస్ట్రేలియాతో గాలేలో జరిగిన రెండో టెస్టులో తన వందో మ్యాచ్ ను పూర్తి చేసుకున్నాడు. ఈ మ్యాచ్ ముగిసిన తర్వాత తను అంతర్జాతీయ క్రికెట్ కు వీడ్కోలు పలికాడు. ఈ మ్యాచ్ లో 36, 14 పరుగులు చేశాడు. 2011లో ఇంగ్లాండ్ పై వన్డేల్లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన దిముత్.. 2012లో టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. అప్పటి నుంచి 13 ఏళ్ల కెరీర్లో వంద టెస్టులు పూర్తి చేసుకున్నాడు. ఓవరాల్ గా తన టెస్టు కెరీర్లో 7222 పరుగులు చేసిన 36 ఏళ్ల కరుణ రత్నే.. 40 సగటును కలిగి ఉన్నాడు. అతని అత్యధిక స్కోరు 244 కావడం విశేషం.**



కెరీర్లో 30 టెస్టుల్లో లంకకు నాయకత్వం వహించాడు. అందులో 11 మ్యాచ్ ల్లో గెలవగా, మరో 11 టెస్టుల్లో పరాజయం పాలైంది. సౌతాఫ్రికా గడ్డపై సిరీస్ విజయం సాధించడంతో అతని కెప్టెన్సీలో మణిమకుటం అనడంలో ఎలాంటి సందేహం లేదు. దీంతో 1992 తర్వాత క్రికెట్ లోకి అడుగు పెట్టిన తర్వాత అక్కడ టెస్టు సిరీస్ సాధించిన తొలి, ఏకైక జట్టుగా లంక నిలిచింది. ఇక అంతర్జాతీయ క్రికెట్ కు వీడ్కోలు పలికిన కరుణరత్నకు ఐసీసీ ప్రశంసించింది. ఇన్నాళ్ళుగా క్లాసిక్ ఫార్మాట్ అయిన టెస్టుల్లో ఆకట్టుకున్నాడని ఐసీసీ చైర్మన్ జై షా ఒక ప్రకటనలో తెలిపారు. ఇకపై క్రికెట్ ప్రేమికులు కరుణ రత్నే ఆటను మిస్సవ్వనున్నారని పేర్కొన్నారు. లంక తరపున వంద టెస్టులో ఆడిన ఏడో ప్లేయర్ గా తను నిలిచాడని, టెస్టుల్లో తనదైన మార్కును చూపించాడని ప్రశంసించారు. ఇక కరుణరత్నే చేసిన 16 సెంచరీలు, ఓపెనర్ గా సాధించినవే కావడం విశేషం. లంక తరపును ఓపెనర్ గా అత్యధిక సెంచరీలు చేసిన ప్లేయర్ గా మార్వన్ ఆటపట్టుతో సమంగా నిలిచాడు. కరుణ రత్నే మెయిన్ గా టెస్టు ప్లేయర్ గానే పరిగణించబడ్డాడు. కేవలం 50 వన్డేలు మాత్రమే ఆడాడు. అందులో 1316 పరుగులు చేశాడు. ఇక వంద టెస్టులు ఆడినప్పటికీ, ఒక్క టీ20 ఆడని ప్లేయర్ గా కూడా తను రికార్డులకెక్కాడు. ఇప్పటికే ప్రపంచ టెస్టు చాంపియన్షిప్ ఫైనల్లోకి చేరుకున్న ఆస్ట్రేలియా.. ఈ టెస్టు సిరీస్ ను 2-0తో క్లీన్ స్వీప్ చేసి సత్తా చాటింది. ఆదివారం మూడో రోజే ముగిసిన ఈ మ్యాచ్ లో 9 వికెట్లతో ఘన విజయం సాధించింది. నాలుగో రోజు ఓవర్ నైట్ స్కోరు 211/8తో బ్యాటింగ్ ప్రారంభించిన లంక.. 231 పరుగులు చేసింది. కుశాల్ మెండిస్ ఫిఫ్టీ (50) అయ్యాక వెనుదిరిగాడు. బౌలర్లలో మథ్యూ కున్నెమన్, నాథన్ లయోన్ కు నాలుగేసి వికెట్లు దక్కాయి. దీంతో 75 పరుగుల స్వల్ప టార్గెట్ ను విధించింది. ఛేదనను 17.4 ఓవర్లలో వికెట్ నష్టానికి 75 పరుగులు చేసి విజయం సాధించింది. ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా (27 నాటౌట్), మార్నస్ లబుషేన్ (26 నాటౌట్) అజేయంగా నిలిచి జట్టును విజయ తీరాలకు చేర్చారు. ట్రావిస్ హెడ్ (20) వికెట్ ను ప్రభాత్ జయసూరియా తీశాడు. తొలి ఇన్నింగ్స్ లో లంక 257 పరుగులు చేయగా, ఆసీస్ 414 రన్స్ చేసింది. అలెక్స్ క్యారీకి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్, ఆసీస్ స్టాండిన్ కెప్టెన్ స్టీవ్ స్మిత్ కు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు దక్కింది.

## వైరల్ అవుతున్న నటాషా, అలెగ్జాండర్ వీడియోలు



విడాకుల తర్వాత టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా, బాలీవుడ్ నటి నటాషా స్టాంకోవిచ్ ఎవరి పనుల్లో వారు బిజీగా మారిపోయారు. క్రికెట్ మ్యాచులతో పాండ్యా బిజీగా గడుపుతుంటే, నటాషా మళ్లీ కెమెరా ముందు నటించేందుకు రెడీ అవుతోంది. ఇదే సమయంలో తమ డేటింగ్, రిలేషన్ షిప్ విషయాలతో హార్దిక్, నటాషా. తరచూ వార్తల్లో నిలుస్తున్నారు. నటాషాతో విడాకుల తర్వాత హార్దిక్ పాండ్యా డేటింగ్ లో ఉన్నాడని పుకార్లు వచ్చాయి. అలాగే నటాషా కూడా మళ్లీ ప్రేమలో పడిందని ప్రచారం జరిగింది. . ఇంతలో నటాషా ఒక మిస్టరీ మ్యాన్ తో ఉన్న వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. నటాషా స్వయంగా ఆ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. నటాషాతో కలిసి కనిపించిన వ్యక్తి మరెవరో కాదు. ఆమె సన్నిహితుడు అలెగ్జాండర్ అలెక్స్ ఇలిచ్. ఇప్పుడు నటాషా, అలెగ్జాండర్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ వీడియోలో వారిద్దరూ కలిసి వ్యాయామం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ వీడియోను పోస్ట్ చేస్తూ, నటాషా 'ఫ్రై డే ఫన్ డే' అనే క్యాప్షన్ జత చేసింది. నటాషా, అలెగ్జాండర్ ఈ మధ్యన తరచుగా కలిసి కనిపిస్తున్నారు. పార్టీల నుంచి వర్కౌట్ల వరకు వారి ఫోటోలు, వీడియోలు ప్రతిచోటా వైరల్ అవుతున్నాయి. ఇప్పుడు నటాషా, అలెగ్జాండర్ వర్కౌట్ వీడియోలు వైరల్ అవుతున్నాయి.

## శార్దూల్ ఠాకూర్ అద్భుతమైన బౌలింగ్

### 6 వికెట్లు పడగొట్టిన శార్దూల్



ముంబై స్టార్ ఆటగాడు శార్దూల్ ఠాకూర్ దేశీయ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన కొనసాగుతోంది. రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్లో హర్యానాతో జరిగిన తొలి ఇన్నింగ్స్‌లో శార్దూల్ 6 వికెట్లు పడగొట్టాడు. శార్దూల్ ఆరు వికెట్లు పడగొట్టి హర్యానా తొలి ఇన్నింగ్స్‌ను 301 పరుగుల వద్ద ముగించాడు. తొలి ఇన్నింగ్స్‌లో ముంబై 315 పరుగులు చేయగా, ఇప్పుడు 14 పరుగుల ఆధిక్యంలో ఉంది. శార్దూల్ నిలకడగా అద్భుతమైన ప్రదర్శన ఇవ్వడం వల్ల, భారత సెలెక్టర్లు అతన్ని ఎక్కువ కాలం విస్మరించడం అంత సులభం కాదు. టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్తున్న భారత జట్టు తరపున శార్దూల్ తన ఎంపికను నిరంతరం బలపరుస్తున్నాడు. హర్యానా తరపున ఓపెనర్ అంకిత్ కుమార్ ఒక ఎండ్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. కానీ, మరో ఎండ్ నుంచి పడిపోతున్న వికెట్ల కారణంగా ముంబైపై పెద్దగా ఒత్తిడి లేదు. అంకిత్ 136 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. కానీ, జట్టులోని మరే ఇతర బ్యాట్స్‌మన్ కూడా అర్ధ సెంచరీ చేయలేకపోయాడు. 18.5 ఓవర్లు బౌలింగ్ చేసిన శార్దూల్ కేవలం 58 పరుగులిచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. అతను తన స్పెల్‌లో మూడు మెయిడెన్ ఓవర్లు కూడా బౌలింగ్ చేశాడు. ప్రస్తుత రంజీ సీజన్‌లో శార్దూల్ బ్యాట్‌తో పాటు బంతితో కూడా అద్భుతంగా రాణించాడు. అతను ఇప్పటివరకు తొమ్మిది ఇన్నింగ్స్‌ల్లో 44 సగటుతో 396 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో శార్దూల్ మూడు అర్ధ సెంచరీలు, ఒక సెంచరీ సాధించాడు. ప్రత్యేకత ఏమిటంటే ముంబై జట్టు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నప్పుడు శార్దూల్ తన పరుగులు సాధించాడు. ఈ సీజన్‌లో శార్దూల్ ఇప్పటివరకు 32 వికెట్లు పడగొట్టాడు. ఆస్ట్రేలియా పర్యటనలో టెస్ట్ సిరీస్‌లో భారత్ శార్దూల్‌ను చాలా మిస్ అయింది. ఇప్పుడు అతని ప్రదర్శన ఎంతగా ఉందంటే అతన్ని విస్మరించడం అంత సులభం కాదు. జూన్‌లో భారత్ టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. ఈ సిరీస్ కోసం భారత జట్టు ఎంపికకు ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉంది. కానీ, శార్దూల్ తన ప్రదర్శనతో పర్యటనకు ఎంపికైన జట్టులో తన పేరు ఖచ్చితంగా ఉండేలా నిరంతరం చూసుకుంటున్నాడు.



# 'కలర్స్ హెల్త్ కేర్'లో ఐశ్వర్య రాజేష్ సందడి

'సంక్రాంతికి వస్తున్నాం' మూవీ మాదిరిగా 'కలర్స్' కూడా బ్లాక్‌బస్టర్ కావాలి

ఘనంగా 'కలర్స్ హెల్త్ కేర్ 2.0' యూనిట్ ప్రారంభోత్సవం

హైదరాబాద్ : 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీ ఫేమ్ ఐశ్వర్య రాజేష్ ప్రముఖ హెల్త్ కేర్ సంస్థ 'కలర్స్' (Kolors Healthcare) బంజారా హిల్స్ బ్రాంచీలో సందడి చేసింది. ఈ సందర్భంగా 'కలర్స్ హెల్త్ కేర్ 2.O' యూనిట్‌ని ప్రారంభించింది. ఆధునిక టెక్నాలజీతో ఈ సంస్థ అందిస్తున్న సేవలను ఆమె స్వయంగా పరిశీలించింది.అనంతరం హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరికీ హెల్త్ కేర్ ఎంతో ముఖ్యమని, ఈ సేవలను ఎంతో నాణ్యంగా, ఆధునిక టెక్నాలజీతో అందిస్తున్న 'కలర్స్' సంస్థ నిర్వాహకులను ఆమె అభినందించింది. ప్రతి ఒక్కరూ అందంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటాము. అలాంటి సేవలను అందిస్తూ ఎంతో మందిని ఆరోగ్యపరంగా సంతృప్తి పరిచిన సంస్థ 'కలర్స్ హెల్త్ కేర్' అని కొనియాడారు. "లైఫ్‌స్టైల్ బాగుండాలని కోరుకునే వారందరికీ ఈ సంస్థ మెరుగైన సేవలు అందిస్తూ ఇప్పుడు ఆధునిక సాంకేతికతను జోడించుకుని 'కలర్స్ హెల్త్ కేర్ 2.O'గా ఎదగడం సంతోషం. 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీ మాదిరిగానే 'కలర్స్' కూడా బ్లాక్‌బస్టర్ కావాలి" అని ఐశ్వర్య రాజేష్ ఆకాంక్షించారు. 'కలర్స్ హెల్త్ కేర్' సీవోవో శివాజీ కూన మాట్లాడుతూ.. 2004లో ప్రారంభించిన 'కలర్స్ హెల్త్ కేర్' సేవలకు మరింత అడ్వాన్స్ టెక్నాలజీని జోడిస్తూ 'కలర్స్ హెల్త్ కేర్ 2.O' ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటికే 50 బ్రాంచీలు ఉన్న తమ 'కలర్స్ హెల్త్ కేర్'ను వచ్చే ఏడాది చివరి కల్లా దేశవ్యాప్తంగా 250 బ్రాంచీలకు విస్తరించనున్నట్లు ప్రకటించారు. 'కలర్స్ హెల్త్ కేర్' ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాయుడు మాట్లాడుతూ.. యూఎస్ – ఎఫ్డీఏ అప్రూవుడ్ టెక్నాలజీతో 'కలర్స్ హెల్త్ కేర్ 2.O' ప్రారంభించినట్లు తెలిపారు. 'కలర్స్ హెల్త్ కేర్ 2.O' యూనిట్ ప్రారంభోత్సవం సందర్భంగా అతిథులుగా పాల్గొన్న మినర్వా హోటల్స్ అధినేత, మాజీ ఎంపీ ప్రభాకర్ రెడ్డి, సీబీఐటీ డైరెక్టర్ దివ్యారెడ్డి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# రాయల్ వెల్కమ్



ఉస్తాద్ రామ్ పోతినేని అందరివాడు. అటు ఇండస్ట్రీలోనూ, ఇటు ప్రేక్షకులలోనూ అజాత శత్రువుగా ముందుకు వెళ్తున్నారు. ఆయన మీద అభిమానం చూపించే ప్రేక్షకులు అన్ని ప్రాంతాలలోనూ ఉన్నారు. అందుకు ఇవాళ రాజమండ్రిలో చోటు చేసుకున్న దృశ్యం ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. రాజమండ్రిలో రామ్ పోతినేనికి అభిమానులు ఘన స్వాగతం పలికారు. గోదావరి జిల్లాలలో సంప్రదాయం ప్రతిబింబించేలా అరటి పళ్ళతో చేసిన భారీ దండతో వెల్కమ్ చెప్పారు. RAPO22 లేటెస్ట్ షెడ్యూల్ కోసం రాజమండ్రి వెళ్తే... ఆయనను చూసేందుకు భారీ సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. ఇప్పటివరకు ఏ హీరోకి ఇటువంటి ఘన స్వాగతం రాజమండ్రిలో దక్కలేదు. అరటిపళ్ల దండ అందుకున్న మొదటి హీరో రామ్. మహేష్ బాబు పి దర్శకత్వంలో రామ్ ఒక సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. మైత్రి మూవీ మేకర్స్ పతాకం మీద నవీన్ ఎర్నేని, వై రవిశంకర్ ప్రొడ్యూస్ చేస్తున్న చిత్రమిది. లేటెస్ట్ షెడ్యూల్ సోమవారం రాజమండ్రిలో ప్రారంభం అవుతుంది. దీనికోసం సుమారు 15 ఏళ్ల తర్వాత గోదావరి జిల్లాలలో అడుగుపెట్టారు రామ్. ఇంతకుముందు 'రామ రామ కృష్ణ కృష్ణ' సినిమా చిత్రీకరణ గోదావరి జిల్లాలలో చేశారు. అప్పటికి ఇప్పటికీ గోదావరి ప్రజలలో రామ్ మీద అభిమానం బాగా పెరిగింది. ఈ సినిమాలో రామ్ పోతినేని జంటగా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నారు.

# 'అరి' ఓ డిఫరెంట్ కాన్సెప్ట్ సినిమా



పేపర్ బాయ్ సినిమాతో దర్శకుడిగా అందరినీ ఆకట్టుకున్నారు జయ శంకర్. ఇక దర్శకుడిగా అరి అనే ఓ డిఫరెంట్ కాన్సెప్ట్‌తో సినిమాను మరోసారి ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. ప్రస్తుతం సినిమాను ప్రమోట్ చేసుకునే పనిలో టీం బిజీగా ఉంది. ఇప్పటికే సైకో మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన అరి మూవీని ప్రత్యేకంగా ప్రదర్శించారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మఠాధిపతులు, స్వామిజీలు ఈ మూవీని వీక్షించి ప్రశంసలు కురిపించారు. భగవద్గీతలోని సారాన్ని అరి చిత్రంలో అద్భుతంగా చూపించారు అని చూసిన ప్రతీ ఒక్క ఆడియెన్ చెబుతున్నారు. ఈ చిత్రంలో అనసూయ, సాయి కుమార్, శుభలేఖ సుధాకర్ వంటి భారీ తారాగణం నటించింది. అరిషడ్వర్గాల మీద తీసిన ఈ చిత్రం ఇప్పటి తరానికి చాలా ముఖ్యమని, సినిమా అద్భుతంగా ఉందని స్పెషల్ షోని చూసిన వారంతా పొగిడేస్తున్నారు. ఇక అరి మూవీని ప్రస్తుతం వీక్షించేందుకు కొంత మందికి అవకాశాన్ని కల్పిస్తోంది చిత్రయూనిట్.




# అంతర్జాతీయ అవార్డులు అందుకున్న "హ్యాట్సాఫ్ పోలీస్"

హ్యాట్సాఫ్ పోలీస్ చిత్రానికి అవార్డుల పరంపర కొనసాగుతుంది, 9వ తేది ఆదివారం హైదరాబాద్ లో ఎన్టీఆర్ ఆడిటోరియం, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ లో ఇంటర్నేషనల్ మెగా ఫిల్మ్ ఫెస్టివల్ 2025 కార్యక్రమంలో ఉత్తమ నటుడు అవార్డును ప్రముఖ సినీ దర్శకులు, చిత్ర కథానాయకుడు రెడ్డెం యాదకుమార్ మరియు ఉత్తమ చిత్రం అవార్డును చిత్ర రచయిత, దర్శకులు జీ.వి. త్రినాథ్ లు ముఖ్య అతిథి ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు ఇండియన్ పొలిటీషియన్ వేణుగోపాలా చారి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త రాధా మనోహర్ దాస్, సినీ నటులు పుష్ప మహేష్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అవార్డుల ప్రధానం




అనంతరం అతిధులు మాట్లాడుతూ రెండు అంతర్జాతీయ అవార్డులు అందుకోవడం అభినందనీయం అని మరిన్ని సమాజ హిత చిత్రాలు వీరి ద్వారా నిర్మితం అవ్వాలని, చిత్ర నిర్మాతలు పైడి శంకరరావు, కోరుకొండ లీలాకుమారి లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉత్తమ నటుడు అవార్డ్ అందుకున్న రెడ్డం యాదకుమార్ మాట్లాడుతూ.. ఈ అవార్డ్ అందుకోవడం ఆనందంగా ఉందని, ఎంపిక చేసిన జ్యూరీ కమిటీకి కృతజ్ఞతలు అన్నారు. త్వరలో యాదకుమార్ దర్శకత్వంలో భారీ బడ్జెట్ తో రూపొందుతున్న "కంచర్ల" చిత్రం విడుదలకు సిద్ధమైంది. నటుడిగా, దర్శకుడిగా ఇలాంటి పురస్కారాలు ఎన్నో అందుకోవాలని కోరుకుందాం.

# 'గార్డ్' చిత్రాన్ని అందరూ సపోర్ట్ చేయాలి

## ప్రెస్ మీట్‌లో హీరో విరాజ్ రెడ్డి చీలం

విరాజ్ రెడ్డి చీలం హీరోగా జగ పెద్ది దర్శకత్వంలో అను ప్రొడక్షన్స్ బ్యానర్ మీద




అనసూయ రెడ్డి నిర్మించిన చిత్రం 'గార్డ్'. రివేంజ్ ఫర్ లవ్ అనేది ఉప శీర్షిక. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 28న రిలీజ్ చేయబోతోన్నారు. సినిమా మొత్తాన్ని ఆస్ట్రేలియాలో షూట్ చేయడం విశేషం. హారర్, థ్రిలర్, లవ్ ఎలిమెంట్స్‌తో రాబోతోన్న ఈ చిత్రంలో మిమీ లియానార్డ్, శిల్పా బాలకృష్ణ కథానాయికలుగా నటించారు. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చింది. ఈ మేరకు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో.. విరాజ్ రెడ్డి చీలం మాట్లాడుతూ.. 'గార్డ్ మూవీ కోసం ఇలా మొదటి సారిగా మీడియా ముందుకు వచ్చాను. గార్డ్ కోసం చాలా కష్టపడ్డాం. మీడియా సపోర్ట్ ఉంటేనే ఇండస్ట్రీలో ఏదైనా సాధించగలం. మా టీంను మీడియా సపోర్ట్ చేస్తుందని భావిస్తున్నాను. మా టీజర్ నచ్చితే మాకు సపోర్ట్ చేయండి. మా డైరెక్టర్, టీం ఆస్ట్రేలియాలో ఉంది. రాజేష్ ఎడిటింగ్ చాలా బాగుంటుంది. అవుట్ పుట్ బాగా ఇచ్చాడు. సౌండ్ డిజైనింగ్, మిక్సింగ్ చేసిన బీనా గారు లేడీ బాస్ టైపులో ఉంటారు. పార్థు పోస్టర్లను చక్కడా డిజైన్ చేశారు.సందీప గారు ఈ ప్రాజెక్ట్ కోసం చాలా కష్టపడ్డారు. ప్రణయ్ మా సినిమాకు మంచి మ్యూజిక్ ఇచ్చారు. మంచి లవ్ సాంగ్స్ ఇచ్చారు. సిద్దార్థ్ బీజీఎం గురించి అందరూ మాట్లాడుకుంటారు. జగ పెద్ది మా సినిమాకు దర్శకుడు. ఆయన్నుంచి నేను చాలా నేర్చుకున్నాను. ఈ సినిమాలో ఏ ఒక్కరూ కొత్త యాక్టర్ అన్న ఫీలింగ్ రాదు. మిమి లియోనార్డ్, శిల్పా ఇలా అందరూ అద్భుతంగా నటించారు. అందరి సపోర్ట్ వల్లే ఈ సినిమాను ఇంత బాగా తీయగలిగాను. చిన్న చిత్రాలను అందరూ సపోర్ట్ చేయండి' అని కోరారు. మ్యూజిక్ డైరెక్టర్ ప్రణయ్ మాట్లాడుతూ.. 'గార్డ్ పాటలు అద్భుతంగా ఉంటాయి. కేవలం లవ్ స్టోరీ మాత్రమే కాకుండా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉంటాయి. మ్యూజిక్ బాగుంటుంది. సాంగ్స్, ఆర్ఆర్ అందరినీ మెప్పిస్తుంది. ఆడియో, సౌండ్ మిక్సింగ్ కూడా మా స్టూడియోలోనే జరిగింది. నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన అనసూయ మేడంకు థాంక్స్. విరాజ్‌లో నటన పట్ల చాలా ప్యాషన్ ఉంది. సినిమా అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది' అని అన్నారు. నేపథ్య సంగీత దర్శకుడు సిద్దార్థ్ మాట్లాడుతూ.. 'గార్డ్ చిత్రానికి నేను ఆర్ఆర్ ఇచ్చాను. ఇలాంటి థ్రిల్లర్ చిత్రాలకు ఆర్ఆర్ చాలా ఇంపార్టెంట్. విరాజ్‌కు అన్ని క్రాఫ్ట్‌ల మీద నాలెడ్జ్ ఉంది. జగా ఈ మూవీని ఎంతో చక్కగా తీశారు. సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా ఉంటుంది. సినిమా అంతా కూడా ఆస్ట్రేలియాలో జరిగింది. ప్రణయ్ పాటలు బాగుంటాయి. సినిమా అందరినీ ఆకట్టుకుంటుంది. ఫిబ్రవరి 28న ఈ సినిమాను అందరూ చూడండి' అని అన్నారు.

# ఏ చిత్రానికయినా కంటెంటే అత్యంత కీలకం



తక్కువ బడ్జెట్ చిత్రమా? కొత్త నటీనటులా అనే విషయాన్ని పట్టించుకోకుండా మంచి కంటెంట్‌తో ఫీల్‌గుడ్‌గా నిలిచే చిత్రాలు మంచి విజయాలను అందుకొంటున్నాయని తెలంగాణా రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. కంటెంట్ ప్రధానంగా వచ్చే చిత్రాలే ప్రేక్షకులకు మంచి అనుభూతిని పంచుతున్నాయని ఆయన్ తెలిపారు. "తకిట తదిమి తందాన" చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ ను ఆవిష్కారం అనంతరం ఆయన చిత్రబృందాన్ని అభినందిస్తూ పైవిధంగా పేర్కొన్నారు. "మర్డర్" మూవీలో హీరోగా నటించిన ఘన ఆదిత్య, నూతన తెలుగు అమ్మాయి ప్రియ జంటగా యువ దర్శకుడు రాజ్ లోహిత్ దర్శకత్వంలో ఎల్లో మాంగో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానరుపై చందన్ కుమార్ కొప్పుల నిర్మించిన "తకిట తదిమి తందాన" చిత్ర ఫస్ట్ లుక్ ను మంత్రి శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత రామసత్యనారాయణ, సినీటేరియా మీడియా వర్క్స్ అధినేత వెంకట్ బులెమోని, చిత్ర దర్శకుడు రాజ్ లోహిత్, నిర్మాత చందన్ కుమార్ కొప్పులతోబాటు, నటీనటులు, టెక్నీషియన్లు పాల్గొన్నారు. ఈ నెల 27వ తేదీన తకిట తదిమి తందాన" చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేస్తున్నామని చిత్ర నిర్మాత చందన్ కుమార్ పేర్కొన్నారు. ఈ చిత్రం సినెటేరియా మీడియా వర్క్స ఆద్వర్యంలో విడుదల కానుంది.


# రొమాంటిక్‌గా బర్త్ డే విషెస్



మంగళవారం సినిమాతో ఎట్టకేలకు సక్సెస్ ట్రాక్ ఎక్కింది పాయల్ రాజ్ పుత్. ఆర్ ఎక్స్ 100 తర్వాత వరుసగా ఫ్లాపులతో డీలా పడిపోయిన ఈ బ్యూటీకి మంగళవారం సినిమా సరికొత్త జోష్ ఇచ్చింది. ఇప్పుడిదే ఉత్సాహంలో వరుసగా సినిమాలకు సైన్ చేస్తోందీ అందాల తార. ప్రస్తుతం వెంకటలచ్చిమి అనే పాన్ ఇండియా మూవీలో నటిస్తోంది పాయల్ రాజ్ పుత్. తెలుగుతో పాటు హిందీ, పంజాబీ, కన్నడ, మలయాళం, తమిళం భాషల్లో మొత్తం ఆరు భాషల్లో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది పాయల్. తన గ్లామరస్ అండ్ ఫ్యాషనబుల్ ఫొటోలను అందులో షేర్ చేస్తుంటుంది. అలాగే పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ విషయాలను ఫాలోవర్లతో పంచుకుంటుంది. అలా తాజాగా పాయల్ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. ఇందులో ఆమె తన బాయ్‌ఫ్రెండ్ సౌరభ్ ధింగ్రా పుట్టినరోజు కావడంతో రొమాంటిక్ గా విషెస్ చేసింది. వివిధ సందర్భాల్లో అతనితో కలిసి దిగిన ఫొటోలను షేర్ చేస్తూ బర్త్ డే శుభాకాంక్షలు తెలిపింది. 'నన్ను అర్థం చేసుకునే వ్యక్తికి పుట్టిన రోజు శుభాకాంక్షలు. నీ ప్రేమ, జాలి, దయ, మద్దతు నా జీవితంలో నిజమైన దీవెనలు. అన్ని వేళల్లో మీ మార్గదర్శకత్వం, ప్రేమను అందిస్తూ మీరు నా కోసం ఉన్నందుకు చాలా కృతజ్ఞతతో ఉన్నాను. ఈ ప్రత్యేకమైన రోజున ఎల్లప్పుడు ఆనందం, ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నా' అంటూ తన ప్రియుడిపై ప్రేమను కురిపించింది పాయల్. ప్రస్తుతం ఈ బ్యూటీ షేర్ చేసిన పోస్ట్, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. వీటిని చూసిన నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. కాగా వెంకటలచ్చిమి సినిమాలో పవర్ ఫుల్ పాత్రలో కనిపించనుంది పాయల్ రాజ్ పుత్. ఇటీవలే హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలతో ఈ మూవీ షూటింగ్ ప్రారంభమైంది. పాన్ ఇండియా కాన్సెప్ట్ తో ముని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ట్రైబల్ గర్ల్ యాక్షన్ రివైంజ్ స్టోరీతో కూడిన ఈ రివేంజ్ డ్రామా ఇండియన్ ఇండస్ట్రీలో సంచలనం సృష్టిస్తుందని బల్ల గుద్ది మరీ చెబుతున్నాడు ముని.

# నవంబర్ నుంచి దేవం-2 షూటింగ్ ప్రారంభం

ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' భారీ అంచనాల మధ్య వచ్చి బాక్సాఫీస్ దండయాత్ర చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాకు భారీ కలెక్షన్స్ వచ్చాయి. ఈ నేపథ్యంలో సీక్వెల్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, 'దేవర పార్ట్–2' స్క్రిప్ట్ పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. స్క్రీన్ ప్లే, కీలక సన్నివేశాలను ఆసక్తికరంగా మలిచేందుకు డైరెక్టర్ కొరటాల శివ, తన టీమ్‌తో గత కొన్ని వారాలుగా వర్క్ చేస్తున్నారు. అయితే ఈ ఏడాది నవంబర్ నుంచి ఈ సినిమా షూటింగ్ ప్రారంభమవుతుందని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇంకా అధికారిక అప్‌డేట్ రానప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం ఈ వార్త వైరల్‌గా మారింది. కాగా ఈ మూవీలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటించారు. సైఫ్‌అలీ ఖాన్ విలన్ పాత్ర పోషించారు. అనిరుధ్ మ్యూజిక్ అందించారు. అలాగే, ఈ చిత్రంలో శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, అజయ్, మురళీ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటించారు. తాజాగా 'వార్–2' షూటింగ్ పూర్తిచేసుకున్న ఎన్టీఆర్, ప్రస్తుతం ప్రశాంత్ నీల్‌తో చేసే సినిమాపై దృష్టి పెట్టారు.





Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756